ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-9-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 216 పేజీలు: 12 వెల: 6.50


## ట్రంప్‌కు మళ్లీ షాక్!

జన్మతః పౌరసత్వం కొత్త ఆదేశాలూ నిలిపివేసిన కోర్టు 9లో

## సుంకాలపై రాయితీ ఇస్తేనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం



భారత్, బెల్జియం వాణిజ్యం

# ఐదేళ్లలో రెట్టింపు

ఢిల్లీలో ప్రధాని మోడీతో బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ భేటీ

భాగస్వామ్యం బలోపేతానికి అధినేతల అంగీకారం

రక్షణ, వాణిజ్యంలో ద్వైపాక్షిక ఒప్పందాలు 9లో



రష్యా ఉక్రెయిన్ యుద్ధం

# మధ్యవర్తిత్వానికి భారత్ సిద్ధం

కీవ్ వేదికగా కేంద్ర మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

**కీవ్, సెప్టెంబరు 3:** రష్యా- ఉక్రెయిన్ మధ్య గత నాలుగున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇరు దేశాలూ పరస్పరం దాడులు చేసుకుంటూనే ఉన్నాయి. అయితే భారత విదేశాంగ మంత్రి జై శంకర్ ప్రస్తుతం ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రష్యా - ఉక్రెయిన్ యుద్ధంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. మధ్యవర్తిత్వంతో సహా ఇతర సహాయానికి కూడా భారత్ రెడీ అని తెలిపారు. ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతికుదరడమే ప్రాధాన్యం అనితెలిపారు. ఇరు దేశాల మధ్య చర్చలు, మధ్యవ >>2

# స్థానిక పోరుకు రెఢీ!

- అక్టోబరు నెలాఖరులోపు పూర్తికి చర్యలు ● రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కార్యాచరణ ● డీలిమిటేషన్ ప్రక్రియపై పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు ● మంత్రులు, పార్టీ నేతలతో సిఎం డిన్నర్ భేటీ ● ఎన్నికల వ్యూహం, సమన్వయంపై సుదీర్ఘ చర్చలు ● అటు మంత్రులతో లోకేష్ అల్పాహార విందు సమావేశం ● ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ




**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. తొలుత మున్సిపాలిటీలు, తర్వాత ఎంపిటిసి, జడ్‌పిసి, ఆతర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ఈ దిశగా కార్యా చరణకు శ్రీకారం చుట్టింది. అటు పురపాలక సంఘా లలో వార్డుల పునర్విభజన చేయవద్దని దాఖలైన మొత్తం 50 పిటిషన్లు హైకోర్టు కొట్టివేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియ నడిచే సమయంలో వార్డుల విభజన సరికాదని పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. అయితే, తాము వార్డుల వైశాల్యం జోలికి వెళ్ళడం లేదని చట్ట నిబంధనల మేరకు ప్రభుత్వం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లడంతో ఇరువర్గాలు వాదనలు విని, పిటిషన్లు అన్నింటిని కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన వార్డుల ప్రకారం జరగనున్న స్థానిక ఎన్నికలు నిర్వహణకు లైన్‌క్లియర్ అయింది.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి: సిఎం చంద్రబాబు డిన్నర్ మీట్**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. గుంటూరుజిల్లా ఉండవల్లిలోని సిఎం నివాసంలో మంత్రులు, >>2

ఏ ప్రాజెక్ట్ పూర్తయినా అది కూటమి ప్రభుత్వం చేసిందే

మనం చేస్తున్న మంచిని జెన్ జీ వద్దకు తీసుకువెళ్లాలి

కేబినెట్ సమావేశంలో మంత్రులకు సిఎం దిశానిర్దేశం

31 అజెండా అంశాలకు మంత్రిమండలి ఆమోదం

అమరావతి సంగమం నిర్మాణానికి రూ.759.79 కోట్లు

పొగాకు రైతులకు డిబిటి ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం

అమరావతిలో సిసి రోడ్ల స్థానంలో బిటి రోడ్లకు గ్రీన్‌సిగ్నల్

మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ

2026 ముసాయిదాకు ఓకే

సిఎంకి చప్పట్లతో మంత్రులు స్టాండింగ్ ఓవేషన్ గౌరవం

# క్రెడిట్ మనదే!



గురువారం కేబినెట్ హాలులోకి వచ్చే సమయంలో సిఎం కి స్టాండింగ్ ఓవేషన్ ఇస్తున్న మంత్రులు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త జనరేషన్ జెన్ జీ అన్ని విషయాలపై అవగాహనతో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేసారు. "జెన్‌జీ వాళ్ల సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉన్నారు. మనం కూడా అందుకు తగినట్టుగా సిద్ధమవ్వాలి. మనం చేస్తున్న మంచిని జెన్ జీ వద్దకు తీసుకువెళ్లాలి" అని సూచించారు. జెన్‌జీ తరహా వేదిక ద్వారా మనం ఎన్ని పనులు చేస్తున్నాం అనేది ప్రజలకు తెలియాలన్నారు. చేసిన సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చెప్పుకోవాలన్నారు. వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులతో చంద్రబాబు అన్నారు. తప్పుడు, ఫేక్ ప్రచారాలు చేయడంలో వైసిపి ముందు ఉంటుందని విమర్శించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై కూడా >>2

## ఎకరం కూడా ఎండిపోకూడదు

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు అంతంత మాత్రమే

రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

కేబినెట్ భేటీలో విస్తృత చర్చ: మంత్రి పార్థసారథి 11లో

## వన్య ప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం

అటవీ శాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతృత్వంలో కమిటీ 3లో

## ప్రైవేటు పాఠశాలల్లో 25% ఉచిత ప్రవేశాలు

అధ్యయనం, మార్గదర్శకాల సవరణకు కమిటీ ఏర్పాటు



గురువారం సచివాలయంలో శ్రీక్షేత్ర లాజిస్టిక్స్ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి బిసి జనార్దనరెడ్డి

లాజిస్టిక్స్, ఏవియేషన్ రంగాల్లో

# పెట్టుబడుల వెల్లువ

రూ.300 కోట్లు పెట్టనున్న 'శ్రీక్షేత్ర'

భోగాపురం, కర్నూలు, విజయవాడ విమానాశ్రయాల్లో ఎంఆర్‌ఓ ఏర్పాటుకు మెల్‌స్టార్ ఏవియేషన్ ఆసక్తి

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్, ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులకు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. సుస్థిర ప్రభుత్వం, సిఎం >>2

రూ. 100 కోట్లతో వంద పడకలతో

# యోగా- ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ


గుంటూరు శివారులోని నడింపాలెంలో ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు

రూ.9.94 కోట్లతో త్వరలో పనులు ప్రారంభం

మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, శ్వాసకోశ, మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలకు యోగా- నేచురోపతి విధానాల్లో చికిత్స

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కేంద్ర యోగా-ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటుపై కేంద్రం నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆ క్రమంలోనే గుంటూరు నగర సమీపంలోని ప్రత్తిపాడు మండలం నడిం పాలెంలో కేంద్ర యోగా-ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు పనులు వేగం పుంజుకున్నాయని మంత్రి వివరించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యోగా అండ్ నేచురోపతి ద్వారా 100 పడకల ఆసుపత్రితో ఈ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. సంస్థ ఏర్పాటుపై కేంద్రం నుంచి అధికారిక సమాచారం వచ్చినట్లు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందుకు తగ్గట్లు సంస్థ ఏర్పాటుకు అవసరమైన భూమి, రహదారి, డ్రెయినేజీ, స్థల సమతలీకరణ తదితర ప్రాథమిక పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.9.94 కోట్లను మంజూరు చేసినందున తదుపరి పనుల్లో మర్నిత పెరుగుతుందని చెప్పారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన పనులపై రాష్ట్ర, జిల్లా అధికారులు, కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో ఆగస్టు 4న సంయుక్తంగా పరిశీలించారు.




స్థల అనుకూలత, మౌలిక వసతులను పరిశీలించిన అనంతరం పలు నిర్ణయాలు తీసుకున్నారు. అంగీకరించిన పనులను మూడు నెలల్లో పూర్తి చేసి భూమిని సిసిఆర్‌వైఎన్‌కు అప్పగించేలా చర్యలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మంజూరైన రూ.9.94 కోట్లలో రూ.6.74 కోట్లు భూసంబంధిత అవసరాలకు, రూ.3.20 కోట్లు స్థల నింపుదల, సమతలీకరణకు కేటాయించారు. ప్రాంగణంలోని కొన్ని ప్రాంతాలు ఎన్‌హెచ్-16 స్థాయి కంటే 2-3 మీటర్ల మేర దిగువన ఉండటంతో అవసరమైన మేరకు నాణ్యమైన మట్టితో నింపి నిర్దేశిత స్థాయికి తీసుకురానున్నారు. సంస్థకు నేరుగా చేరుకునేలా జాతీయ రహదారి-16 నుంచి ఆనుకుని ఉన్న ప్రభుత్వ >>2

ఎల్‌నినో ఎఫెక్ట్..

# 'పవర్' పెరిగింది

275 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్తు వినియోగం

నిరంతర విద్యుత్ సరఫరాకు ప్లాంట్లను సిద్ధం చేయాలి

ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా 15 రోజుల బొగ్గు నిల్వలు తప్పనిసరి

అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షలో ప్రస్తుత డిమాండ్, ఉత్పత్తి సామర్థ్యం, ప్లాంట్ల పనితీరు, భవిష్యత్తు అవసరాలపై మంత్రి చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, ఫలితంగా గృహ, వాణిజ్య,వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో రోజుకు సగటున 218 మిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ వినియోగం ప్రస్తుతం 275 మిలియన్ యూనిట్లకు పైగా చేరిన నేపథ్యంలో, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి ప్లాంట్లు సిద్ధంగా ఉంచాలని ఆయన అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. >>2




# 'అక్షర ఆంధ్ర' అద్భుత ఫలితాలు

రెండేళ్లలో అక్షరాస్యత 72.6శాతం నుంచి 82.1శాతానికి పెరుగుదల


**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి పౌరుడికి అక్షర జ్ఞానం అందించాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో చేపట్టిన 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధిస్తోంది. ప్రతి ఇంటా అక్షరం, ప్రతి చేతిలో జ్ఞానం ప్రతి పౌరుడి జీవితంలో వెలుగు అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర >>2

ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 11నుంచి

# శరన్నవరాత్రి ఉత్సవాలు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గాదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించనున్నారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు ముమ్మర కసరత్తు ప్రారంభించారు. ఉత్సవాల సమయంలో రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు భారీగా ఇంద్రకీలాద్రికి తరలివస్తారు. జగన్మాత >>2






# నేడు నింగిలోకి జిఎస్ఎల్వి ఎఫ్-17

కక్షలోకి చేరనున్న భూ పరిశీలన ఉపగ్రహం ఇఓఎస్ 05

**సూళ్లూరుపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు ఇస్రోకు అత్యంత ప్రతిష్టాకరమైన జిఎస్ఎల్వి ఎఫ్-17 ప్రయోగం జరగనున్నది. ఈ ప్రయోగం ద్వారా భారత దేశ ప్రథమ భూ పరిశీలన ఉపగ్రహం ఇఓఎస్05 కక్షలోకి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశ పెట్టనున్నారు. ఇందుకు సంబంధించి బుధవారం రాత్రి 11గంటల 25నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. >>2



అక్రమాస్తుల కేసులో తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ

# లోకనాథం అరెస్ట్

నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరు

రూ.5కోట్లపైగా ఆస్తులున్నట్లు గుర్తింపు

**తిరుపతి,సెప్టెంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై దాదాపు 30గంటలపైగా కొనసాగిన అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారుల విచారణతో గురువారం మధ్యాహ్నం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథంను అరెస్ట్ చేశారు. బుధవారం ఉదయం 6.30గంటల నుండి గురువారం మధ్యాహ్నం 12గంటల వరకు సుదీర్ఘంగా చేపట్టిన ఈ తనిఖీల్లో సుమారు ఐదుకోట్ల రూపాయలు పైగా విలువైన అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడని ఎసిబి అధికారులు తేల్చారు. ఇదేగాక ఒకటిన్నరరోజు కొనసాగిన తనిఖీల్లో ఆయన నివాసంలో రెండు కిలోల బంగారం, 6.5 >>2

# వివేకా హత్య కేసులో ఇడి దూకుడు

- రూ.40 కోట్ల ఆర్థిక లావాదేవీలపై ఆరా ● అప్రూవర్ దస్తగిరిని సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్న అధికారులు ● బ్యాంక్ స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరు ● హత్యకు ముందు, తర్వాతి లావాదేవీలపై ప్రత్యేక దృష్టి

**పులివెందుల, సెప్టెంబరు 3 ప్రభాత వార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈకేసులో సిబిఐకి అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని ఇడి అధికారులు సుదీర్ఘంగా విచారిస్తున్నట్లుసమాచారం. ముఖ్యంగా హత్యకు ముందు, అనంతరం చోటుచేసుకున్న ఆర్థిక లావాదేవీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

**రూ.40 కోట్ల డీల్‌పై ప్రశ్నలు**

వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి గతంలో దస్తగిరి సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో కీలక విషయాలను వెల్లడించి నట్లు ప్రచారం జరిగింది. హత్యకు సంబంధించిన ఒప్పందంలో భారీ మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు, మొత్తం వ్యవహారం సుమారు రూ.40 >>2



తెలంగాణ కేబినెట్ నుంచి

# కొండా సురేఖ ఔట్

గవర్నర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి సిఫారసు లేఖ

ఆమోదించినట్లు రాజ్‌భవన్ ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు లేఖను పంపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించడం ఖరారైంది. గురువారం రాత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించే అంశంపై గవర్నర్ తుది నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గంనుంచికొండా సురేఖను >>2



గురువారం న్యూఢిల్లీలో మ్యాక్స్‌స్మార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 400 పడకల కొత్త విస్తరణ భవన ప్రారంభోత్సవానికి వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# స్థానిక పోరుకు రెఢీ!

>> పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లు, సీనియర్ ఎమ్మెల్యేలతో ఆయన డిన్నర్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులతో ప్రత్యేకంగా చర్చించారు. ఎన్నికల వ్యూహం, సమన్వయంపై సిఎం చంద్రబాబు సుదీర్ఘ చర్చలు జరిపారు. మిత్రపక్షాలతో సమన్వయంపైనా కూలంకషంగా మాట్లాడారు. స్థానిక సంస్థల ఫార్ములాతో పాటు వ్యూహంపై మంత్రులతో సమాలోచనలు చేశారు. అక్టోబర్‌లో ఎన్నికలు కచ్చితంగా ప్రారంభమవుతాయని పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని స్పష్టం చేశారు. పరిశీలకులు వెంటనే జిల్లాలకు వెళ్లాలని.. అందరూ సిద్ధం కావాలని సమావేశంలో పాల్గొన్న వారికి సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**స్థానిక ఎన్నికలు వాయిదాపడే ప్రసక్తే లేదు: మంత్రి లోకేశ్**

స్థానిక ఎన్నికలు వాయిదాపడే ప్రసక్తే లేదు. ఎట్టిపరిస్థితులో అక్టోబరు లోపు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. మంత్రివర్గ సమావేశానికి ముందు టిడిపి మంత్రులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ "అర్హులైన ప్రతిఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లు ఇద్దాం. వచ్చిన దరఖాస్తులన్నీ పరిష్కరించుకుంటూ కొత్త పింఛన్లు ఇస్తూ వెళ్దాం. స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమై అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. స్థానిక ఎన్నికలు వాయిదాపడే ప్రసక్తే లేదు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషిచేస్తోంది. త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపిటిసి, జడ్‌పిటిసిలు, ఆతర్వాత పంచాయతీ ఎన్నికలు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ కుయుక్తులు పనిచేయవు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయనేది వైఎస్సార్సీపీ కుట్ర. కోర్టు కేసులు పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతాం. స్థానిక ఎన్నికలు వాయిదాపడే ప్రసక్తే లేదు" అని వివరించారు.

# యోగా- ప్రకృతి వైద్య పరిశోధన సంస్థ

>> భూమి మీదుగా 40 అడుగుల వెడల్పుతో అప్రోచ్ రోడ్డు నిర్మించనున్నారు. ఏర్పాటుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ రూ.100 కోట్ల గ్రాంట్ అందించనుంది. సంస్థకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సి ఉండటంతో, ప్రస్తుతం సంస్థ ఏర్పాటు కోసం అవసరమైన ప్రాథమిక పనులను చేపడుతోంది. ఆగస్టు 24న సంయుక్త తనిఖీలో తీసుకున్న నిర్ణయాలకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆగస్టు 25న కేంద్రం రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్‌కు రాసిన లేఖలో నడింపాలెంలో 100 పడకల ఆసుపత్రితో దిళిత్రి ఏర్పాటుకు భూమిని స్వీకరించి తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. అంగీకరించిన పనులన్నీ మూడు నెలల్లో పూర్తిచేయాలని కోరింది. గుంటూరు నగరానికి సమీపంలో, ఎన్‌హెచ్-16కు ఆనుకుని సంస్థ ఏర్పాటు కానుండటంతో రాకపోకలు సులభతరం కానున్నాయి. అప్రోచ్ రోడ్డు, బస్‌స్టాప్ వంటి సదుపాయాలతో ప్రజలకు అందుబాటు మెరుగుపడనుంది. ప్రాథమిక పనులు పూర్తయిన అనంతరం భూమిని దిదిళిత్రికు అప్పగించే ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత సంస్థ నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు ప్రారంభమవుతాయి. నిర్మాణం పూర్తయితే 2028 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆయుష్ కమీషనర్ గోపాలకృష్ణ తెలిపారు.00 పడకల ఇన్‌పేషెంట్ ఆస్పత్రి, బహుళ విభాగాల పరిశోధనకేంద్రంగా దీనిని అభివృద్ధి చేయనున్నారు. పురుషులు, మహిళలకు ప్రత్యేక సాధారణ, ప్రత్యేక వార్డులు ఉంటాయి. ఔట్ పేషెంట్ విభాగంలో వైద్య సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షలు, జీవనశైలి, ఆహార సలహాలు, ఫాలోఅప్, నివారణాత్మక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. అవసరాన్ని బట్టి రోగులను ఇన్‌పేషెంట్‌గా చేర్చి చికిత్స అందించడం, ల్యాబ్ పరీక్షలు లేదా అవసరమైన ఇతర వైద్య సంస్థలకు రిఫర్ చేస్తారు. మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కీళ్ల వ్యాధులు, దీర్ఘకాలిక నొప్పులు, జీర్ణ-శ్వాసకోశ సమస్యలు, ఒత్తిడి, ఆందోళన, నిద్ర సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలు, నాడీ సంబంధిత పునరావాస పరిస్థితులకు చికిత్స అందిస్తారు. పురుషులు, మహిళలకు ప్రత్యేక యోగా హాళ్లలో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం, యోగా నిద్ర, యోగిక్ క్రియాలు నిర్వహిస్తారు. రోగుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నేచురోపతి డైట్ కిచెన్ ద్వారా చికిత్సా ఆహారం అందిస్తారు. సుమారు 300 మంది సామర్థ్యంతో కాన్ఫరెన్స్ హాల్, వాకింగ్ ట్రాక్‌లు, ఔషధ మొక్కలు, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఏర్పాటు చేయనున్నారు.

**పరిశోధన, ఉపాధికి ప్రాధాన్యం**

హెమటాలజీ, బయోకెమిస్ట్రీ, న్యూరో-సైకోఫిజియాలజీ, మాలిక్యులర్ బయాలజీ ప్రయోగశాలలతో యోగా-నేచురోపతిపై శాస్త్రీయ పరిశోధనలు, క్లినికల్ అధ్యయనాలు చేపడతారు. సుమారు 100-120 మందికి ప్రత్యక్ష ఉపాధి, 15-20 మంది బిఎన్‌వైఎస్ వైద్యులు సహా వివిధ నిపుణులకు అవకాశాలు లభించనున్నాయి. ఆరోగ్య శిబిరాలు, యోగా, ప్రజా అవగాహన కార్యక్రమాలతో ప్రజలకు సమగ్ర యోగా-నేచురోపతి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# క్రెడిట్ మనదే!

>> వైసిపి సిగ్గు లేకుండా దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అజెండా అంశాలపై తీర్మానాల అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ పూర్తయినా అది కూటమి ప్రభుత్వం చేసిందే అని.. ఈ విషయం ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను కూడా అదుపు చేయాలన్నారు. దీనిపై ఉన్న కేబినెట్ సబ్ కమిటీ ధరలపై జాగ్రత్తగా ఎప్పటికప్పుడు గమనిం చాలని అన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు ధరల పెరుగు దలపై దృష్టిసారించాలని సిఎం చంద్రబాబు కోరారు. ఇక మంత్రి మండలిలో రాష్ట్రంలో నెల కొన్న ఎల్‌నినో ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. రైతు లకు ఆర్థిక చేయూతపై కేబినెట్‌లో కీలక ప్రతిపా దనలు జరిగాయి. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు డిబిటి ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు వచ్చాయి. వీటితో పాటు మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ2026 ముసాయిదాకు ఆమోదం తెలిపింది. అమరావతి సంగమం నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బిటి రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరిగింది. అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో అమరావతి సంగమం నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

**కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులపై చర్చ:**

వెలిగొండ టన్నెల్2లో టిబిఎం తొలగింపు పనులకు రూ.11కోట్ల 63 లక్షల మంజూరుపైనా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులకు సంబంధించిన అంశాలపైనా చర్చ జరిగింది. విద్యుత్ రంగంలో ఎపి ట్రాన్స్‌కో మధ్యకాలిక రుణానికి రూ.950 కోట్ల ప్రభుత్వ గ్యారంటీ, సీలేరు కాంప్లెక్స్‌లో ఎపి జెన్‌కోకు ఫైర్ ప్రికాషనరీ ఫీజు మినహాయింపు ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనకు వచ్చాయి.

**కడప జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు :**

ఓక్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో 800 మెగావాట్ల కేటాయింపు రద్దు, విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులో సామర్థ్యాల మార్పిడిపైనా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎపిపిడిసిఎల్ రుణాలకు సంబంధించి జెన్‌కోకు కార్పొరేట్ గ్యారంటీలు ఇచ్చేందుకు అనుమతిపైనా చర్చించింది. పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపులు, మార్కాపురంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం, కడప జిల్లాలో పిఎం -కుసుమ్ కింద సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలపైనా మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంది. 31 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలి**

స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని మంత్రి మండలి సమావేశం ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబు మంత్రులకు నిర్దేశించారు. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపిటిసి, జడ్‌పిటిసిలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ మంత్రులకు నిర్దేశించారు. విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని సూచించారు. ఇక వెలిగొండతో మార్కాపురం జిల్లాకు కృష్ణా జలాలు, పోలవరం ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లికి గోదావరి నీళ్లు తీసుకురావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. కేబినెట్ హాలులోకి వచ్చే సమయంలో ముఖ్యమంత్రికి స్టాండింగ్ ఓవేషన్ గౌరవం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రులు చప్పట్లతో స్వాగతం పలికారు.

# నింగిలోకి జిఎస్ఎల్వి ఎఫ్-17

>> 27 గంటల 30 నిమిషాల కౌంటన్ అనంతరం ఈ ప్రయోగం జరగనున్నది.

జిఎస్ఎల్వి ఎఫ్-17 ప్రయోగాన్ని మూడు దశల్లో పూర్తి చేసే విధంగా డిజైన్ చేశారు. ఇందుకు గాను 19 నిమిషాల సమయం పడుతుంది. 51.70 మీటర్ల పొడవున్న జిఎస్ఎల్వి ఎఫ్-17 రాకెట్ భూమి నుంచి నింగికేగిసే సమయంలో 420.5 టన్నుల బరువుతో ఉంటుంది. నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్ల సాయంతో మొదటి దశ ప్రారంభమవుతుంది 40 టన్నుల ద్రవ ఇంధనం నింపుతారు. 4 స్ట్రాప్ ఆన్ బూస్టర్లతో కలిపి మొత్తం 160 టన్నుల ద్రవ ఇంధనంతో పాటు కోర్ అలోన్ దశలో 139 టన్నుల ఘన ఇంధనంతో మొదటి దశను 151.2 సెకండ్లలో ఈ రాకెట్ పూర్తి చేసుకుంటుంది. 420.5 టన్నుల బరువును భూమి నుంచి ఈ రాకెట్ తీసుకెళ్లాలి దీన్ని దృష్టిలో ఉంచుకొని మొదటి దశలో నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో పాటు కోర్ అలోన్ దశతో కలిపి 299 టన్నుల ద్రవ, ఘన ఇంద్రంతో కలిపి మొదటి దశను పూర్తి చేసుకుంటుంది. రాకెట్ పైభాగంలో ఉపగ్రహానికి అమర్చిన హీట్ షీల్డ్ 171.20 సెకండ్లకు మొదటి దశ రెండో దశకు మధ్యలోనే విడిపోతాయి. 40 టన్నుల ద్రవ ఇంధన సహాయంతో రెండో దశ 293.08 సెకండ్‌లకు పూర్తవుతుంది. క్రయోజనిక్ దశలో 15 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సాయంతో 1106.60 సెకండ్లలో మూడో దశ పూర్తవుతుంది. జిఎస్ఎల్వి ఎఫ్-17 రాకెట్ ద్వారా 1,117 కిలోల బరువు గల ఇఒఎస్05 ఉపగ్రహాన్ని 19 నిమిషాలకు 28934 కిలోమీటర్ల ఎత్తులోని జియో ట్రాన్స్ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడతారు. ప్రయోగానంతరం బెంగళూరులోని హసన్ లోని మాస్టర్ కంట్రోల్ సెంటర్ వారు ఉపగ్రహాన్ని తమ అధీనంలో తీసుకొని పనితీరును పర్యవేక్షించడంతో పాటు ఉపగ్రహాన్ని 36వేల కిలోమీటర్ల ఎత్తులోకి ప్రవేశ పెట్టడంతో ప్రయోగం పూర్తవుతుంది.

## వారం - వర్జ్యం

04-09-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.అష్టమి రా.12.13
న. రోహిణి రా.11.03
వ.మ.3.31 - సా.5.01
2) తె.4.17 - తె.5.47
దు : ఉ.8.23 - ఉ.9.13
2) మ.12.31 -మ.1.21
రాహు. ఉ.10.30 - మ.12.00. శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు పొందుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం :** అన్ని విధాలా మౌనంగా వుండటం మంచిది. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడువుతారు. నూతన విద్యావకాశాలు.

**సింహం :** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం, ఆనందం కలుగుతుంది. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** ఉద్యోగ యత్నాలు సత్ఫలకసాగుతాయి. జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :** ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ లాభం వుండవచ్చు. ధనలాభం.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. సంతానం నుండి కీలక సమాచారం.

**ధనుస్సు :** విద్య, ఉద్యోగావకాశాలు వుంటాయి. పనులు సాఫీగా సాగుతాయి. ఆప్తుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం :** క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి. వస్తు, వస్త్ర కొనుగోలు.

**మీనం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల శుభవార్తలు వింటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇడి దూకుడు

>> కోట్లతో ముడిపడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు తనకు సంబంధించిన అంశాలపై ఇడి అధికారు లు ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలుస్తోంది.హత్యకు పాల్పడితే తనకు రూ.5 కోట్లు ఇస్తామని చెప్పినట్లు దస్తగిరి గతంలో సిబిఐకి తెలిపినట్లు పేర్కొనబడింది. ఈ వాంగ్మూలంలో ఉన్న అంశాలను ఆధారంగా చేసుకుని ఆర్థిక కోణంలో ఈడీ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. హత్యకు ముందు, తర్వాత నిందితులు, వారికి సంబంధించిన వ్యక్తుల బ్యాంక్ ఖాతాల్లో జరిగిన లావాదేవీలను ఇడి అధికారులు పరిశీలిస్తు న్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దస్తగిరి బ్యాంక్ స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరైనట్లు సమాచారం. నగదు లావాదేవీల మూలాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంబంధిత వ్యక్తుల మధ్య జరిగిన లావాదేవీలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

**దస్తగిరి వాంగ్మూలం నమోదు చేసిన అధికారులు..**

విచారణలో భాగంగా దస్తగిరి నుంచి ఇడి అధికారులు వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ఆయన ఇచ్చిన వాంగ్మూలం, ప్రస్తుతం సమర్పించిన బ్యాంక్ వివరాలను సరిపోల్చి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మరిన్ని ఆధారాలులభిస్తే దర్యాప్తు తదుపరి దశకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# పెట్టుబడుల వెల్లువ

>> చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం నెలకొందని మంత్రి పేర్కొన్నారు. అమరావతి సచివా లయం లోని ఆర్ అండ్ బి, ఐ.ఐ శాఖ కార్యాలయంలో గురువారం శ్రీక్షేత్ర లాజిస్టిక్స్ సంస్థ డైరెక్టర్ వివేక్ అగర్వాల్, ప్రతినిధుల బృందం మంత్రిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించింది. రాష్ట్రంలోని వివిధ పోర్టుల్లో సరుకు నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, రైల్వే లింక్ మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌లను అభివృద్ధి చేసేందుకు సంస్థ ప్రతినిధులు తమ ఆసక్తిని మంత్రికి వివరించారు.

**రూ.300 కోట్ల పెట్టుబడులకు శ్రీక్షేత్ర లాజిస్టిక్స్ ఆసక్తి:**

సుమారు 30యేళ్ల అనుభవం, రూ.1,500 కోట్ల టర్నోవర్ కలిగిన శ్రీక్షేత్ర లాజిస్టిక్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రూ.300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిందని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో లాజిస్టిక్స్ రంగంలో సేవలందిస్తున్న సంస్థ, ఎపిలో పోర్టులు, రైల్వే కనెక్టివిటీ, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి అవకాశాలను పరిశీలిస్తోంది. లాజిస్టిక్స్ రవాణా ఖర్చులను తగ్గించ డంతో పాటు రాష్ట్రంలో రవాణా, మౌలిక వసతులు, లాజిస్టిక్స్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పై సంస్థ ప్రతినిధులు ప్రశంసలు వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. మంత్రితో జరిగిన చర్చలు సానుకూలంగా సాగడంపై సంస్థ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఎపిలో ఏవియేషన్ రంగానికి భారీ అవకాశాలు:**

మెల్‌స్టార్ ఏవియేషన్ సంస్థ డైరెక్టర్ తరుణ్ కశ్యప్ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. కర్నూలు విమానాశ్రయంలో ఏర్పాటు చేస్తున్న సంస్థలో ఎంఎల్ఎల్ఎ పైలట్ శిక్షణ కేంద్రం పురోగతిని సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఈ శిక్షణ కేంద్రానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విమానాశ్రయాల విస్తరణతో పాటు ఎంఆర్ఒ, ఎఎంఇ, పైలట్ శిక్షణ వంటి అనుబంధ రంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణతో పాటు విమానయాన రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.

**నూతన ఏవియేషన్ పాలసీపై ప్రశంసలు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఏవియేషన్ పాలసీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందని మెల్‌స్టార్ ఏవియేషన్ ప్రతినిధులు ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగానికి పెరుగుతున్న డిమాండ్, అందుబాటులోకి వస్తున్న ఆధునిక విమానాశ్రయాలు, అనుకూలమైన పారిశ్రామిక విధానాలతో గ్లోబల్ స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయని పేర్కొన్నారు.

# కొండా సురేఖ ఔట్

>> తొలగించాలని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన సిఫారసుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదించారు. సిఎం రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి లోక్‌భవన్‌కు వెళ్లగా ఆయన ముందే బర్తరఫ్ సిఫారసు లేఖపై సంతకం చేశారు. అనంతరం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. ఆ లేఖకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపితే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అవుతారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి లేఖ రాశారు. దీంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది.




గురువారం పాట్నాలో బింద్‌తోలి వద్ద ఉప్పొంగిన గంగ నీరు ఇళ్లలోకి రావడంతో సామానుతో బయటకు వెళ్తున్న మహిళ

# రష్యా ఉక్రెయిన్ యుద్ధం

>> ర్రిత్వం, దౌత్య పరమైన చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు కీవ్ పర్యటనలో భాగంగా అనేక అంశాలపై ఆయన ఉక్రెయిన్ అధికారులతో చర్చలు జరిపారు. ఈ మేరకు ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా నేతృత్వంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రోజుల్లో యుద్ధంతో ఏమీ రాదని, యుద్ధ భూమిలో సమస్యలు పరిష్కారం కావని భారత్ దృఢంగా విశ్వసిస్తోందని జై శంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య ఇలాగే యుద్ధం కొనసాగితే ప్రజల ప్రాణాలు, విధ్వంసం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఇక ఇటీవల కిర్గిస్థాన్ రాజధాని బిష్కేక్‌లో జరిగిన షాంగై కో ఆపరేషన్ సదస్సు (ఎస్‌సిఒ)లో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ రష్యా-ఉక్రెయిన్ మధ్య నిరంతరాయంగా జరుగుతున్న యుద్ధానికి ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని సందేశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా జై శంకర్, ప్రధాని మోడీ మాటలను గుర్తు చేశారు. యుద్ధం వల్ల ప్రాణాలు పోవడం, విధ్వంసం తప్పితే ఏమీ మిగలదని స్పష్టం చేశారు. ఇక భారత్ విషయానికి వస్తే ఈ యుద్ధాన్ని ఆపేందుకు తాము ఎంతకైనా సిద్ధంగానే ఉంటామని, మధ్యవర్తిత్వం చేయడంతోపాటు ఇతర సాయానికి భారత్ రెడీగా ఉంటుందని జై శంకర్ పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్- రష్యా మధ్య దాడుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం దెబ్బతింటుందని తెలిపారు. ఈ మేరకు నౌకలపైన జరిగిన దాడుల్లో భారత్‌కు చెందిన నావికులు మృతి చెందడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. కమర్షియల్ షిప్పింగ్ పై ఇలాంటి దాడుల ప్రభావం అధికంగా ఉందని.. దానివల్ల గ్లోబల్ సౌత్ దేశాల్లో చమురు, ఫెర్టిలైజర్లు, ఫుడ్ కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఉక్రెయిన్ అధికార యంత్రాంగంతో మాట్లాడానని వివరించారు. మరోవైపు రష్యాతో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఉక్రెయిన్ కు భారత్ మానవతాసాయం అందిస్తూనే ఉందని జై శంకర్ తెలిపారు. ఇప్పటివరకూ ఉక్రెయిన్‌కు 19 కన్‌సైన్మెంట్‌ల మానవతాసాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్- భారత్ మధ్య అనేక రంగాల్లో వాణిజ్య సంబంధాలు మరింత బలపడ్డాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఫార్మా, వ్యవసాయం, ఎరువులు, మెషినరీ, కెమికల్, కన్జ్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సంబంధాలు ఉన్నాయని వివరించారు. ఇక విదేశీ పర్యటనలో భాగంగా నేటి నుంచి 5 వరకు ఉక్రెయిన్, పోలాండ్‌లో జై శంకర్ పర్యటించనున్నారు.

# డిప్యూటీ ఇఒ లోకనాథం అరెస్ట్

>> కిలోల వెండి, 12.50 లక్షల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిలోని పెద్దకాపు లేఅవు ట్‌లో లోకనాథం భార్య పేరుతో కొనుగోలు చేసిన ఇంటితోబాటు తిరుపతి గొల్లవాని గుంటలో రెండు ఇంటి స్థలాలు, ఒక భవనం, వడమాలపేటమండలంలోని పాదిరేడు అరణ్యం గ్రామంలో టిటిడి కేటాయిం చిన ఒక ఇంటి స్థలం, శ్రీనివాసాపురం నివాస ప్రాంతంలో కుమారుడి పేరుతో కొనుగోలు చేసిన స్థలం, ఆయన బంధువుల పేర్లతో ఉన్న నాలుగు ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎసిబి అధికారులు గుర్తించారు. ఆయన పేరుతో బ్యాంకు లాకర్‌లో ఎలాంటి వస్తువులు, నగదు లేదని నిర్ధారించారు. అక్రమాస్తుల కేసులో గురువారం మధ్యాహ్నం డిప్యూటీ ఇఒ లోకనాథంను అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు సాయంత్రం నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించారు. అయితే గుర్తించిన అక్రమాస్తుల విలువ మార్కెట్ ధరకంటే అధికంగా ఉంటుందని ఎసిబి అధికారవర్గాల సమాచారం. మొత్తం మీద తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు గుర్తించామని ఎసిబి డిఎస్పీ మద్ది శ్రీనివాసరావు తెలిపారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. 'పవర్' పెరిగింది

>> ఈ నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అన్ని రంగాల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని సరఫరా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. అంతరాయాలకు అవకాశం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ పెరిగే సమయాల్లో ఎక్కడా సరఫరా సమస్యలు తలెత్తకుండా ఉత్పత్తి, పంపిణీ, సరఫరా వ్యవస్థలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**భవిష్యత్తు అవసరాలకు పునరుత్పాదక విద్యుత్:**

ప్రస్తుత డిమాండ్‌ను తీర్చడంతో పాటు రాష్ట్ర భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. సౌర, ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని మరింత ఎక్కువ మంది వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావంతో డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల వచ్చినా విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి పడకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని చెప్పారు. ఉత్పత్తి, కేంద్రాల సామర్థ్యం, బొగ్గు నిల్వలు, సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జెన్ కో ఎండి ఎస్.నాగలక్ష్మి ్మ, ట్రాన్స్ కో జెఎండి సూర్యసాయి ప్రవీణ్ చంద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 11నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

>> ఆశీస్సులు పొందేందుకు వచ్చే భక్తకోటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ అధ్యక్షతన దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పాలకమండలి ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు సంబంధించిన ప్రచార సామగ్రిని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు పది రోజుల పాటు పది విభిన్న అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. రోజుకో రూపంలో అలంకృతురాలయ్యే జగన్మాతను దర్శించుకుని భక్తులు తరించనున్నారు. ఉత్సవాల్లో అమ్మవారి అలంకారాల వివరాలను ఆలయ స్థానాచార్యులు విష్ణుభొట్ల శివప్రసాదశర్మ వెల్లడించారు. అక్టోబరు 11 తొలిరోజు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి, 12న శ్రీ గాయత్రీ దేవి, 13న శ్రీ అన్నపూర్ణా దేవి, 14న శ్రీ మహాచండీ దేవి, 15న శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి, 16న (మూలానక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమివ్వనున్నారు. అక్టోబరు 17న శ్రీ మహాలక్ష్మి ్మ దేవి, 18న శ్రీ దుర్గాదేవి, 19న శ్రీ మహిషాసురమర్ధిని దేవి, 20న చివరిరోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా కనకదుర్గమ్మ దర్శనమివ్వనున్నారు.

**కృష్ణమ్మ ఒడిలో తెప్పోత్సవం:**

దసరా ఉత్సవాల ముగింపు రోజున తెప్పోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అక్టోబరు 20వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడిలో అమ్మవారికి హంసవాహన తెప్పోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పాలకమండలి ప్రకటించింది. కృష్ణా నదిలో విహరించే హంస వాహనంపై దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# 'అక్షర ఆంధ్ర'కు అద్భుత ఫలితాలు

>> రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఒక రాష్ట్ర అభివృద్ధికి భవనాలు, మౌలిక వసతులు మాత్రమే కొలమానం కాదని, సామాన్య పౌరుడి చేతిలో ఉన్న అక్షరమే నిజమైన అభివృద్ధికి కొలమానమని అన్నారు. గత రెండేళ్లలో రాష్ట్ర అక్షరాస్యత రేటు 72.6 శాతం నుంచి 82.1 శాతానికి పెరగడం, జాతీయ సగటు 80.9 శాతాన్ని అధిగమించడం రాష్ట్ర విద్యా రంగంలో సాధించిన గణనీయమైన పురోగతికి నిదర్శనమని పేర్కొన్నారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ద్వారా 11 ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి, కేవలం రెండేళ్లలోనే 25 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించడం అభినందనీయమన్నారు. విద్యా రంగంలో ప్రచారానికి కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో విస్తృతంగా వినియోగిస్తూ ఎఐ ద్వారా ఉపాధ్యాయులకు కృత్రిమ మేధపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఆటిజం ఉన్న పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా 125 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా సమ్మిళిత విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారని మంత్రి తెలిపారు. 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, సెప్టెంబర్ 2027 నాటికి మరో 27 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ద్వారా మొత్తం 52 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించాలనే లక్ష్యం ఎంతో గొప్పదని అన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ సాగుతున్న ఈ 'అక్షర ఆంధ్ర- అక్షర యజ్ఞం' దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# వన్యప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం

- అటవీ శాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతృత్వంలోని కమిటీ
- జంతువుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలపై నివేదిక కోరిన డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణను మరింత బలోపేతం చేసే దిశగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇటీవల చోటు చేసుకున్న వన్యప్రాణుల మరణాల ఘటనలపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. పులుల మరణాలపై అధ్యయనానికి అటవీశాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి ఆ బాధ్యతలను అప్పగించారు. వన్యప్రాణుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలు, మానవ- వన్యప్రాణి ఘర్షణల నివారణ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంరక్షణ కార్యక్రమాల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు అమలు అవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హనుమాన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, ప్రత్యేక పరిస్థితుల్లోనూ జంతువుల సంరక్షణ చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, వాటి ఫలితాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అవసరం ఉన్న చోట మరింత పకడ్బందీగా చర్యలు అమలు చేయాలన్న ఉద్దేశంతో డి.సిఎం పవన్ కల్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి రాహుల్ పాండే నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాలను సందర్శించి, వాటి మరణాలకు దారితీస్తున్న అంశాలు, ఆవాసాల్లో పరిస్థితులు, సంచార మార్గాల్లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వేట నిరోధక చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. దీంతో పాటు పులులు, చిరుతలు, ఏనుగులు, ఇతర వన్య ప్రాణుల సంరక్షణకు అమలవుతున్న కార్యక్రమాలను సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, నివారణ చర్యలపై సూచనలు చేయనుంది. వన్యప్రాణుల ఆవాసాల అభివృద్ధి, సహజ ఆహార వనరుల పెంపు, సంచార మార్గాల సంరక్షణ, స్థానిక ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రత్యేక నివేదిక రూపొందించి డి.సిఎం పవన్ కల్యాణ్‌కి అందజేస్తుంది. దీంతో పాటు మానవ-వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, విద్యుత్ లైన్లు, రహదారులు, రైల్వే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల వల్ల ఏర్పడే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ కీలక సిఫార్సులు చేయనుంది. రాష్ట్రంలోని వన్యప్రాణులు, వాటి ఆవాసాలు, సంచార మార్గాల పరిరక్షణ, మరణాల నివారణ, మానవ-వన్య ప్రాణి ఘర్షణల నిరోధం ద్వారా ఆంధ్రప్రదేశ్ తాలూకు జీవవైవిధ్య వారసత్వాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతో కార్యాచరణ ఉండాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# అందరి సహకారంతో సంక్షేమం, అభివృద్ధి

- ప్రభుత్వ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటు
- వెలిగొండ, పోలవరం ఎల్ఎంసి ప్రకటనల్లో మంత్రి రామానాయుడు ఫొటో లేకపోవటాన్ని తప్పపట్టిన సిఎం చంద్రబాబు
- మంత్రుల విషయంలో ప్రోటోకాల్ పాటించి తీరాల్సిందేనని విస్పష్ట ఆదేశాలు



**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అందరి సహకారంతోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు పకడ్బందీగా అమలు చేస్తున్నదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. మంత్రి నిమ్మల రామానాయుడు వంటి వారు సామాన్యవ్యక్తులు మాదిరిగా తమ బాధ్యతను నిర్వహించుకుంటూ పోతున్నారన్నారు. మంత్రులంతా తమ పరిధిలో పనిచేసుకుని వెళ్తున్నారన్నారు. ఆయా సందర్భాలో వారికి గౌరవం ఇచ్చి తీరాల్సిందేనన్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటోను ముద్రించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో, అత్యంత సంక్లిష్టమైన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ పనులను సమర్థవంతంగా పూర్తి చేసిన జలవనరుల శాఖ, ఆర్థిక శాఖ అధికారుల సమన్వయాన్ని సిఎం అభినందించారు. మంత్రి నిమ్మల రామానాయుడు నిత్యం ప్రాజెక్టుల వద్దే ఉంటూ, ఎంతో నిరాడంబరతతో పనిచేస్తూ ఫలితాలు సాధిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటవుతోందని చెప్పారు.

### ఎపిలో ఎల్‌నినో పరిస్థితులను వివరిస్తూ కేంద్రానికి లేఖ

ఎపిలో ఎల్‌నినో పరిస్థితులను వివరిస్తూ ఈరోజే కేంద్రానికి లేఖ రాయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతినెలా క్షేత్రస్థాయి పరిస్థితులు కేంద్రానికి నివేదిద్దామన్నారు. అత్యధికంగా అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశంలో 70 శాతం మేర లోటు వర్షపాతం ఉందన్నారు. గత 30ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా అతి తక్కువ వర్షపాతం ఈసారి నమోదైందని చెప్పారు.

# ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం ఉచిత ప్రవేశాలు

- అధ్యయనం, మార్గదర్శకాల సవరణకు కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్‌పర్సన్‌గా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్
- 16మంది సభ్యుల నియామకం, ఉత్తర్వులు జారీ

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ఎపిలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు ఉన్న మార్గదర్శకాలను సవరించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాల సవరణకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ కూటమి ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 13న ఇచ్చిన తీర్పు ప్రకారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ప్రస్తుత నిబంధనలను సవరించి, పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఛైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియా చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు.

విద్యాశాఖలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, ఎన్టీఆర్ జిల్లా డిఇఒ, బాపట్ల ఎంఇఒలతో పాటు న్యాయ సలహాదారులు, ఎన్జీఓ ప్రతినిధి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి, చట్టం కింద ప్రవేశాలు పొందిన ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.

ఆర్టీఇ చట్టం, ఎపి ఆర్టీఇ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు, ఎన్‌సిపిసిఆర్ నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ బాధ్యత. ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం, సీట్ల వివరాలు వెల్లడించడం, ఫీజుల రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై నూతన విధానాలను సిఫార్సు చేయనున్నారు.

అదేవిధంగా చట్టం అమలులో ఎదురవుతున్న ఆచరణాత్మక, చట్టపరమైన సమస్యలను గుర్తించి పరిష్కారాలు చూపడం, ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలు పొందిన పిల్లల పట్ల ఎలాంటి వివక్ష లేకుండా ఉండేలా పటిష్ట చర్యలు సిఫార్సు చేయడం ఈ కమిటీ బాధ్యతలుగా జిఒలో పొందుపరిచారు.

## ఐపిఎస్ అధికారులు విశాల్ గున్ని, కాంతిరాణా టాటాలపై సస్పెన్షన్ ఎత్తివేత

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారులు విశాల్ గున్ని (2010 బ్యాచ్), కాంతి రాణా టాటా (2004 బ్యాచ్)లపై ఉన్న సస్పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. వారిని తక్షణమే విధుల్లోకి తీసుకుంటూ గురువారం సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అఖిల భారత సర్వీసుల క్రమశిక్షణ, అప్పీల్ నిబంధనల ప్రకారం విశాల్ గున్ని, కాంతి రాణా టాటాలను ప్రభుత్వం గతంలో సస్పెండ్ చేసింది. అనంతరం వారి సస్పెన్షన్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పొడిగిస్తూ వచ్చింది. తాజాగా వీరిద్దరి సస్పెన్షన్ సెప్టెంబర్ 4 వరకు అమల్లో ఉంది. ఇద్దరు అధికారుల సస్పెన్షన్ ఎత్తివేతకు సంబంధించి డిజిపి (హెచ్‌ఓపిఎఫ్) ఇచ్చిన నివేదికలను ప్రభుత్వం పరిశీలించింది. కాంతి రాణా టాటా ఆగస్టు 24న సమర్పించిన వినతిపత్రాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించింది. దీంతో విశాల్ గున్ని, కాంతి రాణా టాటాలను తక్షణమే విధుల్లోకి పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, వారిపై కొనసాగుతున్న క్రమశిక్షణ, క్రిమినల్ కేసులపై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ పేరుతో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇద్దరు అధికారులకు ఉత్తర్వుల ప్రతులను అందజేసి, వారి నుంచి రసీదు తీసుకోవాలని డిజిపికి ప్రభుత్వం ఆదేశించింది.

## ఐఎఎస్ అధికారి ప్రసన్న వెంకటేశ్ రిలీవ్

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రసన్న వెంకటేశ్‌ను ఎపి ప్రభుత్వం విధుల నుంచి రిలీవ్ చేసింది. ఇటీవల ఆయన జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా బాధ్యతలు చూస్తున్న ఆయన, త్వరలోనే కేంద్ర సర్వీసుల్లో చేరనున్నారు.

## 79 మందికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన 79 మంది ఉపాధ్యాయులను ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీరికి ఈ పురస్కారాలను ప్రభుత్వం అందజేయనుంది. విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేసిన పలువురికి ఈ జాబితాలో చోటు దక్కింది. ఈ నెల 5వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఈ అవార్డులను అందించే అవకాశం ఉంది. పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులను మంత్రి లోకేష్ అభినందించారు.

## ప్రైవేటు ఆస్పత్రులకు రూ.233 కోట్ల చెల్లింపులు

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ అనుబంధ ప్రైవేటు ఆస్పత్రులకు ప్రభుత్వం రూ.233 కోట్లు చెల్లించింది. ఈహెచ్ఎస్ కింద మరో రూ.23 కోట్లు ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. ఈ ఏడాది నెట్‌వర్క్ ఆస్పత్రులకు మొత్తం రూ.1,657 కోట్లు చెల్లించినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. బిల్లుల చెల్లింపులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఎప్పటికి అప్పుడు ప్రైవేటు ఆస్పత్రులకు వైద్యసేవల నిమిత్తం బిల్లులు చెల్లించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## లిక్కర్ స్కామ్‌లో అప్రూవర్‌గా మారతా: సత్యప్రసాద్

### ఎసిబి కోర్టులో పిటిషన్‌పై విచారణ 9కు వాయిదా

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం రేపిన మద్యం కేసు విచారణను ఎసిబి కోర్టు ఈనెల 9కు వాయిదా వేసింది. ఈ కేసులో ఏ3 నిందితుడిగా ఉన్న సత్యప్రసాద్ తాను అప్రూవర్‌గా మారుతానని పిటిషన్ వేశారు. ఆయన గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎపిఎస్‌బిసిఎల్ స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేశారు. కేసు విచారణ విషయంలో తాను సహకరిస్తానని స్పష్టం చేసారు. ఈ పిటిషన్‌పై కోర్టు తదుపరి విచారణ చేపట్టనుంది.

## ఈశ్వర్ కిరణ్ కస్టడీకి కోర్టు అనుమతి

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ఏ9 నిందితుడు ఈశ్వర్ కిరణ్‌ను కస్టడీకి తీసుకునేందుకు ఎసిబి కోర్టు అనుమతించింది. ఈ నెల 7, 8, 9 తేదీల్లో విచారించేందుకు ఎసిబికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజ్ కెసిరెడ్డితో కలిసి మద్యం స్కామ్ లావాదేవీల్లో ఈశ్వర్ కిరణ్ కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన గుంటూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com

గుంటూరు బ్రాంచ్: డి.ఐ. ప్రైమ్, 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్ 4వ లేన్, గుంటూరు-522002. విజయవాడ బ్రాంచ్: #39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు టెవెల్స్ పైన, M.G. రోడ్, విజయవాడ-520010.

తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

[illegible]

| లోన్ అకౌంట్ నంబరు(లు) బ్రాంచి | రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత పేరు/చిరునామా | [illegible] | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/VJW D/0518/52 4772, B.O.: విజయవాడ | [illegible] ... 523002 ... 523002. M/s ... 523002 ... 523002 ... 522616 ... 522509. | NA | [illegible] | 11-08-2026 | రూ. 29,77,864.65 [illegible] 11-08-2026 నాటికి |
| NHL/GNT R/1219/76 3716, B.O.: గుంటూరు | శ్రీమతి సాతులూరి ఏసురత్నం ఇ.నెం 2 462, సాంబశివ నగర్, 4వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. 522616. శ్రీమతి సాతులూరి ఏసురత్నం లైట్ కీపర్, మున్సిపల్ కార్పొరేషన్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. 522616. శ్రీసాతులూరి సతీష్, ఇ.నం. 2 463/1, సాంబశివ నగర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. 522616. ఇద్దరూ అందుబాటులో: D.No.2/243/3, చిలకలూరిపేట, నరసరావుపేట, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్. 522616. | NA | [illegible] | 11-08-2026 | రూ. 13,32,134.44 [illegible] 11-08-2026 నాటికి |

ప్రదేశము: గుంటూరు, తేదీ: 03-09-2026 అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్).



బంగారం వేలం నోటీసు

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు, అకుర్డి, పూణె 411035

BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడంలో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసే గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏవైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(09-10-26) అద్దంకి - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PQH3SGL87747954, 88203490, 88637660, 88663586, 89479901, 89766455, 89741123, 89746433, 90041590, 40020219, 90428481. అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL88198669, 88667633, 88702478, 90504039. అనకాపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL87692519, 87760513, 88005123, 87951498, 88446312, 38861590, 38824759, 90287208. అనంతపూర్ - కళ్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL18034344, 25437948, 25655674, 27215376, 87927274, 88190491, 88197131, 88194010, 88184616, 88200598, 88460875, 88702456, 90011565. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL37317037, 87994497, 87972515, 38621058, 38872209, 88696293, 88628020, 38991533, 88856356, 88901383, 89336393, 89269213, 89313391, 89309905, 89742315, 89911064, 89980811, 90232177, 90220251, 90176117, 90450995. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL12490693, 27174969, 27343847, 88202300, 88913649, 39811036, 90471287, 90416646. బాపట్ల - జీ బీ సీ రోడ్; PLN3SGL86628293, 37668460, 87397061, 87771830, 87992901, 88051506, 88000805, 88286067, 88194709, 88490743, 88712505, 88685924, 88679061, 88666352, 88680290, 89303562, 89342418, 89364906, 89213205, 89505716, 89499040, 39609308, 89765675, 89797535, 89697665, 89785037, 89983638, 90035078, 90083666, 90084324, 90102340, 90097703, 89926210, 90043852, 90072655, 90040262, 89911239, 89919749, 90213332, 90459857, 90429561, 90473583, 90451769. భీమవరం - ప్రకాశ్ చౌక్; PEG7SGL36261610, 87345129, 87336421, 87329608, 88029575, 89496455, 89690981, 89731587, 90219902. బొబ్బిలి - పెద్ద బజార్ మెయిన్ రోడ్; PKI4SGL35307885, 35323699, 35329282, 35686562, 37044886, 86561369, 86642406, 38022358, 89715819, 89703722, 89943959, 90056779, 90182423, 90206321, 90195396, 90205708. చిలకలూరిపేట - ఎన్ఆర్‌టి సెంటర్; PJU5SGL16497144, 24026028, 24295817, 35686125, 37318491, 87354312, [illegible]

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.

న- రోజర్

# మాటలతో ధరలు తగ్గవు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం' మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితం నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోనికి తెచ్చేందుకు ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. చేతలు మాత్రం గడప దాటలేదన్నట్లుగా ఉంది. ధరల నియంత్రణకు, సమీక్షా, సమావేశాలకు కొరత లేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని పెద్దపెద్ద మాటలు చెప్పడం, అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని కటకటాల వెనక్కి పంపుతామని బెదరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా దళారులు గడగడలాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫార్సులకు, రాజకీయ ఒత్తిడిలకులొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిపోయిందని చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారు ఎక్కువైపోతున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమైపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యుల పేరుతోనో, లేక స్వయంగా వ్యాపారాలు చేసే వారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కూడా కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందాయి. డబ్బు, మద్యం, పంపిణీ చేయలేనివారు ఎన్నికల వైపు చూసే పరిస్థితులు లేవు. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పక తప్పదు.


కొందరు బడా వ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కొందరు అవినీతి అధికారులు వీరితో చేతులు కలుపుతున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పదు. దీంతో ఎన్నికేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా ఇంకెన్ని కేసులు పెట్టినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమ వ్యాపారస్తుల్లో పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు కారణం కాగా ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో సాగు తగ్గిపోవడంతోపాటు మార్కెట్ మాయాజాలం అన్నింటి కంటే ముఖ్యకారణంగా చెప్పొచ్చు. పప్పుదినుసుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఈసారి పప్పుదినుసుల సాగు కూడా అంతంత మాత్రంగా ఉండడంతో దిగుబడులు గణనీయంగా తగ్గుతాయనే ముందస్తు అంచనాలతో కొందరు దళారులు ఉన్న సరుకును గోదాముల్లో నిల్వ చేసుకున్నారు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనె వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్నింటికంటే మించి తెలుగు రాష్ట్రాల్లో గత మూడు, నాలుగేళ్లుగా విపరీతంగా దిగుబడులు వస్తున్నా, బియ్యం ధరలు ఆకాశానికి అంటుకుంటున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి బియ్యం కిలో డెబ్బైరూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ యేడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, చీడపీడలు పెరగడం, దిగుబడులు మరింత పడిపోయే అవకాశమున్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి రాబోయే పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదుపుతున్నారు. ఇదంతా పాలకులకు తెలియంది ఏమీ కాదు. కానీ ఆ వైపు అడుగులు పడడం లేదు. మరొకవైపు రైతుకు గిట్టుబాటు ధర రాకపోవడంతో వ్యవసాయరంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. మరొకవైపు మార్కెట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతన పడుతున్నారు. పండిన పంటలు ఎక్కడ ఉన్నాయి? గోదాములు ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు, సమాచారం అధికారులకు తెలియకుండాపోయే అవకాశం లేదు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతవరకైనా ధరలు అదుపుచేసే అవకాశాలున్నాయి. ఇక కూరగాయల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కూరగాయల సాగు తెలుగు రాష్ట్రాల్లో గణనీయంగా తగ్గిపోతున్నది. బీదా బిక్కేకాదు సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు కూడా రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దురలవాట్లు మొదట్లో సాలెగూళ్ల లాంటివి. తర్వాత అవి ఇనుప గొలుసులై మిమ్మల్ని బంధిస్తాయి.



హెచ్.లాంగ్‌ఫెలో

నైతిక విలువలు విడిచిపెట్టి పూజచేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు

### ఆస్పత్రుల్లో రక్షణ కరవు

ఒక నవజాత శిశువు ప్రపంచంలోకి అడుగుపెట్టిన క్షణం నుంచి అతడి ప్రాణాలను కాపాడటం వైద్య వ్యవస్థకు అత్యంత పవిత్రమైన బాధ్యత. కానీ అమరావతిలోని నియో నేటల్ ఐసీయూలో అగ్నిప్రమాదంలో ముగ్గురు పసికందులు మృతి చెందిన ఘటన, మైసూరులోని చెలువాంబ ఆసుపత్రిలో గత ఏడాది 1,026 ప్రసవాల్లో 110 మంది నవజాత శిశువులువివిధ ఇన్ఫెక్షన్ల కారణంగా మృతి చెందినట్లు వెలువడిన సమాచారం ప్రత్యేక వైద్య సంరక్షణ అవసరమైన పసిప్రాణాలు ఎంతటి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందో గుర్తుచేస్తున్నాయి. ఈ ఘటనలపై ఎవరి తప్పిదాన్ని ముందుగానే నిర్ణయించడం ఉద్దేశంకాదు. కానీ ఒక్కసారికాదు, పదేపదే ఇలాంటి విషాదాలు చోటుచేసుకుంటున్నప్పుడు వ్యవస్థను ప్రశ్నించడం మాత్రం తప్పనిసరి. నవజాత శిశువుల విభాగాల్లో సాధారణ ఆసుపత్రుల కంటే మరింత కఠినమైన భద్రతా ప్రమాణాలు అవసరం.

\- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పాశ్చాత్య ధోరణులు

భారతదేశ వాతావరణ పరిస్థితులను బట్టి మనది ఉష్ణమండల దేశంగా పరిగణిస్తారు. మనదేశంలో వివిధ ప్రాంతాలలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండటం కద్దు. వేసవిలో అయితే అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉంటాయి. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువతీ యువకులు, స్త్రీలు, పురుషులు ఉష్ణతాపం తట్టుకోలేకనో లేక పాశ్చాత్య ధోరణిలో చిన్నదుస్తులు ధరించి మండు వేసవిలో యథేచ్ఛగా సంచరిస్తున్నారు. సాధారణంగా సూర్యకిరణాల వేడిమి 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ అంతకు మించితే సూర్యకిరణాలలో అల్ట్రా వయొలెట్ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కిరణాలు చర్మానికి నేరుగా సోకితే చర్మ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది.

\- కె. వెంకట్, సికింద్రాబద్

### బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి ఇవ్వాలి

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఇటీవల విడుదల అయిన జాబితాలో కొందరి ఓటర్ల పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, చిరునామాలు తప్పుగా ఉండడం వలన బిఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్ళి నోటీసులు ఇవ్వడంతో పాటు ఓటర్లకు అవగాహన కల్పించాలి. గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అర్హతగా ఉన్న ఏ ఒక్క ఓటరు అనర్హులుగా మిగలొద్దు.

\-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### అతివేగం అనర్థదాయకం

పెరుగుతున్న వాహనాల సంఖ్య, మితిమీరిన వేగం కారణంగా నేడు రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఎందరో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రోడ్లను ప్రమాదరహితంగా మార్చడం అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల కలిగే పరిణామాలు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారుల రూప కల్పనలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో తగినంత వెలుతురు ఉండే లా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. గుంతలమయమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయడం ద్వారా చాలా ప్రమాదా లను నివారించవచ్చు. అలాగే, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలపై కఠినమైన జరిమా నాలు, చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపట్ల ఎటువంటి మినహాయింపు ఉండదు.

\- సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### కేసులను వెంటనే పరిష్కరించాలి

వినియోగదారుల ఫోరంలో రోజురోజుకి ఇంత జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు లేరు. ఈకోర్టు కేసులో ఫోరంలో కేసు వేసినచో 90రోజుల్లో పరిష్కారం లభించేది. కానీ ఇప్పుడు మూడునాలుగు సంవత్సరాలు గడిచినకానీ కేసు పరిష్కారం జరగటంలేదు కానీ కేసు బాధితులుమాత్రం కోర్టు చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. అన్ని కేసుల వైపు కాకుండా వినియోగదారు ఫోరంలో తక్షణమే ఆధారాల తో యుక్తంగా ఉంటే వెంటనే పరిష్కారం తీర్పు వెలబడును. కానీ నేటివరకు కూడా పరిష్కార దిశలు కనుక్కోలేకపోతున్నా రు. సిబ్బంది కూడా అంతంత మాత్రమే ఉన్నారు.

\- సి. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

ఉపాధిహామీ కొత్త రూపం సంతరించుకున్న తరువాత రోజుల పెంపు గురించి దానిని అందుకోవడం గురించి చాలా చర్చ జరుగుతున్నది. ఐతే అందరికి 125రోజుల లక్ష్యం అందుకోవ డం సాధ్యంకాకపోవచ్చు. కానీ కనీసంలో కనీసం 110 రోజుల లక్ష్యం చేరుకోవడం విఫలం ఏమికాదు. అయితే ఎల్‌నీనో ప్రభావం సెప్టెంబర్ మాసంలో

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఎల్‌నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

**ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అంతేకీలకం. పరిశ్రమలు నీటి పునర్వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పొదుపు చేసే సాంకేతికతలను ప్రోత్సహించాలి. బ్యాంకులు, బీమా సంస్థలు వాతావరణ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు, చిన్న వ్యాపారులకు రక్షణ కల్పించే కొత్త పథకాలను రూపొందించాలి. విద్యాసంస్థలు విద్యార్థుల్లో నీటి సంరక్షణ, పర్యావరణ బాధ్యతను పెంపొందించాలి. ప్రతి కుటుంబం నీటి పొదుపు, విద్యుత్ ఆదా, మొక్కల పెంపకాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. ఎల్‌నినోను మనం ఆపలేం. ఎందుకంటే అది ప్రకృతి వ్యవస్థలో భాగం. కానీ దాని ప్రభావాన్ని జాతీయ సంక్షోభంగా మారకుండా నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది. శాస్త్రీయ ఆలోచన, దూరదృష్టి గల పాలన, ప్రకృతి వనరుల వివేక వంతమైన వినియోగం, ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కలిసి నడిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.**

డి జె మోహన రావు

ఒకప్పుడు ఎల్‌నినో అంటే రుతుపవనాల తీరు మారడానికి కారణమయ్యే ప్రకృతి పరిణామం అనే అవగాహనే ఉండేది. కానీ నేడు అది దేశ వ్యవసాయం, నీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తి, ప్రజారోగ్యం, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ వంటి సమస్త జీవన రంగాలను ఒకేసారి ప్రభావితం చేసే సవాలుగా మారింది. వాతావరణ మార్పులు దీనికి తోడవడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోంది. అందుకే ఎల్‌నినోను కేవలం వాతావరణ ఘటనగా కాకుండా దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే జాతీయ సవాలుగా గుర్తించి దీర్ఘకాలిక కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఎల్‌నినో తొలి దెబ్బ వ్యవసాయ రంగంపైనే పడుతుంది. దేశంలోని సుమారు సగానికి పైగా సాగుభూమి ఇప్పటికీ వర్షాధారంగానే ఉంది. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా కురిసినా, ఒక్కసారిగా అధికంగా కురిసినా రైతే ఎక్కువ నష్టపోతాడు. ఈ పరిస్థితిని మార్చాలంటే వ్యవసాయాన్ని పూర్తిగా వర్షాలపై ఆధారపడే స్థితి నుంచి క్రమంగా బయటకు తీసుకురావాలి. ప్రతి నీటి బొట్టును ఆదా చేసే డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలి. గ్రామస్థాయిలోనే రైతులకు ఖచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించి, ఏ పంట వేయాలి, ఎప్పుడు విత్తాలి, ఎంత నీరు ఇవ్వాలనే నిర్ణయాలను శాస్త్రీయ సూచనల ఆధారంగా తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. నీటి కొరతను ఎదుర్కోవడం వ్యవసాయానికే కాదు, తాగునీరు, పరిశ్రమలు, పట్టణ జీవనానికీ అత్యంత కీలకం. అందువల్ల నీటి సంరక్షణను జాతీయ ఉద్యమంగా చేపట్టాలి. గ్రామాల్లో ఫామ్‌పాండ్లు, పట్టణాల్లో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలను తప్పనిసరి చేయాలి. నిర్లక్ష్యానికి గురైన చెరువులు, కాలువలను పునరుద్ధరించాలి. భూగర్భ జలాల విచ్చలవిడి వినియోగాన్ని నియంత్రిస్తూ వాటి పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. పరిశ్రమల్లో శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలి. వ్యవసాయ విధానంలో కూడా మార్పు అవసరం. నీటి కొరత ప్రాంతాల్లో వరి, చెరకు వంటి అధిక నీటి అవసరమున్న పంటలపై ఆధారపడటం భవిష్యత్తులో మరింత ప్రమాదకరం. అలాంటి ప్రాంతాల్లో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి. నేలలో తేమను నిలిపే ఆధునిక సాగు పద్ధతులను విస్తరించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతు పరిహారం కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి మారాలి. ఉపగ్రహ చిత్రాలు, డిజిటల్ సాంకేతికత ఆధారంగా పంట నష్టాన్ని వేగంగా అంచనా వేసి బీమా పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఎల్‌నినోతో వేడి తరంగాల తీవ్రత కూడా పెరుగుతోంది. వేసవి కాలం పొడవుగా మారుతుండగా ఉష్ణోగ్రతలు కొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. రైతులు, నిర్మాణ కార్మికులు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. వడదెబ్బలు, నిర్జలీకరణ, గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి హీట్‌వేవ్‌లను సాధారణ వేసవి సమస్యగా కాకుండా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి కేంద్రాలు, పనివేళల మార్పు వంటి చర్యలతో పాటు పట్టణ ప్రణాళికలో చెట్ల పెంపకం, హరిత ప్రాంతాలు, గ్రీన్



బిల్డింగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి. నగరాలు వేడిని వెదజల్లే కాంక్రీట్ ద్వీపాలుగా మారకుండా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం. అధిక ఉష్ణోగ్రతలతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి తీరులో మార్పులు కనిపిస్తున్నాయి. మరోవైపు దీర్ఘకాలం ఎండలు కొనసాగితే అడవుల్లో కార్చిచ్చుల ప్రమాదం పెరుగుతుంది. ఇది జీవవైవిధ్యానికి తీవ్రమైన ముప్పు. అందువల్ల అడవులు, మడ అడవులు, చిత్తడి నేలలను సంరక్షి ంచడం పర్యావరణ పరిరక్షణమాత్రమేకాదు దేశ భద్రతలో భాగంగా భావించాలి. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి నష్టాన్ని తగ్గించడంలో శాస్త్ర సాంకే తిక పరిజ్ఞానం కీలకం. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, కెల్విన్ తరంగాల కదలికలు, వాతా వరణ మార్పులను నిరంతరం పరిశీలిస్తూ మరింత ఖచ్చిత మైన అంచనాలు రూపొందించాలి. కృత్రిమ మేధస్సు, ఆధు నిక వాతావరణ నమూనాలను విస్తృతంగా వినియోగించాలి. పరిశోధనల ఫలితాలు రైతుకు అర్థమయ్యే భాషలో గ్రామ స్థాయికి చేరి, అధికారుల నిర్ణయాలకు మార్గదర్శకంగా మారి నప్పుడే వాటి అసలు ప్రయోజనం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. అదే సమయంలో జలాశయాల్లో నీరు తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తి పడిపోతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని వేగంగా విస్తరించాలి. రూఫ్‌టాప్ సోలార్, విద్యుత్ నిల్వ బ్యాటరీలు, శక్తి సామర్థ్యం ఎక్కువగా ఉన్న పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. ఎల్‌నినో ప్రభావం చివరకు సామాన్యుడి వంటింటికీ చేరుతుంది. వర్షాభావంతో పంట దిగుబడులు తగ్గితే బియ్యం, పప్పులు, కూరగాయలు, వంటనూనెల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. అందువల్ల ప్రభుత్వం ముందుగానే ఆహార నిల్వలను బలోపేతం చేయాలి. ఆధునిక శీతల గిడ్డంగులను విస్తరించి పంట కోత తర్వాతి నష్టాలను తగ్గించాలి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా దిగుమతి-ఎగుమతి విధానాలను సకాలంలో సవరించాలి. కృత్రిమ కొరత సృష్టించే అక్రమ నిల్వదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారుడికి అందుబాటు ధర లభించేలా సమతుల్య విధానాలు అమలు చేయాలి. ఎల్‌నినోను ఎదుర్కోవడం ఒక్క శాఖ బాధ్యత కాదు. వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, ఆరోగ్యం, పర్యావరణం, విపత్తు నిర్వహణ, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. దేశమంతటికీ ఒకే విధానం సరిపోదు. రాజస్థాన్‌కు అవసరమైన ప్రణాళిక కేరళకు సరిపోదు, ఈశాన్య రాష్ట్రాల అవసరాలు దక్కన్ పీఠభూమి పరిస్థితులతో పోల్చలేం. ప్రతి రాష్ట్రం తన భౌగోళిక పరిస్థితులు, నీటి లభ్యత, పంటల స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలి. ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అంతే కీలకం. పరిశ్రమలు నీటి పునర్వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పొదుపు చేసే సాంకేతికతలను ప్రోత్సహించాలి. బ్యాంకులు, బీమా సంస్థలు వాతావరణ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు, చిన్న వ్యాపారులకు రక్షణ కల్పించే కొత్త పథకాలను రూపొందించాలి. విద్యాసంస్థలు విద్యార్థుల్లో నీటి సంరక్షణ, పర్యావరణ బాధ్యతను పెంపొందించాలి. ప్రతి కుటుంబం నీటి పొదుపు, విద్యుత్ ఆదా, మొక్కల పెంపకాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. ఎల్‌నినోను మనం ఆపలేం. ఎందుకంటే అది ప్రకృతి వ్యవస్థ లో భాగం. కానీ దాని ప్రభావాన్ని జాతీయ సంక్షోభంగా మారకుండా నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది. శాస్త్రీయ ఆలోచన, దూరదృష్టి గల పాలన, ప్రకృతి వనరుల వివేక వంతమైన వినియోగం, ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కలిసి నడిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఎల్‌నినోను సాధారణ వాతావరణ ఘటనగా కాకుండా దేశ భవిష్యత్తుకు ప్రకృతి వినిపిస్తున్న హెచ్చరికగా

# పట్టిసీమ నీటితో డెల్టాకు కొత్త ఊపిరి

జి.సూర్యనారాయణ

రాజకీయ నేతలు ఓట్ల కోసం ఆలోచిస్తే రాజకీయవేత్తలు ముందు చూపుతో భావితరాల కోసం ఆలోచిస్తారని నానుడి. రాజకీయ వేత్తలు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలే భవిష్యత్తులో ప్రజలకు ఉపయుక్తంగా వుంటుందని అనటానికి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఒక ఉదాహరణగా అని చెప్పవచ్చు. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆర్థిక లోటుతో పాటు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావటానికి చాలా సంవత్సరాలు పడుతుంది. కృష్ణానదికి ఎగువన కర్ణాటక, తెలంగాణలో నిర్మించిన ప్రాజెక్టుల వల్ల ప్రకాశం బ్యారేజీకి రానురాను నీటి ప్రవాహం తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో కృష్ణాడెల్టాలోని 13లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, లక్షల ప్రజలకు తాగు నీటిని ఇచ్చి కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో దక్షిణ భారతంలోతొలిగా నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టారు. గోదావరి జిల్లా లోని పట్టిసీమ గ్రామంలో గోదావరి నదీ వద్ద పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 1600 వందల కోట్లను కేటాయిం చారు. అప్పటి ప్రతిపక్షనేత ఇది పట్టిసీమ కాదు, వట్టిసీమ అని రాష్ట్ర అసెంబ్లీలో నానా రగడ చేశారు. ఈ పథకాన్ని మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఖరాకండీగా ప్రకటిం చారు. ఈ ప్రాజెక్టు



కాంట్రాక్టర్ల జేబులు నింపటానికేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్ని విమర్శలు చేసినా చంద్రబాబు పంతం పట్టి ఒక్క ఏడాదిలోనే పట్టి సీమ పథకం నిర్మాణం చేశారు. పోలవరం కుడి కాలువలో మిగిలిన వందల కిలో మీటర్ల ప్రాంతాన్ని తవ్వి ఇబ్రహీం పట్నం వద్ద కృష్ణానదీలో అనుసంధానం చేశారు. గోదావరికి వరద వచ్చే సమయంలో 24 పంపులతో రోజుకీ 8వేలు పైగా క్యూసెక్కులు నీటిని ఇది ఎత్తిపోస్తుంది. కృష్ణానదికి వరద ప్రవాహం లేని రోజులలో పట్టిసీమ నీటిని తోడి కృష్ణా డెల్టాలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవం పోస్తుంది. రైతులకు, ప్రజలకు ఉభయతారకంగా నిలిచింది. నేడు ఎల్‌నిన్ ప్రభావంతో నైరుతీ రుతుపవనాలు వచ్చినా నేటికీ పూర్తిస్థాయిలో వర్షాలు కురవలేదు. ఈనేపథ్యంలో కృష్ణా నదిలో నీటి ప్రవాహం లేదు. వరదలురాలేదు. ఈ నేప థ్యంలో పట్టి సీమ నీరే కృష్ణాడెల్టాలోని లక్షలాది ఎకరాల భూములకు, లక్షల ప్రజల తాగునీరుకు నేడు శరణ్యమైంది. ఎల్‌నిన్ ప్రభావంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలలో ఇప్పటికీ సరైన వర్షపాతం లేదు. ఈ తరుణంలో పట్టిసీమ పథకం లేకపోతే సాగు సరే తాగునీటికి ప్రజలు అల్లాడిపోయేవారు. ముందుచూపుతో, దార్శనికతతో పట్టిసీమను నిర్మించిన ముఖ్యమంత్రి చంద్రబాబును రైతులు, ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. పట్టిసీమను వ్యతిరేకించిన వారి నిర్ణయాలను జనం తూర్పార పడుతున్నారు. ప్రతి పథకాన్ని గుడ్డిగా విమర్శించటం అవివేకం. అవినీతి జరిగితే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. విపక్షాలు ప్రతిదాన్ని విమర్శించటం వల్ల ప్రజలలో చులకనై నవ్వులు పాలవ్వ

# సముద్ర సంరక్షణే ఆర్థికాభివృద్ధికి మూలం

డి. జయరాం

మన దేశం మూడు వైపులా సముద్రాలను ఆనుకుని ఉన్న దేశం. అయినప్పటికీ మన అభివృద్ధి చర్చల్లో సముద్రాలకు తగిన స్థానం దక్కలేదు. వ్యవసాయం, పరిశ్రమలు, రహదారులు, నగరాల గురించి ఎంతమాట్లాడామో, సముద్రాల గురించి అంతగా ఆలోచించలేదు. కానీప్రపంచం ఇప్పుడు మరో వాస్తవాన్ని గుర్తిస్తోంది. భూమిపై అవకాశాలు కుదుస్తున్న కొద్దీ భవిష్యత్తు విస్తరిస్తున్నది సముద్రాల్లోనే. సముద్రాలు కేవలం నీటి విస్తీర్ణాలు కావు. అవి వాణిజ్య మార్గాలు. ఆహార వనరులు, ఉపాధి ఆధారాలు, వ్యూహాత్మక ఆస్తులు, భారత విదేశీ వాణిజ్యంలో పరిమాణం పరంగా దాదాపు 95 శాతం, విలువ పరంగా సుమారు 70 శాతం సరకు రవాణా సముద్ర మార్గాల ద్వారానే సాగుతోంది. దేశానికి రెండు మిలియన్ చదరపు కిలోమీటర్లకు పైగా ప్రత్యేక ఆర్థిక మండలం, 7,500 కిలోమీటర్లకు పైగా తీర రేఖ ఉన్నాయి. మత్స్యరంగం నుంచి ఇంధన భద్రతవరకు, ఓడరేవుల నుంచి అంతర్జాతీయ వాణిజ్యం వరకు అనేక రంగాలు సముద్రాలపై ఆధారపడి ఉన్నాయి. అందుకే సముద్రాల ఆరోగ్యం దెబ్బతింటే నష్టపోయేది పర్యావరణం మాత్రమే కాదు. ఆర్థిక వ్యవస్థ కూడా. ప్రపంచం నేడు సముద్రాలను కాపాడాలని మాట్లాడటానికి కారణం వాటిపై పెరుగుతున్న ఒత్తిడే. అధిక మత్స్యవేట, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ మార్పులు సముద్ర జీవవైవిధ్యాన్ని క్రమంగా క్షీ ణింపజేస్తున్నాయి. సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యి. పగడపు దిబ్బలు తెల్లబడుతున్నాయి. అనేక చేపల జాతులు ఒత్తిడికి గురవుతున్నాయి. ఒకప్పుడు అంతులేని వనరులుగా కనిపించిన సముద్రాలు కూడా పరిమిత సామర్థ్యం కలిగిన పర్యావరణ వ్యవస్థలేనని ప్రపంచం ఆలస్యంగా గ్రహిస్తోంది. ఈ క్షీ ణత సముద్రాల్లోనేఆగిపోదు. దాని ప్రభావం ఆహార భద్రతపై పడుతుంది. ఉపాధిపై పడుతుంది. వాణిజ్యంపై పడుతుంది. చివరికి వాతావరణ స్థిరత్వంపైనా పడుతుంది. భారత్ కూడా ఈ సవాళ్లకు అతీతం కాదు. తీరప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న నగరీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్ కాలుష్యం, మడ అడవుల క్షీ ణత, కొన్ని ప్రాంతాల్లో అధిక మత్స్య వేట ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరోవైపు వాతా వరణ మార్పుల కారణంగా సముద్ర మట్టం పెరుగుతోంది. తుఫానుల తీవ్రత అధికమవుతోంది. తీరప్రాంత ప్రజల జీవన విధానాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఒకప్పుడు ప్రకృతి వైపరీత్యాలుగా కనిపించిన అనేక సంఘటనలు ఇప్పుడు వాతావరణ సంక్షోభం తీవ్రతను గుర్తుచేస్తున్నాయి. అందుకే సముద్ర సంరక్షణను ఖర్చుగా కాదు, భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాల్సిన అవసరం ఉంది. సముద్రాలను కాపాడాలా? మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలా? అనే ప్రశ్నతరచూ వినిపిస్తుంది. కానీ ఈ రెండింటి మధ్యవిరోధం లేదు. సముద్ర జీవవైవిధ్యం క్షీ ణిస్తే మొదట దెబ్బతినేది మత్స్యకారుడే. చేపల నిల్వలు తగ్గితే ఆదాయంతగ్గుతుంది. పర్యావరణ వ్యవస్థ బలహీనపడితే



జీవనోపాధి అస్థిరమవు తుంది. అందుకే సముద్ర సంరక్షణ మత్స్యకారులకు వ్యతి రేకమైన విధానం కాదు, వారి భవిష్యత్తుకు రక్షణ కవచం. సముద్రాలను కాపాడటం అంటే మత్స్యకారుడి రేపటిని కాపాడటమే. ఈ వాస్తవాన్ని భారత మత్స్యరంగగణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ చేపల ఉత్పత్తిలో భారత్ దాదాపు 8శాతం వాటా కలిగి ఉంది. ఈరంగం ప్రత్యక్షంగా సుమారు 58 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రత్యక్షం గా, పరోక్షంగా దాదాపు మూడు కోట్ల మంది జీవనోపాధి దీనిపైనే ఆధారపడి ఉంది. 2023-24లో చేపలు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా రూ.60 వేల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం లభించింది. ఈ సంఖ్యలు ఒక విష యాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. సముద్రాల సంరక్షణ పర్యావరణ లక్ష్యం మాత్రమే కాదు. ఉపాధి, ఆదాయం, ఎగుమతులు, ఆహార భద్రతకు సంబంధించిన ఆర్థిక అవసరం కూడా. ఇదే నేపథ్యంలో ప్రపంచం మెరైన్ ప్రొటెక్టెడ్ ఏరియాస్ గురించి మాట్లాడుతోంది. సముద్రంలోని కొన్ని ప్రాంతాలను ప్రత్యేక రక్షణ కింద ఉంచి జీవవైవిధ్య పునరుద్ధరణకు అవకాశం కల్పించాలన్నదే దీని ఉద్దేశం. దీనిని కొందరు అభివృద్ధికి అడ్డంకిగా చూస్తారు. కానీ అసలు ప్రశ్న వేరే. నేడు కొంత నియంత్రణ విధించకపోతే రేపు సంరక్షి ంచడానికి ఏమి మిగులుతుంది? ప్రకృతి వనరులవిషయంలో ప్రపంచం చేసిన తప్పులను సముద్రాల విషయంలో పున రావృతం చేయకూడదన్న ఆలోచనే ఈ విధానాలకుపునాది. అయితే ప్రపంచ లక్ష్యాలను యథాతథంగా అనుసరించడం భారత్‌కు సాధ్యం కాదు. 2030నాటికి భూమి, జలవనరు లు, సముద్రాల్లో 30శాతం ప్రాంతాలను రక్షి త మండలాలు గా మార్చాలనే లక్ష్యం వెనుక ఉన్న ఉద్దేశం సమర్థనీయమే. కానీ అభివృద్ధి చెందుతున్న దేశాల సామాజిక, ఆర్థిక వాస్త వాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంరక్షణ పేరు తో స్థానిక సమాజాలను దూరం చేయడం కాదు. వారిని భాగస్వాములను చేయడం ముఖ్యం. సముద్రాలను కాపాడే పోరాటం మత్స్యకారులతో కలిసి సాగాలి తప్ప, వారిపై సాగకూడదు. ఈ చర్చలో తరచూ వినిపించే మరో పదం బ్లూ ఎకానమీ. దీనిని చాలామంది సముద్ర ఆర్థిక వ్యవస్థగా మాత్రమే అర్థం చేసుకుంటారు. కానీ దీని పరిధి మరింత విస్తృతమైనది. సముద్ర రవాణా, ఓడరేవులు, మత్స్యరంగం, తీర పర్యాటకం, సముద్ర జీవసాంకేతిక రంగాలు, సముద్ర గర్భ ఖనిజాలు, సముద్ర ఆధారిత పునరుత్పాదక ఇంధనం, లోతట్టు సముద్ర పరిశోధనలాంటివి ఇందులో భాగమే. సంక్షి ప్తంగా చెప్పాలంటే భవిష్యత్తు ఆర్థికవృద్ధికి సముద్రాల ను కొత్త సరిహద్దులుగా మార్చే అభివృద్ధి నమూనానే బ్లూ ఎకానమీ. భారత్ ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేస్తోంది. సాగర్‌మాల, దీప్ ఓషన్ మిషన్ వంటి కార్యక్రమాలు అందు కు నిదర్శనం. ప్రత్యేక ఆర్థిక మండలంలో అపార మత్స్య సంపద ఉంది. సముద్రగర్భంలో విలువైన ఖనిజాలున్నా యి. సముద్ర ఆధారిత ఇంధన రంగంలో కొత్త అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం. ఆరోగ్యకరమైన సముద్రాలు లేకుండా బ్లూఎకానమీ కేవలం నినాదంగానే మిగులుతుంది. సముద్ర పర్యావరణ వ్యవస్థలు క్షీ ణిస్తే ఈ అవకాశాలన్నీ కాగితాలకే పరిమితమవుతాయి. అందుకే సముద్ర సంరక్షణ, ఆర్థికాభివృద్ధి

# గుంటూరు వార్త

# నాగులేరుకు జలకళ

### సాగర్ కుడికాలువ నుంచి నీటి విడుదలతో పట్టణవాసుల్లో హర్షంతాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం - భూగర్భ జలాలు పెరిగే అవకాశం

**కారంపూడి, సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారంపూడిలో దక్షిణ కాశీగా పేరొందిన నాగులేరు (గంగధారి మడుగు)కు సాగర్ కుడికాలువ నీటిని అధికారులు విడుదల చేయడంతో జలకళ సంతరించుకుంది. దీంతో పట్టణవాసులు, పరివాహక ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**అడుగంటిన భూగర్భ జలాలు**

వర్షాభావ పరిస్థితులు, మండుతున్న ఎండల కారణంగా నాగులేరు పూర్తిగా అడుగంటిపోయింది. పట్టణంలోని బోర్లు, బావుల్లో నీటి లభ్యత తగ్గిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు, ప్రజలు అవస్థలు పడ్డారు.

**ఎమ్మెల్యేల చొరవతో నీటి మళ్లింపు**

ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు జలవనరుల శాఖ అధికారులతో చర్చించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు సాగర్ కుడికాలువ నీటిని నాగులేరుకు మళ్లించారు.

**పరివాహక గ్రామాల ప్రజల్లో ఆనందం**

నాగులేరుకు నీరు చేరడంతో వేపకంపల్లి, పెద్దకొదమగుండ్ల, చిన్నకొదమగుండ్ల, గాదెవారిపల్లె, ఇనుపరాజుపల్లె, కాచవరం, దాచేపల్లి మండలంలోని తక్కెళ్లపాడు, అలుగురాజుపల్లె తదితర గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**తాగునీటి ఇబ్బందులు తీరే అవకాశం**

నాగులేరులో నీరు నిల్వ ఉండటంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. దీంతో తాగునీటి సమస్య కొంతమేర తీరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుడికాలువకు నీటి సరఫరా కొనసాగుతున్నంతకాలం నాగులేరుకు నీటి కొరత ఉండదని, ప్రజల దాహార్తి తీరుతుందని వారు పేర్కొన్నారు.

# నల్లకోటులో వచ్చి గురజాల కోర్టులో లొంగిపోయిన చెన్నారెడ్డి హత్యకేసు నిందితుడు మోర్తాల ఉమా

### పోలీసుల అదుపులో మరో నిందితుడు జక్కిరెడ్డి లచ్చిరెడ్డి..?

**రెంటచింతల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పోలీసులకు చిక్కకుండా నేరుగా న్యాయమూర్తి ఎదుట లొంగిపోవాలని భావించాడు.ఆ మేరకు లాయర్ దుస్తుల్లో ఉండి పోలీసులు కళ్లుగప్పి ఆర్డీవో కార్యాలయం నుంచి న్యాయస్థాన భవనాల ప్రాంగణంలోకి వెళ్లాడు.ద్విచక్రవాహనంపై వెనుకూర్చుని నల్ల గౌను వేసుకుని చేతిలో వివిధ రకాల కాగితాలు పట్టుకుని నల్ల అద్దాలు పెట్టుకుని నేరుగా ఏజేసీజె పి.అలేఖ్య ఎదుట హత్యకేసు నిందితుడు మోర్తాల ఉమ లొంగిపోయిన ఉదంతమిది.. వివరాల్లోకెళ్తే రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నవులూరి చెన్నారెడ్డి ఆగస్టు 6 రాత్రి స్కూటీపై స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో దారి కాచి కారుతో ఢీకొట్టించి కళ్ళల్లో కారం చల్లి గొంతు కోశారు. ఈ హత్య పల్నాట సంచలనం కలిగించింది. చెన్నారెడ్డి హత్యకు సంబంధించి ఇప్పటి వరకు 8 మందిని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరునిందితులు మామ,అల్లుడైన జక్కిరెడ్డి లచ్చిరెడ్డి, మోర్తాల ఉమమహేశ్వరరెడ్డిల కోసం గాలింపు జరుపుతున్న నేపథ్యంలో గురువారం గురజాకోర్టులో ఉమ లొంగిపోగా లచ్చిరెడ్డిని అక్కడే పోలీసులు అదుపులోకి తీసుకుని గురజాల స్టేషన్కు తరలించారు. దీంతో చెన్నారెడ్డి హత్యకేసులోని నిందితులంతా 9 మంది కటకటాలపాలు కాగా లచ్చిరెడ్డి ఒక్కరే అధికారికంగా మిగిలాడు..1988 మార్చిలో విజయవాడకు చెందిన దేవినేని మురళీ హత్యకేసులోని ప్రధాన నిందితుడు అప్పటి తూర్పు ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా ఇదే తరహాలో కోర్టుకు నల్లకోటుతో వచ్చి లొంగిపోయిన విషయం పాఠకులకు విదితమే.మేజిస్ట్రేట్ అలేఖ్య నిందితుడైన ఉమమహేశ్వరరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో సబ్ జైలుకు తరలించారు.

# మంగళగిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం

### బార్ అసోసియేషన్, న్యాయవాదులు హర్షం

**మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటుకు గురువారం జరిగిన ఏపీ క్యాబినెట్ ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకారం, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో జిల్లా కోర్టు ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటుకు ఏపీ క్యాబినెట్ ఆమోదించడం పట్ల మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జొన్నాదుల



లెనిన్ బాబు , బేతపూడి నాయుడమ్మ, న్యాయవాదులు దొడ్డక బ్రహ్మానందరావు, చిలకా శ్రీధర్ సూరబోయిన మురళి, దొడ్డక శ్రీనివాసరావు ఇంకా పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.మంగళగిరి ప్రాంత ప్రజలకు సంబంధించిన సుమారు 60 70 శాతం కేసులు దావాలు గుంటూరు జిల్లా కోర్టులలోని విచారణ జరుగుతున్నాయి. దీనితో ప్రజలు కక్షిదారులు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. దీనికి తోడు న్యాయవాదులు సైతం మంగళగిరి నుండి జిల్లా కోర్టులకు వెళ్లి ఈ ప్రాంత కేసులలో హాజరై తమ వాదనలు వినిపించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై దశాబ్దాలుగా అనేకమంది ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలం కాలేదు.

2024లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మంగళగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్, ప్రస్తుత మంగళగిరి బార్ అసోసియేషన్ ,అలాగే లీగల్ సెల్ న్యాయవాదులు ఆధ్వర్యంలో మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటు అవసరం విషయమై మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకురావడం ఆయన అంగీకరించటం చక చకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గురువారం సెక్రటేరియట్ లో జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం లో మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటు కు ఆమోదించడం జరిగింది.

**న్యాయవాదుల హర్షం.. సంబరాలు.**

మంగళగిరిలో జిల్లా కోర్టు ఏర్పాటుకు గురువారం ఏపీ క్యాబినెట్ ఆమోదించడం పట్ల మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జొన్నాదుల లెనిన్ బాబు బేతపూడి నాయడమ్మ సీనియర్ న్యాయవాది మాజీ ఏపీపీ దొడ్డక బ్రహ్మానందరావు, ఏజిపిఎస్‌సి ప్రసాద్ ఏపీపీ రెంటపల్లి రాజేష్ న్యాయవాదులు సూరబోయిన మురళి కట్టెపోగు కోటేశ్వరరావు చిలకా శ్రీధర్ ,గుజ్జర్ల పూడి జాన్ బాబు, కూరపాటి అంబేద్కర్ ప్రదీప్, శివన్నారాయణ, దాసరి సురేష్, దొడ్డక శ్రీనివాసరావు ఆనంద్, స్వరూపారాణి మహిళా న్యాయవాదులు ఇంకా పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 4, 5, 6 తేదీలలో గుంటూరులో తెలుగు కళా వైభవ కార్యక్రమాలు

**గుంటూరు విద్య సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** ఈ నెల 4, 5, 6 తేదీలలో గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సృజనాత్మక భాష సాంస్కృతిక శాఖ, కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో కాసుల పురుషోత్తమ కవి జయంతి మహోత్సవాలు తెలుగు కళా వైభవం పేరిట నిర్వహిస్తున్నట్లు కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ చైర్మన్ కళా రత్న, మిమిక్రీ సామ్రాట్ డాక్టర్ కాసుల కృష్ణ రాజు తెలిపారు. స్థానికంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. 4వ తేదీన ఉదయం 10 గంటలకు శృంగేరి శారదా పీఠం సంపత్ నగర్ వేదికగా చిన్నారుల గణపతి ప్రార్థనా నృత్యం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 5వ తేదీన బృందావన గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వేదికగా సాయంత్రం 5 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 6వ తేదీ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా కూచిపూడి, జానపద నృత్యాలు, సాంప్రదాయ వస్త్ర ధారణ పోటీలు తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులు, స్థానిక పార్లమెంట్ సభ్యులు , పలు విద్యాసంస్థల అధినేతలు తదితరులు హాజరు కానున్నట్లు కాసుల కృష్ణంరాజు వెల్లడించారు.

### ప్రతి డివిజన్‌కు మౌలిక వసతులు..

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం..

### ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం జరుగుతున్నాయి. గురువారం నియోజకవర్గ పరిధిలోని 18, 19, 20, 22, 25వ డివిజన్లలో సుమారు రూ.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, తాగునీటి సౌకర్యాలు, సచివాలయ భవన నిర్మాణం వంటి ప్రజలకు నిత్యావసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ పనులు దోహదపడనున్నాయి.

18వ డివిజన్ లో రూ.1.13 కోట్ల వ్యయంతో పల్నాడు బస్టాండ్ నుంచి పట్నం బజార్ మెయిన్ రోడ్ వరకు సీసీ డ్రెయిన్ నిర్మాణం, శ్రీనివాసరావుతోటలో కొత్త సచివాలయ భవనం నిర్మాణం, కంపౌండ్ వాల్, పాత భవనాల మరమ్మతులు, వడ్డెగూడెం ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.19వ డివిజన్ లో రూ.2.51 కోట్లతో నల్లచెరువు ప్రాంతంలోని పలు లైన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

20వ డివిజన్‌లో రూ.3.93 కోట్లతో సంపత్‌నగర్, నల్లచెరువు, కొబ్బరితోట ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు, వెట్‌మిక్స్ రోడ్లు, అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

22వ డివిజన్ లో రూ.2.55 కోట్లతో నైజాం బజార్, ఏటీఎం బజార్, 60 అడుగుల రోడ్డులో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.25వ డివిజన్‌లో రూ.2.83 కోట్లతో నరసరావుపేట రోడ్డులో డ్రెయిన్ నిర్మాణం, గెలాక్సీ బార్ రోడ్డులో డ్రెయినేజ్ పనులు, విశాలాక్షి కోల్డ్ స్టోరేజ్ వరకు సీసీ రోడ్డు, మురికిపేట ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350



నుంచి రూ.400 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి పైప్‌లైన్లు, స్ట్రీట్‌లైట్లు, పారిశుద్ధ్య సదుపాయాల కల్పనలో గణనీయమైన మార్పు తీసుకువచ్చామన్నారు. గతంలో సమస్యలతో ఇబ్బంది పడిన ప్రాంతాల్లో ఇప్పుడు మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.పల్నాడు బస్టాండ్ నుంచి పట్నంబజార్ వరకు, నల్లచెరువు, సంపత్‌నగర్, కొబ్బరితోట, శ్రీనివాసరావుతోట, మురికిపేట తదితర ప్రాంతాల్లో ఎన్నాళ్లగానో ప్రజలు ఎదురుచూస్తున్న పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని చెప్పారు. కొబ్బరితోట ప్రాంత ప్రజలు రోడ్లు, డ్రెయిన్ల కోసం పలుమార్లు వినతులు అందించారని, ఆ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం లభించబోతోందన్నారు.

ప్రజలకు అవసరమైన మంచినీటి సరఫరా, డ్రెయినేజ్ వ్యవస్థ, పారిశుద్ధం, స్ట్రీట్‌లైటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ఈ రోజు శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల అమలులో జాప్యం జరిగిన కొన్ని సందర్భాల్లో కాంట్రాక్టర్ల సమస్యలు, పెండింగ్ బిల్లులు వంటి కారణాలు ఉన్నప్పటికీ ఇప్పుడు వాటిని అధిగమించి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు.

ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశంతో పనులు చేపట్టడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులకు అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పిలిచి పూర్తి చేస్తామన్నారు.అక్టోబర్ నెల నుంచి కొత్త వృద్ధాప్య, వితంతు పెన్షన్ల పంపిణీ ప్రారంభం కానుందని, ఇప్పటికే తల్లికి వందనం, ఇళ్ల పట్టాల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి వారి ఇంటి వద్దకే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.2029 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఎన్నికల బరిలోకి వెళ్తామని గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఉల్లి గోపాల్ కృష్ణ,రాళ్ళ బండి రామరాజు, గాలం వెంకటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, చింతకాయల వెంకట సాయి, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎవరికి లేని పరీక్ష.. మాకెందుకు ఈ శిక్ష..!

### ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### విద్యా భవన్ ముట్టడికి యూటీఎఫ్ పిలుపు.ఎక్కడికక్కడ అరెస్టులు.

**మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

ఎవరికి లేని పరీక్ష... మాకెందుకు ఈ శిక్ష..! అంటూ ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని, ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జోక్యం చేసుకోవాలని యూటీఎఫ్ ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరింది. దీనిపై పాఠశాల విద్యాశాఖ నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందన రాకపోవడంతో నిరసనగా గురువారం మంగళగిరి రూరల్ పరిధిలోని ఆత్మకూరులో ఉన్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ విద్యా భవన్ ముట్టడికి యూటీఎఫ్ పిలుపునిచ్చింది.

ఉదయం 9 గంటల నుంచి ఆందోళన ప్రారంభమైంది. రాష్ట్రంలోని




వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యా భవన్ ముట్టడికి తరలివచ్చారు. విద్యా భవన్ వైపు వస్తున్న ఉపాధ్యాయులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేశారు. భారీగా ఉపాధ్యాయులు తరలిరావడంతో పలుచోట్ల పలు దఫాలుగా అరెస్టులు కొనసాగాయి. అరెస్టు చేసిన వారిని పోలీసు వాహనాలతో పాటు స్కూల్ బస్సుల్లో పెదకాకాని, మంగళగిరి, మంగళగిరి పట్టణ, మంగళగిరి రూరల్, తాడేపల్లి తదితర పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

ఒకవైపు పాఠశాలల్లో బోధన, మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలు, పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై మరో పరీక్ష భారాన్ని మోపడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నామని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.

ముఖ్యంగా సీనియర్ ఉపాధ్యాయులు, కుటుంబ బాధ్యతలు ఉన్న వారు మళ్లీ పరీక్షకు సిద్ధం కావాల్సి రావడం ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు హనుమంతరావు తదితరులు ధర్నాను ఉద్దేశించి




మాట్లాడారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమస్యపై చర్చించకుండా ఉపాధ్యాయులను అరెస్టు చేయడం సరికాదని వారు విమర్శించారు.

ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా విద్యారంగానికి సేవలందిస్తున్న ఉపాధ్యాయుల అనుభవాన్ని, అర్హతలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని నాయకులు కోరారు. ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని యూటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.

# వివాహేతర సంబంధం,ఆస్తి తగాదాలతో కిడ్నాప్,హత్య

### సుపారీ గ్యాంగ్‌తో సహా ఐదుగురు అరెస్ట్

**తెనాలి సెప్టెంబర్3(ప్రభాతవార్త):** వివాహేతర సంబంధం, ఆస్తి తగాదాల నేపథ్యంలో తెనాలి పట్టణం నందుల పేట కు చెందిన,నాగ మహేష్ (53)ను కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసును తెనాలి రూరల్



పోలీసులు ఛేదించారు. ప్రధాన సూత్రధారి పగడాల రాజేష్ (34)తో పాటు సుపారీ గ్యాంగ్‌కు చెందిన కొమరబత్తిని సందీప్ (30), బుస్సా సంజయ్ (22), కొప్పుల అపర్ణ బుజ్జి (31), దేవరకొండ మారుతి వర ప్రసాద్ మారుతి (21)లను అరెస్ట్ చేశారు.విజయవాడకు చెందిన పగడాల రాజేష్ తన అక్క, పిల్లలకు ఆస్తి దక్కాలనే ఉద్దేశంతో నాగ మహేష్‌ను హత్య చేసేందుకు ఓలేరు గ్రామానికి చెందిన కొమరబత్తిని సందీప్‌కు రూ.4 లక్షలు సుపారీ ఇచ్చినట్లు దర్యాప్తులో తేలింది. సందీప్ తన అనుచరులతో కలిసి తెనాలిలో పది రోజులపాటు రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.ఆగస్టు 29న టాటా నెక్సన్ కారులో నాగ మహేష్‌ను సోమసుందరపాలెం వద్ద కిడ్నాప్ చేసి, కారులోనే గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం మృతుడి వద్ద ఉన్న 32 గ్రాముల బంగారు గొలుసు, ఉంగరాన్ని అపహరించి ఓలేరు సమీపంలోని ఇసుక క్వారీలో మృతదేహాన్ని పాతిపెట్టారు. పోలీసుల దర్యాప్తుతో సెప్టెంబర్ 2న నిందితులను అరెస్ట్ చేసి, వారి సమాచారంతో సెప్టెంబర్ 3న మృతదేహాన్ని వెలికితీశారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాలతో తెనాలి డీఎస్పీ జనార్దన్ సూచనల మేరకు తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్, ఎస్సైలు ఆనంద్, ప్రసాద్ తదితరులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీతో కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. కేసులో కారు, బంగారు గొలుసు, ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## జియాలజీ- 4సి జెమ్ టెస్టింగ్‌ల్యాబ్ మధ్య ఎంఓయు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని 4సి జెమ్ టెస్టింట్ ల్యాబ్ అండ్ జిమలాజికల్ ఇనిస్టిట్యూట్ తో వర్సిటీలోని జియాలజీ విభాగం ఎంఓయు కుదుర్చుకుంది. ఈమేరకు వీసి ఆచార్య కె.గంగాధరరావు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, 4సి జెమ్ ల్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ షాబుద్దిన్‌లు ఎంఓయు పత్రాలపై సంతకాలు



చేశారు. ఈ సందర్భంగా జియాలజీ విభాగాధిపతి ఆచార్య పిజె.రత్నాకర్, షాబుద్దిన్‌లు మాట్లాడుతూ మాట్లాడుతూ జెమ్ టెస్టింట్ ల్యాబ్ అండ్ జిమలాజికల్ రంగంలో పరిశోధప, విద్య, శాస్త్రీయ అధ్యయనం, విద్యార్థులకు నైపుణ్యాలు పెంపు అంశాలలో సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. పీజీ కోర్సులు చదివే విద్యార్థులకు ఎంఓయు దోహదపడు తుందన్నారు. ముఖ్యంగా రంగురాళ్ళ ధృవీకరణపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. వర్సిటీ అధికారులు ఆమోదం అనంతరం నూతన కోర్సుల ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంలో నేచురల్ సైన్స్ డీన్ ఆచార్య వి.ఉమామహేశ్వం రావు, విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎస్.హరికృష్ణ, డాక్టర్ సిహెచ్. ఇశ్రాయేల్, పరిశోధకురాలు వాసియా సుల్తానా పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి సంబరాలు

**గుంటూరు విద్య సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** చిన్నారుల శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో భాష్యం విద్యా సంస్థలలో శ్రీకృష్ణాష్టమి సంబరాలు అంబరాన్నంటాయి. గురువారం ముందస్తు వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమాల్లో సంప్రదాయ నృత్యాలతో చిన్నారులు కనువిందు చేశారు. శ్రీకృష్ణుని




జన్మవృత్తాంతం అలాగే లీలలను కళ్లకు కట్టినట్లుగా చిన్నారులు ప్రదర్శించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కృష్ణ పాదాల ముగ్గులు పెట్టడం, ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు అలరించాయి. భాష్యం మెయిన్ క్యాంపస్ లిటిల్ ఛాంప్స్, ఆర్టీసీ కాలనీ, సాంబశివపేట, పట్టాభిపురం, నగరాలు, ఎస్వీఎన్ కాలనీ, ఎన్జీవో కాలనీ, భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, భాష్యం బ్లూమ్స్, టాడ్లర్స్, భాష్యం ఇతర బ్రాంచీలలో జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుండే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు మన పండుగలను, వాటి ప్రాముఖ్యతను ఇలా వేడుకల రూపంలో నిర్వహించడం ద్వారా వారిలో మన సంప్రదాయాలపై గౌరవ భావం పెరుగుతుందన్నారు. ఈ దిశగా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయులకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఆయా క్యాంపస్లలో జరిగిన కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, అక్టోబర్ 3,ప్రభాతవార్త :**మహిళలు క్రియాశీలక రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మహిళల నుండి వినతిపత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, ఉపాధి, వ్యాపారం, సేవా రంగాలతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని, అదే విధంగా రాజకీయాల్లోనూ మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడం ద్వారా ప్రజా సమస్యలపై మరింత అవగాహన పెంపొందించుకుని, సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు.మహిళల ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం రాజకీయ వ్యవస్థకు ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. మహిళలు ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొని నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు.మహిళా గ్రీవెన్స్ డే సందర్భంగా మహిళలు సమర్పించిన పలు అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



MN6final:MN6final 01/01/2001 10:40 Page 1



# దేవుడి సాక్షిగా వైకాపా నాయకులు క్షమాపణలు చెప్పాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్టను దిగజార్చిన వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, ఆ పార్టీ నాయకులు దేవుడి సాక్షిగా దేవాలయం వద్దకు క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. పెదకాకానిలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెదకాకాని శివాలయంలో గత కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటనలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకునే క్రమంలో అనేక మలుపులు తిరిగాయన్నారు. చెత్త సేకరణ చేసే వారి నుంచి చెత్త వేసే వరకు కొంతమంది మనుష్యులతో వెతికించడం జరిగిందన్నారు. శివాలయంలో జరిగిన బంగారు ఆభరణాల ఛోరీ వివాదాన్ని రాజకీయ లబ్దికోసం కొంత మంది వైకాపా నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. ఛోరీ గత 18వ తేదీన జరిగితే 14వ తేదీనే ఛోరీ జరిగినట్లు వైకాపా నేత అంబటి మురళీకృష్ణ అనడం చూస్తే పలు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఆభరణాలు చోరీ చేసిన వ్యక్తి తల్లితో అందరి కన్నా ముందుగా వైకాపా నేత అంబటి మురళీకృష్ణ మీడియా సమావేశం నిర్వహించడం అనేది ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం, పాలన, ధూళిపాళ్ళపై కోసం ఉంటే తీర్చుకోండి కానీ పవిత్రమైన దేవాలయం అంశాన్ని ఇలా దుర్భరమైన పరిస్థితికి తీసుకురావడం తగదన్నారు. పోలీసులు ప్రతిష్టాత్మకమైన దేవాలయం కావడంతో సున్నితంగా వ్యవహరించడం జరిగిందన్నారు. వైకాపా నేతలు కొంత మంది రాజకీయ లబ్ది పొందాలని చోరీ చేసిన నిందితుడు కనపడడం లేదని హైకోర్టులో పిటీషన్ వేయించిన వారు ఎవరని ప్రశ్నించారు. చోరీ జరిగిన తర్వాత ఇద్దరు నటులు మీడియా ముందుకు వచ్చి తమ నాటక ప్రదర్శన అత్యంత నాటకీయంగా వారి నటనను చూపారన్నారు. చోరీ చేసి చివరికి దొరికిన వ్యక్తికి వైకాపా వాళ్ళు ఎందుకు అండగా ఉన్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. వైకాపా నేతలు కావాలని ప్రముఖ దేవాలయమైన పెదకాకాని దేవాలయ ప్రతిష్టను దిగజార్చాలనే కుట్రతో ఇలాంటి పన్నాగాలు చేయడం దురదృష్టకరమన్నారు. అమ్మవారిని దేవాలయాన్ని రాజకీయంగా ఉపయోగించాలని ఎందుకు చూస్తున్నారు అంటూ నరేంద్ర విరుచుకుపడ్డారు. వైకాపా నేతలు శాంతి కళ్యాణం చేయించాలని చూడటం కాదు అమ్మవారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవాలయాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు తిరగబడి తరిమితరిమి కొడతారని హెచ్చరించారు. పోలీసులు తక్షణమే ఈ ఘటనపై ప్రత్యేకంగా విచారణ చేసి దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా కొంత మంది వైకాపా హయాంలో నియమించిన తాత్కాలిక ఉద్యోగులు ఉన్నారని, వారితో ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని చేయిస్తారో అర్థం కావడం లేదన్నారు. వైకాపా నేతలు శాంతి కళ్యాణం చేయించుకుంటారో లేకపోతే ఇంకా ఏమైనా చేసుకుంటారో తెలియదు ముందుగా దేవాలయం ముందుకు వచ్చి దేవుడి సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌ఎం వర్సిటీలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

## - 9 మంది ప్రొఫెసర్లకు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు - డాక్టర్ వీఎం మణికందన్ కు హెచ్‌పీ తివారీ పురస్కారం

**మంగళగిరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ముందస్తు టీచర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ యాజమాన్యం టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. మంచి ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించడమే కాకుండా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని, విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల త్యాగం ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కూడా అంతే కీలకమని అన్నారు. ఇలాంటి మహత్తరమైన రోజున అధ్యాపకులను ప్రోత్సహిస్తూ అవార్డులు అందించడం అభినందనీయమని పేర్కొంటూ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉప కులపతిగా పనిచేసిన ఆంధ్రా యూనివర్సిటీ ప్రస్తుత వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌ను ఈ వేదికపై సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**9 మంది ప్రొఫెసర్లకు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు**

టీచర్స్ డే సందర్భంగా బోధనా రంగంలో విశేషమైన సేవలందిస్తున్న 9 మంది ప్రొఫెసర్లకు 2026 సంవత్సరానికి గాను యూనివర్సిటీ అవుట్‌స్టాండింగ్ బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులకు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రామాంజనేయరెడ్డి, డాక్టర్ అనూజ్ దేశ్‌పాండే, డాక్టర్ మంజీష్ కుమార్, డాక్టర్ ఎలక్కియా, డాక్టర్ సిద్ధార్థ ఘోష్, డాక్టర్ దేబజ్యోతి కుందు, డాక్టర్ ఆయేషా పర్వీన్, డాక్టర్ సలేటి సుమలత ఎంపికయ్యారు.

అవార్డులు అందుకున్న ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేశారు.

**డాక్టర్ వీఎం మణికందకు హెచ్‌పీ తివారీ పురస్కారం**



బోధన, పరిశోధన రంగాల్లో విశేష కృషి చేస్తున్న కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వీఎం మణికందకు 2026 సంవత్సరానికి డాక్టర్ హెచ్‌పీ తివారీ పురస్కారం లభించింది. వీఎస్ రావు ఫౌండేషన్ తరఫున బిట్స్ పిలానీ గౌరవ సలహాదారు ఆచార్య వీఎస్ రావు ఈ పురస్కారాన్ని డాక్టర్ వీఎం మణికందకు ప్రదానం చేశారు.

**ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ప్రొఫెసర్లకు సత్కారం**

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరి, హెచ్‌ఆర్ డైరెక్టర్ సామల ఐజక్, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌కు ప్రతిష్ఠాత్మక ఐసీఏఆర్ అక్రిడిటేషన్

## -వ్యవసాయ విద్యలో నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట -విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం -వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ వ్యవసాయ విద్య, పరిశోధన రంగాల్లో మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. యూనివర్సిటీలో నిర్వహిస్తున్న బీ.ఎస్సీ,(హానర్స్) అగ్రికల్చర్ ప్రోగ్రామ్‌కు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్) నుంచి ఐదేళ్ళ కాల



వ్యవధికి అక్రిడిటేషన్ లభించింది. ఈ విషయాన్ని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఐసీఏఆర్ అక్రిడిటేషన్ విజ్ఞాన్స్ యూనివర్సిటీకి లభించిన గౌరవమే కాకుండా, వ్యవసాయ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన మరింత పెద్ద బాధ్యతను తమపై ఉంచిందన్నారు. ఐసీఏఆర్ నిర్దేశించిన నిబంధనలను, ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్య, శిక్షణ అందించేందుకు యూనివర్సిటీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ అక్రిడిటేషన్‌ను ఒక అవార్డుగా మాత్రమే భావించడం లేదన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై మనకున్న బాధ్యతకు గుర్తింపు. ఐసీఏఆర్ నిర్దేశించిన విద్యా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, తరగతి గది బోధనతో పాటు ప్రయోగాత్మక శిక్షణ, పరిశోధన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగంలోని తాజా మార్పులపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించడమే మా లక్ష్యమన్నారు. వ్యవసాయ విద్యలో నాణ్యతా ప్రమాణాలను కేవలం నిబంధనల స్థాయిలో కాకుండా, విద్యార్థుల విద్యాభ్యాసంలో ఆచరణాత్మకంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం, ప్రయోగాత్మక నైపుణ్యాలు, పరిశోధనా సామర్థ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఐసీఏఆర్ అక్రిడిటేషన్‌తో బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్ విద్యార్థులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని చెప్పారు. జాతీయస్థాయి వ్యవసాయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అభ్యసించే అవకాశం, ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వ్యవసాయం, ఉద్యానవనం, పంటల ఉత్పత్తి, అగ్రిటెక్, అగ్రిబిజినెస్ తదితర రంగాల్లో విద్యార్థుల కెరీర్‌కు ఈ అక్రిడిటేషన్ మరింత బలమైన పునాది వేస్తుందని తెలిపారు.భవిష్యత్ వ్యవసాయ రంగానికి నాయకత్వం వహించే నిపుణులుగా తీర్చిదిద్దడమే విజ్ఞాన్స్ యూనివర్సిటీ లక్ష్యమని పేర్కొన్నారు. ఐదేళ్ళ కాలవ్యవధికి లభించిన ఐసీఏఆర్ అక్రిడిటేషన్ విజ్ఞాన్స్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యలో సాధించిన ప్రగతికి గుర్తింపుగా నిలుస్తుందన్నారు. అదే సమయంలో భవిష్యత్‌లో మరింత ఉన్న తప్రమాణాలను సాధించేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా, సమాజానికి, రైతాంగానికి ఉపయోగపడే నైపుణ్యం కలిగిన వ్యవసాయ నిపుణులను తయారు చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ల రేడియేషన్‌తో అనారోగ్య సమస్యలు

## ప్రాతూరులో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇంటింటి అవగాహన

**తాడేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మన రోజువారీ జీవితంలో మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగకరమైనప్పటికీ, వాటి నుంచి వెలువడే రేడియోఫ్రీక్వెన్సీ తరంగాల వలన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని కెఎల్ యూనివర్శిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్



సూచించారు. తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో గురువారం యూనివర్శిటీ ఈసీఈ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజలకు సెల్ ఫోన్ రేడియేషన్ వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. జాగ్రత్తలు పాటిస్తూ మొబైల్ ఫోన్‌ను అవసరమైనంత మేరకే ఉపయోగించాలని, ఎక్కువసేపు మాట్లాడేటప్పుడు స్పీకర్ లేదా ఇయర్‌ఫోన్ ఉపయోగించడం, ఫోన్‌ను శరీరానికి దగ్గరగా ఎక్కువసేపు ఉంచకుండా చూడాలని ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఐ.గోవర్ధని తెలియచేశారు. సిగ్నల్ బలహీనంగా ఉన్నప్పుడు ఎక్కువసేపు కాల్స్ చేయకూడదని, నిద్రించే సమయంలో ఫోన్‌ను దిండు కింద లేదా శరీరానికి పక్కనే ఉంచకూడదని, బ్యాటరీ తక్కువగా ఉన్న సమయంలో ఫోన్ లో మాట్లాడకూడకపోవటం వంటి జాగ్రత్తలు పాటించాలని, మొబైల్ వినియోగంలో పరిమితి, దూరం పాటించటం, సమయ నియంత్రణ పాటించేలా తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలియపరిచారు. పెద్దలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు మొబైల్ వినియోగాన్ని కూడా అవసరమైన మేరకు పరిమితం చేయాలని, ముఖ్యంగా రాత్రివేళ మొబైల్ వినియోగాన్ని తగ్గించి, నిద్రకు ముందు ఫోన్‌కు విరామం ఇవ్వడం మంచిదని, ఎక్కువసేపు ఫోన్ వాడటం వలన కళ్ల అలసట, కళ్ల పొడిబారడం, చూపు అసౌకర్యం, తలనొప్పి, మెడ/భుజాల నొప్పి, నిద్రలో అంతరాయం, ముఖ్యంగా రాత్రివేళ స్క్రీన్ వినియోగం వల్ల ఏకాగ్రత తగ్గడం, మానసిక అలసట, ఎక్కువసేపు అధిక శబ్దంతో ఇయర్‌ఫోన్స్ ఉపయోగిస్తే వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఎక్కువసేపు తలను వంచి ఫోన్ చూడటం వల్ల మెడ, వెన్ను నొప్పులు రావచ్చునని అందువలన బాధ్యతాయుతంగా, పరిమితంగా ఉపయోగించడమే ఆరోగ్యకరమైన విధానమని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వెంకటకిషోర్ వివరించారు. కార్యక్రమానికి ఈవెంట్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కెఐ. పవన్ కుమార్, డీన్ సలహాదారులు డాక్టర్ హాబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

# పారదర్శకతే ప్రామాణికంగా గ్రామ సభలు

## -డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకతే ప్రామాణికంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు చెప్పారు.




మండల పరిధిలోని ఆలూరు, సీతారామపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత నెలలో పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. అయితే వారు గుర్తించిన జాబితాల్లో ఏవైనా అభ్యంతరాలుంటే గ్రామ సభల ద్వారా సరిచేసుకునేందుకు ఈ గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసి లకు సంబంధించిన వారిని ఇతర కేటగిరీలలో చూపించడం కానీ, ఇతర కేటగిరీలకు సంబంధించిన వారిని రిజర్వేషన్ కేటగిరీలలో చూపించడం జరిగి ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ సభలకు హాజరై తమ ఓటును సరిచూసుకోవాలని కోరారు. పంచాయితీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీలో భాగంగానే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ ఎఈ జానీ బాషా అధ్యక్షతన బ్రాహ్మణకోడూరు, డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరీముల్లా అధ్యక్షతన చిన ఇటికంపాడు, సడీపీఓ ఉమామహేశ్వరి అధ్యక్షతన చింతలపూడి, పంచాయితీరాజ్ ఎఈ డి.మదన్‌మోహన్ అధ్యక్షతన దండమూడి, మన్నవ, డిప్యూటీ తహశీల్దార్ ఆలేటి మాధవి అధ్యక్షతన గోళ్ళమూడిపాడు, ఎంఎస్‌జిఓ పి.శ్రీనివాసరావు అధ్యక్షతన కసుక్రు, ఉప్పరపాలెం, విఏఎస్ డాక్టర్ శైలజ అధ్యక్షతన చింతలపూడి, విఏఎస్ డాక్టర్ జి.జీవన అధ్యక్షతన నండూరు, మండల విద్యాశాఖాధికారి-1 దూపం రాజు అధ్యక్షతన మునిపల్లె, డిప్యూటీ తహశీల్దార్ పేరాల దుర్గారావు అధ్యక్షతన తాళ్ళపాలెం, గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. ఈ సభలకు ఆయా గ్రామాల ఓటర్లు పాల్గొని పలు సందేహాలను, సూచనలను చేశారు. ప్రజల సూచనలను. సందేహాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయా గ్రామ సభలకు అధ్యక్షత వహించిన అధికారులు చెప్పారు.

# పదిహేను మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు..

**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 15 మంది గురువులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైనట్లు వట్టిచెరుకూరు మండల విద్యాశాఖ అధికారి జి. సత్యనారాయణమూర్తి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ..వట్టిచెరుకూరు మండలానికి సంబంధించిన నలుగురు, ప్రత్తిపాడు మండలం నుండి ముగ్గురు, కాకుమాను మండలం నుంచి నలుగురు, పెదనందిపాడు మండలం నుండి నలుగురు గురువులు ఈ అవార్డులకు ఎంపికైనట్లు చెప్పారు. వట్టిచెరుకూరు మండలంలో ముట్లూరు, వట్టిచెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.శ్రీనివాసరావు (ఎస్ఎ, ఫిజికల్ సైన్స్), టి.శారద (ఎస్ఏ, తెలుగు), ఎంపీపీఎస్ ముట్లూరు బాబు జగ్జీవన్రాం కాలనీ, కొర్నె పాడు పిపిఎస్కు చెందిన బి. శివపార్వతి (ఎస్జిటీ), ఎస్. భాగ్యలక్ష్మి (ఎస్జిటి), ప్రత్తిపాడు మండలానికి సంబంధించి తుమ్మలపాలెం జడ్పీహెచ్ఎస్ కు చెందిన వేరంటి చిన్నముక్కంటి (ఎస్ఏ,ఫిజికల్ సైన్స్), గొట్టిపాడు ఎంపీపీఎస్, చినకొండ్రుపాడు ఎంపీపీఎస్ కు చెందిన ఎన్.అంకమ్మరావు (ఎస్జిటి), గుజ్జల చంద్రశేఖర్ రెడ్డి (ఎస్జిటి), కాకుమాను మండలం నుండి చినలింగాయపాలెం జడ్పీహెచ్ఎస్, కొమ్మూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలల నుండి వై.నళినికుమారి (ఎస్ఏ, హిందీ), కె.నరసింహారావు (ఎస్ఏ, లెక్కలు), ఎంపీపీఎస్ అంబేద్కర్ నగర్, ఎంపీపీఎస్ కాకుమాను పాఠశాలల నుండి పివిడి.మాధవి (ఎస్జిటి), జి. సంధ్యారాణి (ఎస్జిటి), పెదనందిపాడు మండలం నుండి గోగులమూడి జడ్పీహెచ్ఎస్ నుండి ఎం.మధుబాబు (ఎస్ఏ, ఇంగ్లీష్), గోగులమూడి ఎంపీపీఎస్, పెదనందిపాడు (కెపి)ఎంపీపీఎస్, అన్నపర్రు (ఆర్ ఆర్) ఎం వీ వీ ఎన్ పాఠశాలల నుండి జంపని అనిత (ఎస్జిటి), శుభ సుందరం (ఎస్జిటి), లావు ఉమాదేవి (ఎస్జిటి), మొత్తం 15 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైనట్లు తెలియజేశారు. 8 మంది ఉపాధ్యాయినీలు, ఏడుగురు ఉపాధ్యాయులు ఈ అవార్డులకు ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 5వ తేదీన గుంటూరులో జరిగే కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్,జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, డీఈవో, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు చేతులమీదుగా అవార్డులు అందుకోనున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలోని ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.






# అనుమతి లేని కల్వర్టులను తొలగించాలి

## మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అనధికార కల్వర్టులను తక్షణమే తొలగించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సంబంధిత వార్డు సిబ్బందిని ఆదేశించారు. గురువారం పట్టణంలోని 26వ వార్డు, గాజులపాలెంలో కమిషనర్ రమేష్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు అనధికార కల్వర్టుల వల్ల ఇబ్బదులు పడుతున్నట్లు కమిషనర్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన కమిషనర్ ఎక్కడైతే అనధికార కల్వర్టులు ప్రజలకు ఇబ్బంది కరంగా మారాయో వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా అనధికార నిర్మాణాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు తదితరులున్నారు.



# భక్తి శ్రద్ధల మధ్య వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

## మలినేని ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు




**గుంటూరు విద్య సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** జై గణేష జై జై గణేశా ఈరోజు ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి గుంటూరు జిల్లా గుంటూరు నగర పాత్రికేయుల సమావేశం బ్రాడీపేటలోని ఉత్సవ సమితి కార్యాలయంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మలినేని పెరుమాళ్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా మండపాలలో భక్తి పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మన సంప్రదాయాలు గౌరవిస్తూ గణేష్ నిమజ్జనం జరిగేటప్పుడు డీజేలు పెట్టి ఇతరులకు ఇబ్బంది లేకుండా ఒక క్రమశిక్షణతో భక్తి భావనతో ఈ పండుగ వాతావరణం ఉండాలని మరియు నగర అధ్యక్షులు రవిశంకర్ మాట్లాడుతూ వినాయక చవితి మండప నిర్వహణను పూర్తి పర్యావరణ రక్షణతో అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు జిల్లా ప్రచార కార్యదర్శి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ధూళిపాళ్ళపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## -జాతీయ బీసి ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు

**పొన్నూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని భ్రమరాంబ అమ్మవారి మంగళసూత్రం ఛోరీకి గురైన కేసులో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై ఆధారం లేని అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జాతీయ బీసి ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి చౌకబారు, ఆధారం లేని ఆరోపణలు చేయడం వైకాపాకు సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు వాస్తవాలను తెలుసుకోకుండా అవాకులు, చవాకులు పేలడం దుర్మార్గమైన చర్య అని చెప్పారు. ఇలాంటి పనికిమాలిన ఆలోచనలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ప్రభుత్వాధికారులు కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో వైసీపి నేతలు ధూళిపాళ్ళ ప్రతిష్టకు భంగం కలిగించే కుట్ర చేసి వ్యక్తిగత విమర్శలు చేయడం, మంగళసూత్రం మాయమైన కేసులో ఎమ్మెల్యే పాత్ర ఉందని వైకాపా నేత అంబటి మురళీకృష్ణ మాట్లాడడం అత్యంత దుర్మార్గమన్నారు. అమ్మవారి మంగళసూత్రం అర్చకుడు కొండవీటి రణధీర్ ఇంట్లో పడకగదిలో పరుపుకి రెండు మంచాలకు మధ్యలో మంగళసూత్రాన్ని కొనుగొని పోలీసులు కేసును చేధించారని నరసింహారావు గుర్తు చేశారు. ఒక పక్క పోలీసులు కేసు దర్యాప్తు జరుగుతున్న క్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళపై వైకాపా నాయకులు చౌకబారు ఆరోపణలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు.నిందలు వేసి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ గౌరవాన్ని తగ్గించాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని నరసింహారావు హెచ్చరించారు. ప్రకటన తెలిపినవారిలో కె.అంకమ్మరావు, మార్టూరి వీరరాఘవులు, అడ్డంకి రవీంద్రనాథ్ తదితరులున్నారు.

# కిట్స్ కళాశాలలో ఘనంగా ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని గురువారం ముందస్తు వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుని బాల్య లీలలను గుర్తుచేసేలా విద్యార్థులు వేషధారణలు ధరించి చేసిన నృత్యాలు మరియు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, సంప్రదాయ ఉట్టి కొట్టడం కూడా అత్యంత ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉట్టి కొట్టే పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకల్లో కళాశాల ఛైర్మన్ డాక్టర్ కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మన సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలియజేశారు. దీనితో మానసిక ఉల్లాసం లభిస్తుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె. హరిబాబు, వివిధ విభాగాధిపతిలు పాల్గొని విద్యార్థులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వివిధ విభాగాల హెచ్ఓడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సుమేధ హైస్కూల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** విబిబివీఖీళీ ఎన్ జి జి ఓ ఎస్ కాలనీలోనీ సుమేధ హైస్కూల్లో ముందస్తుగా శ్రీ కృష్ణ భగవానుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృష్టి, స్థితి కారుడైన శ్రీ కృష్ణ జన్మదినాన్ని శ్రీ కృష్ణాష్టమి లేదా గోకులాష్టమిగా జరుపుకుంటామన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్ధం శ్రీకృష్ణుడు అవతరించాడని దీనులను కాపాడటానికి, ఆర్తులను రక్షించడానికి అవతరించిన మహాపురుషుడు శ్రీ కృష్ణ భగవానుడని వివరించారు. బియ్యపు పిండితో చిన్న చిన్న పాద ముద్రలు వేసి బాలగోపాలుణ్ణి ఆహ్వానిస్తూ, మామిడి తోరణాలు, పూలమాలలు, తులసి మాల, ధూప దీప నైవేద్యాలతో, భక్తి శ్రద్ధలతో, విద్యార్థుల శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో ప్రంగణమంతా మరో గోకులంలా నయనానందం కలుగచేసింది. చివరిగా ఉట్టికొట్టడం జరిగినది. శ్రీ కృష్ణునికి ఇష్టమైన అటుకులు, కొబ్బరి తురుము, బెల్లంతో తయారుచేసిన ప్రసాదం అందరికి పంచారు. కార్యక్రమంలో హెచ్ఎం కే .రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జైన్ హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జైన్ హైస్కూల్లో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సందడితో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.డి. మున్నా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.డి. మున్నా మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయడం ఎంతో ముఖ్యమన్నారు. శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన ధర్మమార్గం, కర్తవ్యనిష్ఠ, మంచితనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి కనకదుర్గ ఇంకా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



4PLD 7fff.qxd:4PLD 7.qxd 01/01/2001 10:35 Page 1



## విద్యార్థులకు హెచ్ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



కారంపూడిస్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు గురువారం జరి గింది. రీడ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఐవి వ్యాప్తి, నివారణ పద్ధతులు , అపోహలు, హెచ్ఐవి పరీక్షలు, కౌన్సి లింగ్ మరియు ఐ సి టి సి సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగా హన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శేషురెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్ టి విజయలక్ష్మి,, రీడ్స్ మేనేజర్ కోమలి, అవుట్ రిచ్ వర్కర్ చెన్నమ్మ,, పీర్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా వార్త

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును గురువారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆయన తనయుడు యరపతినేని నిఖిల్‌లు అమరావతిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గురజాల నియోజకవర్గంలో చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులపై సీఎం చంద్రబాబుతో చర్చించారు.

## మానవత్వం చాటుకున్న ఆర్యవైశ్య సంఘం నేతలు



**కారంపూడి** పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో పనిచేస్తున్న వాచ్మెన్ కోటయ్య భార్య గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది. ఆర్యవైశ్య సంఘం నేతలు మానత్వాన్ని చాటుకున్నారు. గురువారం కోటయ్య భార్య వెంకట రావమ్మ రెండు కిడ్నీలు చెడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో ఆర్యవైశ్య సంఘ నేతలు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు సూరే. అంకారావు, చితిరాల. వెంకట కోటేశ్వరరావు, మ ద్దు. హనుమంతరావు, ఎస్ పి ఆర్ కృష్ణ, బదిరి శెట్టి. పూర్ణచంద్రరావు, ఆతుకూరి. గోపి, చలవాది. మాధవ్, ఊటుకూరి. రాము, శ్రీను, యువజన సంఘం నాయకులు సముద్రాల. పవన్ సాయి, చేవూరి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌లో నిల్వల తేడాలు

### డీలర్‌పై 6ఏ కేసు



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 03 ప్రభాత వార్త:**పల్నాడు జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,డీఎస్ఓ ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ పరిధిలోని రేషన్ షాప్ నెం.20ను అధికారులు గురువారం తనిఖీ చేశారు.మాచర్ల సీ.ఎస్.డీ.టీ షేక్ బాషా,వీఆర్వో ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో నిత్యావసర సరుకుల నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా రేషన్ షాప్‌లో బియ్యం 9.40 క్వింటాళ్లు, చక్కెర 53 ప్యాకెట్లు తక్కువగా ఉండగా,జొన్నలు 163 కిలోలు అధికంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.నిల్వలకు సంబంధించిన రికార్డులు,వాస్తవ నిల్వల మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు నిర్ధారించడంతో స దరు రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు.కేసుకు సంబంధించిన నివేదికను తదుపరి చర్యల నిమి త్తం జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు,నిల్వల్లో అవకతవకలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వైసీపీలోకి ముస్లిం మైనారిటీ నేతల చేరిక



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:**మాచర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ జబ్బర్, షేక్ ఉమర్ టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు నూతనంగా చేరిన నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు.మైనారిటీల సంక్షేమం,హక్కుల పరిరక్షణకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉపాధి అవకాశాలు



**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త ::** యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సూచించారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యం పోర్టల్ అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. విద్యాంస్థలు, నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవ వివరాలను నైపుణ్యం పోర్టల్ నందు నమోదు చేసుకుని స్కిల్ ట్రైనింగ్, జాబ్ మేళాలు, రిక్రూట్ మెంట్ డ్రైవ్ లతో పాటు వివిధ ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని అన్నారు. చదువుతో పాటు అవరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాన్నారు. ప్రతి విద్యార్థి నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు.

## ఆడ శిశువును వదిలి వెళ్ళిన వ్యక్తులు.. పోలీసుల విచారణ



**నరసరావుపేట క్రైమ్ , సెప్టెంబరు 3, ప్రభాతవార్త::** పట్టణంలోని వినుకొండ రోడ్ లోని శ్రీ కేర్ హాస్పిట ల్ లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శిశువుకు సంబంధించి పోలీసులు గురువారం విచారణ చేశారు. డీఎస్పీ ఎం హనుమంతరావు, ఎస్ఐ చల్లా కిషోర్లు హాస్పిటల్లో శిశువును పరిశీలించారు. హాస్పటల్ వెనక ఉన్న ఖాళీ ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 3,4 రోజు లు వయస్సు ఉన్న ఆడ శిశువుని వదిలిపెట్టి వెళ్లినట్లు రూరల్ ఎస్సై చల్లా కిషోర్ బాబు గురువారం తెలిపారు. ఆయన మాటాడుతూ పాప కేకలు విన్న శ్రీ కేర్ హాస్పిటల్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య రెడ్డి శిశువును చూడడం జరిగిందన్నారు. వెంటనే తీసుకొని శ్రీ కేర్ హాస్పిటల్ నందు డాక్టర్ కి అప్పజెప్పి పాపయొక్క ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసి ఐసీయూలో ఉంచడం జరిగిందన్నారు. పాప యొక్క ఆరోగ్యం ప్రస్తుతం బాగుందన్నారు.ఎవరైనా పాపని మిస్సింగ్ అయి ఉంటే సరైన ఆధారాలతో నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ కి రావలసిందిగా ఎస్సై చల్లా కిషోర్ సూచించారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### సీఐ ప్రభాకర్



**నరసరావుపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: :** గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ముందస్తు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని టు టౌన్ సీఐ సీహెచ్. ప్రభాకర్ రావు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సింగిల్ విండో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.గణేష్ మండపాల ఏర్పాటు, ఊరేగింపులు మరియు నిమజ్జనానికి సంబంధించిన అనుమతుల కోసం దఖాస్తు చేసుకోవాల్సి న వెబ్‌సైట్ గణేష్ ఉత్సవ్ ఆన్‌లైన్పోర్టల్ అనిపేర్కొన్నారు.అదేవిధంగా కమిటీకి చెందిన ఐదుగురు సభ్యుల ఆధార్ కార్డుల వివరాలు సిద్ధంగా ఉంచుకొని ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు మరియు నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ ప్రభాకర్ రావు తెలిపారు.

## ఈశ్వర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

### 198 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు.



**రొంపిచర్ల,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** :నరసరావుపేట మండలం లోని కేసానుపల్లి గ్రామంలో ఉన్న ఈశ్వర్ ఇంజినీ రింగ్ కళాశాలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏడు ప్రముఖ సంస్థలతో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. బీటెక్, డిప్లొమా, ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన 198 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సంస్థల హెచ్ఆర్ ప్రతినిధులు శ్యాం, రాజేష్, గోపి, రవి, విక్రమ్, వంశీ పాల్గొని సంస్థల విధివిధానాలు, ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ 2.50 లక్షల నుంచి రూ 3.50 లక్షల వరకు వేతనం లభిస్తుందని కళాశాల టీపీఓ డాక్టర్ షేక్ ముజీర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెలలో విధుల్లో చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ షేక్ మీరావాలి ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు, ఎంపిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని సెక్రటరీ, కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహిద్దీన్ తెలిపారు. ఈ ఏడాది వంద శాతం నియామకాలు సాధించే లక్ష్యంతో కృషి చేస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. కళాశాలపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీ పై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం




**నరసరావుపేట,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త ::**పల్నాడు జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీ మరియు సంకలనంపై జిల్లా కలెక్టర్ మరియు ప్రధాన జనగణన అధికారి అధ్యక్షతన గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఉన్నత స్థాయి సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 28 మండలాలు, 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలో పరిపాలనా సరిహద్దు పటాలను తుది ఖరారు చేయడం. ప్రతి రెవెన్యూ గ్రామం మరియు పట్టణ వార్డుల వారీగా ఖచ్చితమైన ప్రాథమిక జనాభా గణన సారాంశం మరియు మోలిక సదుపాయాల గణాంకాల సంకలనం. పార్ట్‌ఎ (గ్రామ పట్టణ డైరెక్టరీ) మరియు పార్ట్‌బి (ప్రాథమిక జనాభా సారాంశం) లలో 100 ఖచ్చితత్వం పాటించడం. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్య, వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖలతో పటిష్టమైన అంతర్ విభాగ సమన్వయం.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్ బుక్ అనేది ప్రాంతీయ ప్రణాళిక మరియు సామాజిక ఆర్థిక విధానాల అమలుకు అత్యంత కీలక మైన పత్రమని, ప్రతి తహశీల్దార్ మరియు మునిసిపల్ కమిషనర్ తమ పరిధిలోని సమాచారాన్ని వ్యక్తిగతంగా ధృవీకరించి, నిర్దేశించిన గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు.

## దార్శనికుడైన చంద్రబాబు,జగన్‌కు మధ్య తేడా అదే..!

### పోలవరం నీటి విడుదలపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి స్పందన



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టుపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన ప్రకటనలు, ప్రగల్భాలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి విమర్శించారు.అనుకున్న సమయానికి ముందుగానే పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసి ఉత్తరాంధ్రకు సాగు,త్రాగు,పరిశ్రమల అవసరాలకు నీటిని విడుదల చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థత మరోసారి నిరూపితమైందన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. గతంలో దాదాపు 72 శాతం పనులు పూర్తయిన పోలవరం ప్రాజెక్టులో వైసీపీ ఐదేళ్ల పాలనలో 10 శాతం పనులు కూడా పూర్తిచేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలోనే పోలవరం పనులను 89 శాతం మేరకు పూర్తి చేసి,ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.తూర్పుగోదావరి,కాకినాడ,డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ,అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల పచ్చని పొలాలకు గోదావరి జలాలు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ ఘనత సాధించడంలో దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కృషి అభినందనీయమన్నారు.రూ.4,192 కోట్లతో నిర్మించిన పోలవరం ఎడమ ప్రధాన కాలువ కేవలం సాగునీటిని అందించడమే కాకుండా దాదాపు 10 లక్షల మందికి తాగునీటి అవసరాలను తీర్చనుందని జూలకంటి తెలిపారు. పోలవరం వంటి బహుళార్థసాధక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.అభివృద్ధి, నిర్మాణాత్మక విధానాలకు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తుంటే,గత వైసీపీ పాలనలో విధ్వంసకర విధానాలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు.పోలవరం ఎడమ కాలువకు నీరు విడుదలైన నేపథ్యంలో ప్రజలు చంద్రబాబు దార్శనికతకు,జగన్ పాలనకు మధ్య ఉన్న తేడాను స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## గుండ్లకమ్మకు నీటి విడుదలపై అధికారులతో చర్చించిన చీఫ్‌విప్ జీ.వీ



**వినుకొండ,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** ఈనెల 7,8 తేదీలలో గుండ్లకమ్మకు త్రాగునీరు విడుదల చేయడం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్,సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక చీఫ్‌విప్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్,ఎన్ఎస్పి,మైనర్ ఇరిగేషన్ అధికారులతో తాగునీటి సమస్యపై సమీక్ష నిర్వహించారు. గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతం నూజెండ్ల,వినుకొండ మండలాల పరిధిలో గల రక్షిత మంచినీటి పథకాలు గుండ్లకమ్మ నదిలో నీళ్లు లేక నిలిచిపోయి ఆయా గ్రామాలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చీఫ్‌విప్ జీవి దృష్టికి తీసుకొచ్చారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా,ఎన్ఎస్పి ఎస్‌సితో జీ.వీ ఫోన్లో మాట్లాడారు. ఎన్ఎస్పి గుట్లపల్లి ఎస్కేప్ ఛానల్ వద్ద నుండి గుండ్లకమ్మ నదికి వెంటనే త్రాగునీరు విడుదల చేయాలని కోరారు. స్పందించిన అధికారులు ఈనెల 7,8 తేదీలలో త్రాగునీరు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ప్రజలు ఆందోళన చెందవద్దని చీఫ్‌విప్ జీవి తెలిపారు. నియోజకవర్గంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి ఇబ్బందులు నెలకొన్నాయని చెప్పగానే కృష్ణా బోర్డు రివర్ అధికా రులతో మాట్లాడి సాగర్ కుడికాలువకు తాగునీ రు విడుదల చేయించి చెరువులు నింపుతున్న ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆయన అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని చెరువులన్నీ సాగర్ జనాలతో నింపి త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎలినినో పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అతివృష్టి,అనావృష్టి ఉండే అవకాశాలు ఉన్నాయి కాబట్టి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని కోరారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్,ఎన్ఎస్పి,మైనర్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి విరాళం అందజేత



**యడ్లపాడు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** యడ్లపాడులోని పురాతన శ్రీ సీతారామాంజనేయస్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణానికి గ్రామవాసి ముత్తవరపు సుబ్బురామమూర్తి జ్ఞాపకార్థం ఆయన భార్య భారతి రూ.5,00,116 విరాళంగా అందజేశారు. గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు దాత నగదును అందజేశారు.ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని భారతి తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభి వృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి విజయ్ కుమార్ (బుజ్జి), నంబూరి శ్రీనివాసరావు, జరుగుల అంజేశ్వరరావు, చెన్నుపాటి శ్రీనివాస రావు, ముత్తవరపు కృష్ణమూర్తి, కృష్ణ, పోపూరి సోమయ్య, సాయి తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎరువులను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు


### నూజెండ్ల ఏవో ఆంజనేయులునాయక్



**నూజెండ్ల,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** మండలంలోని ముప్పరాజువారిపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అంజనేయులు నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు,బిల్ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువుల విక్రయదారులు రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరకు మాత్రమే ఎరువులను విక్రయించాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లు గుర్తించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతుకు ఎరువులు విక్రయించినప్పుడు తప్పనిసరిగా బిల్లు జారీ చేయాలన్నారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### చీఫ్‌విప్ జీ.వీ




**వినుకొండ,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** ప్రజలకు ఎలాంటి లోటులేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం గంగినేని కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో చీఫ్‌విప్ జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీవీ గారు మాట్లా డుతూ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తూ వారి పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు. వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించి విశేష ప్రతిభ కనబరిచిన పలువురు వైద్యులు,ఆరోగ్య సిబ్బందిని ఈ సందర్భంగా జీవీ పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. బాధ్యతాయుతంగా పనిచేసే వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజారంజక పాలనకు ప్రజలు బ్రహ్మారధం



**నూజెండ్ల,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** పేద,బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చింతల చెరువు గ్రామంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ గ్రామంలో ప్రతి ఇంటింటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, డ్రైన్లు,తాగునీటి ట్యాంకులు, పాఠశాలల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవం తంగా చేశామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమా రు 65 లక్షల మందికి ప్రతి నెలా ఇంటి వద్దే పెన్షన్లు అందిస్తున్నామని జీవీ తెలిపారు. గతంలో రూ.3 వేలుగా ఉన్న సాధారణ పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచామని, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు రెట్టింపు చేశామని చెప్పారు. ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తూ వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హత ఉండి ప్రస్తుతం పెన్షన్ అందని వారికి కూడా కొత్త పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. సంక్షేమంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సీఎం చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జీవీ అన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూసిన వెలిగొండ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లి కృష్ణా జలాలు అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం,ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అందేలా ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని జీ.వీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మెగా ఉచిత వైద్య శిబిరం



**వినుకొండ,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు మెగా వైద్య శిబిరాన్ని పట్టణంలోని శ్రీ దత్త హాస్పిటల్ సహకారంతో మున్సిపల్ కమీషనర్ శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. శ్రీ దత్త హాస్పిటల్ వైద్య బృందం దాదాపు 160 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రాథమిక రక్త పరీక్షలు చేశారు. తదుపరి చికిత్స,వైద్య నివేదికల పరిశీలన కొరకు స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీ దత్త హాస్పిటల్ నందు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న శ్రీ దత్త హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్,డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి పారిశుద్ధ్య కార్మికుల వైద్య నివేదికలను పరిశీలించి అవసరమైన వారికి వైద్య చికిత్స మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ నిత్యం సమాజ పరిశుభ్రత కోసం కష్టపడే పారిశుద్ధ్య కార్మికులు నిరంతర శారీరక శ్రమ,మానసికఒత్తిడి వలన నేటి కాలంలో ఎక్కువగా గుండె సంబంధిత సమస్యలు,శ్వాసకోశ రుగ్మతలు,రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల కార్మికులు తమ సొంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోజువారీ ఆహారంలో తాజా పండ్లు,పౌష్టికాహారం చేర్చుకోవడంతో పాటు నూనెలో వేయించిన ఆహార పదార్థాలు మాంసాహారం వంటివి తగ్గించాలన్నారు. అదే విధంగా ప్రతి ఆరు నెలలకొకసారి జనరల్ చెకప్‌లు చేయించుకోవాలని ఈసీజీ,యాంజియోగ్రామ్ వంటి పరీక్షలు దత్త హాస్పిటల్ తరఫున పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా చేయడానికి హాస్పిటల్ సహకరిస్తుందని తెలిపారు. శ్రీ దత్త హాస్పిటల్ నందు గుండె,కిడ్నీ లంగ్స్,న్యూరో ఇతర తీవ్ర అనారోగ్య సమస్యలకు సంబంధించిన ఆధునిక వైద్య సేవలన్నీ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్,న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్,శ్రీ దత్త హాస్పిటల్ వైద్య బృందం,శానిటరీ మేస్త్రీలు,శానిటరీ సెక్రెటరీలు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కెరిడ్జ్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి




**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్3 ప్రభాతవార్త ::** కెరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మికత, ఆనందం మరియు పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ పాత్రల్లో అలరించి, తమ నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం విద్యార్థుల్లో ఎనలేని ఉత్సాహాన్ని నింపి వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి ఎం. అన్నపూర్ణ శ్రీకృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధనలు, ధర్మ పరిరక్షణ మరియు నైతిక విలువల గురించి తెలియజేస్తూ, శ్రీకృష్ణుని ఆదర్శాలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించి సత్యం, ధర్మ మార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ ఎం. వెంకరమణ, పాఠశాల డైరెక్టర్ కొమటినేని నాసరయ్య, ప్రిన్సిపల్ జి. బర్నబాస్, చీఫ్ అకడమిక్ ఆఫీసర్ టి. విజయరాజు, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజీ, యాక్టివిటీస్ కోఆర్డినేటర్ పూడోట జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

MN 8 PAGE-BPTfffgf:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:39 Page 1



# బాపట్ల జిల్లా వార్త



## ప్రభుత్వ విద్యా సంస్థల సమస్యలు పరిష్కరించాలి : సి.వి.మోహన్‌రావు

**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి.మోహన్‌రావు డిమాండ్ చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఒకే ప్రాంగణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు కొనసాగు తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో తాత్సారం జరుగుతున్నదని చెప్పారు. విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారని తెలిపారు .ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. 2014లో రూ.4.60 కోట్లు నిధులు మంజూరు కాగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటే కేవలం గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే పూర్తి చేశారు.మొదటి అంతస్తు నిర్మాణ పనులు పూర్తికాలేదు.విద్యార్థుల సౌకర్యం కోసం 2022లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఎంపి నిధుల కింద కోటి రూపాయలు మంజూరైనందున పైకప్పు నిర్మాణం మాత్రమే పూర్తి చేసి మిగిలిన పనులు నిలిపివేశారు.అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినుల వసతి గృహ నిర్మాణం కోసం 2016లో రూ.60 లక్షల యుజిసి నిధులు విడుదలైతే ప్రారంభించిన నిర్మాణ పనులు మధ్యలోనే నిలుపుదల చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థల వద్దకు వెళ్ళేందుకు సిసి రహదారి,ఇరు వైపులా మురుగు కాల్వల నిర్మాణం కోసం రూ.40 లక్షల నిధులు మంజూరైనా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని సి.వి.మోహన్‌రావు వివరించారు.ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను నిలపకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంపై రేపల్లె శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రేపల్లె, సెప్టెంబరు 3,ప్రభాతవార్త:పట్టణంలో ఆర్‌డిఎస్‌ఎస్ పథకం కింద 33 కెవి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిఇఇ డి.శ్యామ్ సుధాకర్ బాబు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం రోడ్డులో ఇసుకపల్లి నుంచి రేపల్లె బస్ స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



## ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని గురువారం రేపల్లె పట్టణంలో జరిగిన రేపల్లె తాలూకా పరిధిలోని ఉద్యోగ,ఉపాధ్యాయుల ఉమ్మడి సమావేశం డిమాండ్ చేసింది.పెండింగ్‌లోని 5 డిఎలను విడుదల చేయాలని,సరెండర్ లీవుల




ప్రయోజనాన్ని చెల్లించాలని,నూతన పిఆర్‌సిని ప్రకటించాలని,ఐఆర్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను చెల్లించాలని జెఎసి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్‌లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నందిపాటి సురేంద్ర,ఎ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి,ఎయిడ్స్,టీబి నియంత్రణ పై అవగాహన

**తెనాలి సెప్టెంబర్ 3(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు,గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు దిశ వారి సహకారంతో,హేపెన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, గురువారం తెనాలి పట్టణంలోని సుల్తానాబాద్ నందు గల మార్తా ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు టిబి వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెచ్ఐవి ఎలా వస్తుంది, ఎలా వ్యాప్తి చెందుతుంది,హెచ్ఐవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఉండాలని, సమాజంలో కలిసి జీవించాలని వివరించారు. అంతేకాకుండా సుఖ వ్యాధుల గురించి హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్టి మందులు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా చెడు వ్యసనాలకు బానిసలు అవ్వటం గురించి డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి తెలియ పరచడమైనదని మరియు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు నివారణ గురించి ఏవైనా సందేహాలు సూచనలు తెలుసుకోవాలంటే 1097 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హేపెన్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె. విజయలక్ష్మి,ఎం.నాగేంద్ర మరియు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫొటోలతో కూడిన ఓటర్ లిస్ట్ విడుదల చేసిన మునిసిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త):** ప్రభుత్వ ఆదేశాలమేరకు, ఆంధ్రప్రదేశ్లోని మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల నియమాలు, 2001 ప్రకారం, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు అవసరమైన 52 వార్డుల ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను ఫారం 1 లో ది: 0309 శాఖాధిపతులు పాల్గొనిరి సదరు 52 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితాను రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము, తహసీల్దార్ కార్యాలయము మరియు పురపాలక సంఘ కార్యాలయములలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుట జరిగినదని. అదే విధంగా, కేంద్ర ఎన్నికల



2026 తేదీన పురపాలకసంఘ కార్యాలయమునందు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అందరు సంఘం వారిచే గుర్తించబడిన అన్ని రాజకీయ పార్టీలకు సదరు ఓటర్ల జాబితాను ఉచితముగా అందజేయడం జరిగిందని కమీషనర్ తెలిపారు.


## తెనాలి నాజర్ పేటలో వేలాడుతున్న విద్యుత్తు తీగలు
## పట్టించుకోని అధికారులు

**తెనాలి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త):** తెనాలి నాజర్ పేట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దగ్గర ఉన్న న్యాయవాదుల కార్యాలయం పైన ఎలక్ట్రికల్ సర్వీస్ వైర్ కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారింది.ఈ విషయంపై స్థానికులు, అక్కడ పని చేస్తున్న సిబ్బంది అనేకమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలా వైర్ వేలాడుతుండటంతో ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వైర్ వల్ల ఎవరికైనా ప్రమాదం జరిగితే అప్పుడు అధికారులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ వైర్ ను వెంటనే సరిచేయాలని అక్కడి సిబ్బంది, స్థానికులు కోరుతున్నారు.



## ఆర్డీవోకు న్యాయవాదుల వినతి పత్రం అందజేత

**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** న్యాయవాద వృత్తిదారులకు రక్షణ,భద్రత కల్పించేందుకు అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని గురువారం రేపల్లె న్యాయవాదులు పట్టణంలోని ఆర్డీవో



బి.శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు,వై.రాజేష్,పి.జాన్‌హనోక్,జి.విజయకుమారి,ఆళ్ళసూరిబాబు,కె.వీరరాఘవులు, జయప్రకాష్, ఎం.కృష్ణారామ్,ఎం.పవన్‌కుమార్,ఎస్‌వి.శివకుమారి, సిహెచ్.పూర్ణమాధురి, జి.మల్లేశ్వరి, ఎ.బుల్లెమ్మ,డి.సాంబశివరావు,కె.వి.గోపాలరావు,జి.ప్రశాంత్‌కుమార్,కె.రవికుమార్,పి.లీలాకుమారి,కె.సాంబశివరావు,వై.సాంబశివరావు,యు.కిషోర్,జి.వి.శివయ్య,డి.రమేష్‌రాంజీ,ఎ.నాంచారయ్య,కె.ప్రతాప్,కె.ఐజాక్,బి.గంగాధర్,బి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రేపు వైకాపా రైతు భరోసా పాదయాత్ర

**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె,చెరుకుపల్లి,నగరం, ,నిజాంపట్నం మండలాలను కరువు ప్రాంతంగా గుర్తించి రైతుల పెట్టుబడి,ఖర్చులను చెల్లించాలని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేస్తూ శుక్ర,శనివారాలలో రైతు భరోసా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ 4వ తేదీ ఉదయం 9.10 గంటలకు నిజాంపట్నం మండలంలోని అడవులదీవి ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తామని చెప్పారు. గరువుపాలెం,కూచినపూడి, బొర్రావారిపాలెం, కేసనవారిపాలెం, అచ్యుతపురం, పెదమట్లపూడి, చినమట్లపూడి,5వ తేదీ పెద్దగొల్లపాలెం, పరిశవారిపాలెం, శిరిపూడి, బలుసులపాలెం, మెట్టగౌడపాలెం, తుమ్మలపాలెం మీదుగా రాంబొట్ల వారిపాలెం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ఆయన వివరించారు.అనంతరం బాపట్ల జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్ళి వినతిపత్రం అందజేస్తామని పీటా నాగమోహన్‌కృష్ణ పేర్కొన్నారు.



## అశ్లీల ఓటీటీలు నిషేదించాలి : దర్శకుడు దిలీప్ రాజా

**తెనాలి, సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త):** పిల్లలపై ప్రభావం చూపుతున్న అశ్లీల ఓటీటీ లను నిషేదించాలని మా ఏపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ( మా ఏపి) ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తల్లి న్తత్రడులు చూడకుండ కొందరు యువకులు తలుపులు వేసుకుని అధిక శ్నాత మైనర్లు అస్లీలశృంగారాన్ని చూడటం దురదృష్ట కరమన్నారు.తమ బిడ్డలపై కన్ను వేయకపోతే భవిషత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాలని ఆయన చెప్పారు.మాఏపి చేసిన పలు అభ్యర్ధనల మేరకు 23 శృంగార ఓటీటీలను,29 వెబ్ సైట్లను,87 సోషక్ మీడియా ఖాతాలను కేంద్ర ప్రభ్నుత్వ నిషేదించినదని ఆయన పేర్కొన్నారు. ఇంకా కొన్ని ఓటీటీల్లో నూడ్ న్కటెంట్ లు అర్ధరాత్రివేళల్లో ప్రసారాలు అవుతున్నాయని దిలీప్ రాజా తెలిపారు. కాగా ఓటీటీ ప్రసారాలను సెన్సార్ చేయకున్డా ప్రసారం చేయ్నడ సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం పద్ధతి కాదనీ ఆయనా అభిప్రాయం వ్యక్తం చేశారు.16 సంవత్సరాల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడానికి క్షేత్ర స్థాయిలో తగిన నిర్ణయాలను తీసుకుని కేంద్రం అమలు చేయవలసిందిగా దిలీప్ రాజా కేంద్రప్రభుత్వానికి మనవి చేశారు.ఈ సమావ్నేశలో నటుడు సముద్రాల శ్రీధర్ శర్మ పాల్గొన్నారు .



## రేషన్‌కార్డుదారులు డీలర్లకు సహకరించాలి : తహాశీల్దార్ సిద్ధార్ధ



**కొల్లిపర, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రేషన్‌కార్డుదారులు డీలర్లకు సహకరించాలని తహాశీల్ధార్ సిద్ధార్ధ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో రేషన్‌షాపులను ఆయన తనిఖీ చేసి డీలర్లకు తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో డీలర్లు కార్డుదారుల నుండి పిర్యాదులు రాకుండా చూచుకోవాలన్నారు.రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే సంభందిత రేషన్ డీలరుపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బియ్యం. .పంచదార వవంటి నిత్యవసర సరుకులను రేషన్ కార్డుదారులు డీలర్ల వద్దనే తీసుకోవాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

### - జేఏసి యూనియన్ తెనాలి డివిజెన్ కార్యదర్శి సతీష్

**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను యుద్ధప్రాదిపదికన విడుదల చేయాలని జేఏసి యూనియన్ తెనాలి డివిజెన్ కార్యదర్శి సతీష్ అన్నారు .గురువారం మండల కేంద్రం కొల్లిపరలో దుగ్గిరాల యూనిట్ ఏపి జేఏసి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జేఏసి యూనియన్ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సతీష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు.సమావేశంలో జేఏసి యూనియన్ మహిళా కార్యదర్శి మాధవి,కోశాధికారి రాంబాబు,సహాయకార్యదర్శి ఉమామహేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా
## 4 గురు ఎంపిక






**కొల్లిపర,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రకటించిన ఉపాధ్యాయులలో కొల్లిపర మండలానికి చెందిన నలుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు గుదిబండివారిపాలెంలో పాఠశాలలో పనిచేస్తున్న తవ్వా శ్రీలత,మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వెంకాయమ్మ,ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న షబానా తబుస్సమ్,శిరిపురంలో పనిచేస్తున్న మరియదాసు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయినట్లు ఎంఈవో ఝాన్సిలత తెలియజేసారు.


## మున్సిపల్ ఓటర్ల జాబితా సిద్ధం
### కమిషనర్ సాంబశివరావు



**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని 36 వార్డులకు సంబంధించి ఓటర్ల జాబితాను సిద్ధం చేశామని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కార్యాలయాలతో పాటు మున్సిపల్,తహశీల్దార్,రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద ప్రజల పరిశీలన కోసం ఫొటో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచామని వెల్లడించారు.ఎలాంటి అభ్యంతరాలు, సవరణలు,మార్పులు ఉంటే ఆధారాలతో లిఖితపూర్వకంగా పురపాలక సంఘ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**రేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములను రీ సర్వే చేసి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి తెలిపారు.గురువారం రేపల్లె మండలంలోని నల్లూరు గ్రామంలో రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పుస్తకాల వలన రైతుల




భూములకు భద్రత ఏర్పడిందని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో రేపల్లె మండల తహాశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త అనగాని శివప్రసాద్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు,రొట్టెల పంపిణీ

భట్టి ప్రోలు (రేపల్లె), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:భట్టి ప్రోలు ప్రాధమిక వైద్యశాలలోని రోగులకు గురువారం వాసవి క్లబ్,వాసవి క్లబ్ కుబేర వనిత ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు,స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ కె.సి.గుప్తా జయంతి సందర్భంగా పండ్లు,రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల నాగభూషణం,చెన్నా వెంకటేశ్వరరావు, ఎం. జగదీష్,పెనుకొండ నాగరాజ కుమారి, ఎస్.పద్మావతి,ఎస్.మాధురి దేవి,తూనుగుంట్ల శ్రీధర్,బి.రామ ప్రసాద్,శనగపల్లి శ్రీనివాసప్రసాద్ గుప్తా,బొలిశెట్టి శ్రీనివాసరావు,షంషుద్ధీన్,వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిల్వర్ స్టార్ దాతలకు సత్కారం

**భట్టి ప్రోలు (రేపల్లె), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భట్టి ప్రోలులోని సాయిబాబా దేవాలయం ఆవరణలో గురువారం వాసవి క్లబ్ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగభూషణం,వాసవి క్లబ్ కుబేర వనిత




అధ్యక్షురాలు పెనుగొండ నాగరాజకుమారిల ఆధ్వర్యంలో విలేజ్ గేమ్స్ నిర్వహించారు.సిల్వర్ స్టార్ కె.సి.జి.ఎఫ్ దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె రాంప్రసాద్,చందలూరి రామకోటేశ్వరరావు,చెన్న ఉమామహేశ్వరరావు,మద్దుల వెంకటేశ్వరరావు, సిరం పద్మావతి,సిరం మాధురి,ఆలపాటి ఉషారాణి,తూనుగుంట్ల హారిక,మానేపల్లి శశికళ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

**వేమూరు సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే వేగవంతం చేయాలని తహశీల్దార్ పి.పార్వతి తెలియజేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో సచివాలయ సర్వేర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే నిర్వహిస్తున్న గ్రామాల్లో భూ యజమానుల నుంచి వారి భూములకు సంబంధించిన భూహక్కు పత్రాలు, తగు ఆధారాలు స్వీకరించి రైతులు సమక్షంలోనే సర్వే నిర్వహించాలని తెలియజేశారు. సర్వే పూర్తయిన భూములను ఎప్పటికప్పుడ ఆన్లైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.

## ఎస్‌సి,ఎస్టీ,బిసి ఓటర్ల క్షేత్ర పరిశీలన

**నిజాంపట్నం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ పంచాయితీలలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఓటర్ల జాబితాను ఎంపిడిఓ నాగలక్ష్మి క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని కూచినపూడి, ముత్తుపల్లి, పల్లపట్ల,



ఆముదాలపల్లి, గరువుపాలెం, బొర్రావారిపాలెం, నిజాంపట్నం తదితర గ్రామాలలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీలలో ఓటర్లను కలిసి వివరాలు సేకరించారు. ఓటర్ల జాబితాతో సరిపోల్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శివకుమార్, ఆయా పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.




# ట్రంప్‌కు మరో షాక్!

### జన్మతః పౌరసత్వం రద్దు ఉత్తర్వులను నిలిపివేసిన ఫెడరల్ కోర్టు

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** అమెరికా గడ్డపై అడుగుపెట్టి బిడ్డకు జన్మనిస్తే చాలు.. ఆ బిడ్డకు ఆటోమేటిక్‌గా అమెరికన్ పౌరసత్వం వచ్చేస్తుంది! వచ్చేదే ఈ నిబంధనపై విరుచుకుపడే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆ దేశ న్యాయస్థానం మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త ఉత్తర్వుల అమలును ఫెడరల్ కోర్టు గురువారం నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇప్పటికే ఒకసారి ఈ ప్రయత్నాన్ని తిరస్కరించినా, వెనక్కి తగ్గకుండా ట్రంప్ మరో రూపంలో తీసుకొచ్చిన ఉత్తర్వులకు మేరీల్యాండ్ ఫెడరల్ జడ్జి డెబోరా బోర్డ్‌మన్ బ్రేకులు వేశారు. అమెరికా పౌరులు లేదా గ్రీన్‌కార్డు హోల్డర్లు కాని విదేశీయులకు పుట్టే పిల్లలకు పౌరసత్వాన్ని ట్రంప్ గతంలోనే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇచ్చారు. అయితే జూన్ 30న అమెరికా సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వును తీవ్రంగా తప్పుపట్టింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణలో ఉన్న పౌరసత్వ నిబంధనలకు ఇది పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. అమెరికా భూభాగంలో జన్మించిన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా పౌరసత్వం లభిస్తుందని తేల్చిచెప్పడంతో ట్రంప్ తొలి ప్రయత్నం దారుణంగా విఫలమైంది.

**మళ్లీ పంతానికి పోయిన ట్రంప్.. 'బర్త్ టూరిజం'పై గురి**

సుప్రీంకోర్టు షాక్ ఇచ్చినప్పటికీ ట్రంప్ తన పంతాన్ని వీడలేదు. కొందరు మహిళలు కేవలం తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం దక్కాలనే ఉద్దేశంతోనే ప్రసవ సమయానికి వీసాలపై ఇక్కడికి వస్తున్నారని, దీనినే 'బర్త్ టూరిజం' అంటారని వాదిస్తూ గత నెల 6న మరో కొత్త ఆదేశంపై సంతకం చేశారు. విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, మోసపూరిత మార్గాల్లో లేదా వ్యాపారాల ద్వారా పౌరసత్వం పొందాలని చూసేవారి పిల్లలు, అలాగే 'శత్రు దేశాల పౌరులుగా' వర్గీకరించిన వారి పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరించేలా అందులో కఠిన నిబంధనలు చేర్చారు.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన హక్కుల సంఘాలు**

ట్రంప్ కొత్త ఆర్డర్ వెలువడగానే వలసదారుల హక్కుల కోసం పోరాడే 'కాసా' (సిఎఎస్ఎ), 'అసైలమ్ సీకర్ అడ్వకేసీ ప్రాజెక్ట్' వంటి సంస్థలు తక్షణమే కోర్టు తలుపులు తట్టాయి. పౌరసత్వ హక్కు కోల్పోయే ప్రమాదంలో పడిన చిన్నారుల తరఫున క్లాస్-యాక్షన్ పిటిషన్ దాఖలు చేశాయి'. ట్రంప్ తీసుకొచ్చిన ఈ 'న భూతో న భవిష్యత్' తరహా ఆదేశాలను తక్షణమే నిలిపివేసి, పిల్లల హక్కులను కాపాడాలని జడ్జి డెబోరా బోర్డ్‌మన్‌ను కోరాయి. బాధితుల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, ట్రంప్ సర్కార్ నిర్ణయంపై స్టే విధిస్తూ ప్రాథమిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేశారు.

## డ్రైవింగ్ లైసెన్స్ జారీలో కొత్త మార్పులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** డ్రైవింగ్ చేసే వారికి కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి లైసెన్స్‌పై పాయింట్లు తగ్గించే విధానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. నిబంధనలు పదేపదే ఉల్లంఘిస్తే లైసెన్స్ సస్పెండ్ లేదా రద్దు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో సురక్షితంగా వాహనం నడిపే వారికి గుడ్ పాయింట్లు ఇచ్చి ప్రోత్సాహకాలు అందించనున్నారు. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం 26వ సియామ్ వార్షిక సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. ప్రతిపాదిత విధానంలో ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనకు డ్రైవింగ్ లైసెన్స్‌పై పాయింట్లు తగ్గుతాయని చెప్పారు. నిర్ణయించిన పరిమితి దాటితే లైసెన్స్‌ను ముందుగా సస్పెండ్ చేసి, ఆ తర్వాత రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మంచి పాయింట్లు సాధించే డ్రైవర్లకు బీమా సంస్థల నుంచి ప్రత్యేక ప్రయోజనాలు కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు గడ్కరీ చెప్పారు. వాహన రిజిస్ట్రేషన్ కూడా ఇదే తరహా పాయింట్ల విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాల పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో బస్సు ప్రమాదాల్లో 3,855 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 81,780 మంది మరణించారని చెప్పారు. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల 14,466 మరణాలు నమోదయ్యాయని, హిట్ అండ్ రన్ ఘటనల్లో 34,030 మంది చనిపోయారని వివరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో ఫోన్ వాడటం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.

# భారత్, బెల్జియం వాణిజ్యం ఐదేళ్లలో రెట్టింపు

### - ఢిల్లీలో ప్రధాని మోడీతో బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ భేటీ - భాగస్వామ్యం బలోపేతానికి అధినేతల అంగీకారం - రక్షణ, వాణిజ్యంలో ద్వైపాక్షిక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ గురువారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన ద్వైపాక్షి క చర్చల సందర్భంగా తమ దేశాల మధ్య ఉన్న సమగ్ర సంబంధాలను సమీక్షి ంచారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సెమీకండక్టర్లు, ఫిన్‌టెక్, కీలక ఖనిజాలు, ప్రజల మధ్య సంబంధాలు, విద్యాపరిశోధన సహకారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇద్దరు నేతలు చర్చలు జరిపారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, భారత్- బెల్జియం మధ్య ఉన్న సన్నిహిత, బహుముఖ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఇరుదేశాల ప్రధానమంత్రుల సమక్షంలో రక్షణ, పునరుత్పాదక ఇంధనం, నేరాల నియంత్రణ, దౌత్యపరమైన శిక్షణ వంటి రంగాలలో రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాలు కుదిరాయి. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షి క వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతో పాటు, ఒక వ్యాపార వేదిక, పెట్టుబడుల వేదిక, కాన్సులర్ చర్చల యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధాని ముఖ్య కార్యదర్శి పికె మిశ్రా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) సిబి జార్జ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, గత త్రైమాసికంలో భారత్ 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని తెలిపారు. ప్రస్తుత సవాళ్లతో కూడిన ప్రపంచంలో ఈ పురోగతి ప్రపంచ దేశాలకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని, నూతన అవకాశాలను సృష్టిస్తోందని మోడీ పేర్కొన్నారు. భారత్- బెల్జియం ద్వైపాక్షి క సహకారం సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా రక్షణ వంటి కీలక రంగాలకూ విస్తరించిందని మోడీ అన్నారు. ఆధునిక రక్షణ పరికరాల తయారీలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని, జొరావర్ ట్యాంక్ వంటి వ్యవస్థల విషయంలోనూ సహకారం కొనసాగుతోందని తెలిపారు. ప్రపంచం ప్రస్తుతం తీవ్ర పరిణామాలు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని, ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అనిశ్చితి ప్రభావం చూపుతోందన్నారు. ఇలాంటి సవాళ్ల మధ్యనూ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. భారత్, బెల్జియం దేశాలు సంభాషణ, దౌత్యంపై విశ్వాసం



ఉంచుతున్నాయని ప్రధాని చెప్పారు. ఉక్రెయిన్ అయినా, పశ్చిమాసియా అయినా, అక్కడ కొనసాగుతున్న ఘర్షణలకు వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు, విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థలు భారత్, బెల్జియం ఉమ్మడి ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో బెల్జియంకు ఉన్న సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి సామర్థ్యాలు పరస్పరపూరకంగా

# మెరుగైన టారిఫ్ రేటు ఇస్తేనే బిటిఏ

### వివరాలు వెల్లడిస్తాం: కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా పోటీ దేశాలకు అందిస్తున్న టారిఫ్ రేట్ల కంటే భారతీయ వస్తువులకు మెరుగైన సుంక రాయితీలు కల్పించిన తర్వాతే అమెరికాతో కుదుర్చుకోనున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం వివరాలను వెల్లడిస్తామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ గురువారం తెలిపారు. భారత్ ఇప్పటికే తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) అమలు చేస్తోందని గోయల్ చెప్పారు. ఈ ఒప్పందాల పరిధిలో ఉన్న దేశాల సంయుక్త స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) సుమారు 60 ట్రిలియన్ డాలర్లుగా ఉందని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో దాదాపు మూడింట రెండొంతుల భాగానికి భారత్‌కు ప్రాధాన్య మార్కెట్ లభిస్తోందన్నారు. కెనడా, మెక్సికో, చిలీ, మెర్కోసూర్, ఎస్ఏసీయూ, జీసీసీ, ఇజ్రాయెల్ తదితర దేశాలు, వాణిజ్య కూటములతో భారత్ త్వరలో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తోందని గోయల్ వెల్లడించారు. అలాగే ఆసియాన్, దక్షిణ కొరియా, జపాన్‌తో ఇప్పటికే ఉన్న వాణిజ్య ఒప్పందాలను సమీక్షించే ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ప్రపంచ వాణిజ్యంలో సుమారు 75 శాతం భాగానికి పోటీ దేశాల కంటే తక్కువ టారిఫ్ రేట్లతో భారత్‌కు మార్కెట్ ప్రాప్యత లభించే అవకాశం ఉందని వివరించారు. ఇప్పటికే బ్రిటన్, మారిషస్, ఒమన్, యూఏఈ, ఆస్ట్రేలియాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలను అమలు చేస్తోంది.

న్యూజిలాండ్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందం త్వరలో అమల్లోకి వస్తుంది. ఆ తర్వాత 27 దేశాల యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏ కూడా అమల్లోకి వస్తుంది. అమెరికా మన పోటీ దేశాలతో పోలిస్తే భారతీయ వస్తువులకు ప్రాధాన్య టారిఫ్ రేటును అందించగలిగిన వెంటనే బీటీఏను ఖరారు చేసి తుది వివరాలను ప్రకటిస్తాం" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఎఫ్‌టీఏలపై వర్క్‌షాప్‌లో గోయల్ తెలిపారు. అమెరికా టారిఫ్‌లతో మళ్లీ చర్చలుభారత్, అమెరికా గత ఫిబ్రవరిలో వాణిజ్య ఒప్పందం తొలి దశకు సంబంధించిన చట్రాన్ని ఖరారు చేసినట్లు ప్రకటించాయి. అయితే అమెరికా టారిఫ్‌లలో మార్పులు రావడంతో ఇరు దేశాల మధ్య చర్చలు మళ్లీ కొనసాగుతున్నాయి. జూలై 24 నుంచి భారత్ సహా పలు దేశాలపై అమెరికా అదనంగా 10 శాతం టారిఫ్‌ను విధించింది.

దీంతో భారత్‌అమెరికా వాణిజ్య చర్చల్లో టారిఫ్ రేట్లు కీలక అంశంగా మారాయి. జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం కోసం సెప్టెంబర్ చివర్లో గోయల్ అమెరికాలోని మిల్వాకీ నగరాన్ని సందర్శించే అవకాశం ఉంది. అక్కడ అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో భారత్‌అమెరికా వాణిజ్య చర్చలు ప్రధాన అంశాల్లో ఒకటిగా ఉండే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు జరిగే జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. 2026లో జీ20 అధ్యక్ష బాధ్యతలను అమెరికా నిర్వహిస్తోంది. పోటీ దేశాల కంటే టారిఫ్ ప్రయోజనం అవసరంఅమెరికా మార్కెట్‌లో భారత్ శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, కంబోడియా, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలతో పోటీపడుతోందని గోయల్ తెలిపారు. ఈ దేశాలతో పోలిస్తే భారతీయ వస్తువులకు టారిఫ్ ప్రయోజనం లభిస్తే అమెరికా మార్కెట్‌లో అవి మరింత పోటీ సామర్థ్యాన్ని సాధిస్తాయని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ అమెరికాకు సుమారు 87 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది.



## న్యాయవిద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం నల్సార్ వర్సిటీదే!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** లా విద్యార్థులపై చర్యలు తీసుకునే చట్టబద్ధమైన అధికారం బీసీఐ (బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వారు విద్యార్థులు అని, వారంతా సంబంధిత యూనివర్సిటీలు, విద్యా సంస్థల పరిధిలోని వస్తారని వెల్లడించింది. ఇటీవల నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల అంశంలో చెలరేగిన వివాదంపై విచారణ సందర్భంగా కోర్టు తాజా సూచనలు చేసింది. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీలో 2026 లా గ్రాడ్యుయేట్ విద్యార్థుల స్నాతకోత్సవం జరగాల్సి ఉంది. దీనికి సీజేఐ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. అయితే, ఆయనను చీఫ్ గెస్టుగా రావడాన్ని విద్యార్థులు వ్యతిరేకించారు. దీంతో కార్యక్రమం రద్దైంది. ఆ తర్వాత బెంగళూరు లా విద్యార్థులు కూడా ఇలాగే చేశారు. అయితే, నల్సార్ విద్యార్థుల వైఖరిపై బీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విద్యార్థుల్ని ఎన్‌రోల్ చేయకూడదని లాయర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విద్యార్థులు, న్యాయ కోవిదుల నుంచి వ్యతిరేకత రావడంతో వెంటనే ఆ నిర్ణయాన్ని బీసీఐ వెనక్కు తీసుకుంది. అయితే, సీజేఐ రాకను అడ్డుకున్న లా విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి మోహన ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. విద్యార్థులపై చర్యలు తీసుకునే చట్టబద్ధమైన హక్కు బీసీఐకి లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్స్‌కు లేదని వివరించింది. వారు విద్యార్థులు అని, వారిపై చర్యలు తీసుకునే హక్కు సంబంధిత యూనివర్సిటీలకే ఉంటుందని పేర్కొంది. ఒకవేళ వారు అడ్వకేట్లుగా ఎన్‌రోల్ అయితే, అప్పుడు వారిపై చర్యలు తీసుకునేందుకు బీసీఐకి హక్కు ఉంటుందని వెల్లడించింది.

# కేజ్రీవాల్ బి టీమ్‌గా మారిన సిజెపి!

### కాక్రోచ్ జనతాపార్టీ డెమొక్రటిక్ కొత్త పార్టీ ఆవిర్భావం..




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** నీట్ పేపర్ లీక్, విద్యార్థుల సమస్యలు కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటైంది. జంతర్ మంతర్ వద్ద ఉద్యమం చేసి ఏకంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించేలా చేసిన కాక్రోచ్ పార్టీలో విభేదాలు వచ్చాయి. సీజేపీపై ఆరోపణలు చేస్తూ మనీష్ బ్రహ్మభట్ కాక్రోచ్ జనతా పార్టీడెమొక్రటిక్ పేరుతో కొత్త వర్గాన్ని ఏర్పాటు చేశారు. కొత్త జాతీయ టీమ్‌లో ప్రతీ రాష్ట్రం నుంచి ఐదుగురు చొప్పున వాలంటీర్లు, నిరసనకారుల్ని చేర్చాలని తాము సూచించామని, కానీ సీజేపీ ఏకపక్షంగా వ్యవహరించిందని చెప్పారు. సీజేపీడెమొక్రటిక్ పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య నిర్ణయ ప్రక్రియకు ప్రాధాన్యం ఇస్తుందని బ్రహ్మభట్ చెప్పారు. జంతర్ మంతర్ ఉద్యమం సక్సెస్ అయిన తర్వాత సీజేపీ అమ్ముడుపోయిందని, రాజకీయంగా మారిందని బ్రహ్మభట్ ఆరోపించారు. ప్రస్తుతం అది టీమ్ కేజ్రీవాల్‌గా మారిందని దుయ్యబట్టారు. సీజేపీడెమొక్రటిక్ ఏర్పాటుకు, ఇటీవల సీజేపీ ప్రకటించిన కొత్త టీమ్ ఎంపిక కారణమని ఆయన చెప్పారు. కొత్త కమిటీ ఏర్పాటు చేసే సమయంలో ఒక్క వాలంటీర్‌ను కూడా సంప్రదించలేదని ఆరోపించారు. సీజేపీ కొత్త టీమ్‌లో 12 మందిలో 8 మంది ఆమ్ ఆద్మీ పార్టీ తో సంబంధం ఉన్న వారిని చేర్చారని ఆరోపించారు.

సీజేపీ టీమ్ కేజ్రీవాల్‌గా మారిందని దుయ్యబట్టారు. 8 మందితో పాటు ఒక మహిళా స్నేహితురాలిని, కాలేజీ స్నేహితుడిని కూడా టీమ్‌లో చేర్చారని ఆరోపించారు. కేజ్రీవాల్ ఆదేశాల మేరకే సీజేపీ పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీజేపీ టీమ్‌లో అధికార ప్రతినిధి తప్పా మరే మహిళ లేదని, ముస్లింలు, సిక్కుల్ని వాడుకుని అన్యాయం చేశారని, వారికి చోటు కల్పించలేదని అన్నారు. ఇది పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి ఉద్యమం అయినప్పటికీ, ఇందులో ఏ విద్యార్థినీ భాగస్వాములను చేయలేదని అన్నారు. సీజేపీనే పేపర్ లీక్ మాఫియాగా మారిపోయిందని ఆరోపించారు. ఉద్యమంలో శివసేన, ఆప్, సమాజ్‌వాదీ, ఆర్జేడీ, బీజేపీ, కాంగ్రెస్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పార్టీలకు చెందిన వారు ఉద్యమంలో పాల్గొన్నారని అయినప్పటికీ ఒక్కరికీ సీజేపీలో చోటుకల్పించలేదని అన్నారు. సీజేపీ కేవలం ఒకే పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించారు.

## ఇరాన్‌కు ఏదేశం సహకరించినా తీవ్ర ఆంక్షలు ఎదుర్కోనాల్సిందే

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు.

అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుందని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు.

అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించమని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు.



## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టు షాక్

### ఇవిఎంలపై పిటిషన్ కొట్టివేత

**చెన్నై, సెప్టెంబరు 3:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేతఎంకే స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కొలత్తూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీప్యాట్ ధ్రువీకరణలో అవకతవకలు జరిగాయంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ పిటిషన్ అసలు విచారణకే అర్హమైనది కాదని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కొలత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన స్టాలిన్‌ను తమిళగ వెట్రి కళగం (టీవీకే) అభ్యర్థి వీఎస్ బాబు ఓడించారు. బాబుకు 82,997 ఓట్లు రాగా స్టాలిన్‌కు 74,202 ఓట్లు వచ్చాయి. దాంతో బాబు 8,795 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. స్టాలిన్ రెండో స్థానంలో నిలిచారు. మే 4న ఫలితాలు వెలువడగా మే 7నే 14 ఈవీఎంల బర్న్ మెమొరీ, మైక్రో కంట్రోలర్‌ను పరిశీలించాలన్నారు.

## పూరీ జగన్నాథునికి రూ.1912కోట్ల డిపాజిట్లు - 60వేల 821 ఎకరాల భూములు

**భువనేశ్వర్, సెప్టెంబరు 3:** పూరీ జగన్నాథ ఆలయ యాజమాన్య సంస్థ ఆలయ బ్యాంకు బ్యాలెన్స్‌కు సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించింది. అయోధ్య రామ్ మందిర విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకతను చాటుకునేందుకు జగన్నాథుని పేరిట బ్యాంకుల్లో రూ. 1,912 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆలయ నిధుల నిర్వహణ అత్యున్నత పారదర్శకతతో, క్రమబద్ధమైన ఆడిటింగ్, అకౌంటింగ్ పద్ధతుల ద్వారా జరుగుతోందని ఎస్‌జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరవింద కుమార్ పఢీ స్పష్టం చేశారు. భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు స్పష్టమైన జవాబుదారీతనం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి వివిధ మార్గాల ద్వారా ఆదాయం సమకూరుతోంది. భక్తులు సమర్పించే కానుకలు, విరాళాలు, ఆలయానికి చెందిన గనులు, క్వారీల ద్వారా వచ్చే ఆదాయం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ, భూముల లావాదేవీల ద్వారా లభించే ఆదాయంతో పాటు ప్రభుత్వ గ్రాంట్లు ప్రధాన వనరులుగా ఉన్నాయి. ఈ ఆదాయంలో కొంత భాగాన్ని కార్పస్ ఫండ్, ఫౌండేషన్ ఫండ్, టెంపుల్ ఫండ్ అనే మూడు విభాగాలలో ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా జమ చేస్తారు.

# సంక్షిప్త వార్తలు

### హార్ముజ్ దాటిన 40 వాణిజ్య నౌకలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ కీలకమైన హార్ముజ్ జలసంధి మీదుగా 40 వాణిజ్య నౌకలకు అమెరికా సైన్యం రక్షణ కల్పించింది. ఈ ఆపరేషన్ లో సుమారు 18 మిలియన్ బ్యారెళ్ల చమురును తరలిస్తున్న నౌకలు సురక్షితంగా జలసంధిని దాటినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధం వేళ ఒక రోజులో హార్ముజ్ మీదుగా ఇంత భారీ సంఖ్యలో నౌకలకు అమెరికా నౌకాదళం రక్షణ కల్పించడం ఇదే తొలిసారి.

### 86 టన్నుల బంగారాన్ని లండన్‌కు తరలించిన నెదర్లాండ్స్



**ఆమ్‌స్టర్‌డ్యామ్, సెప్టెంబరు 3:** నెదర్లాండ్స్ దేశం కొన్ని నెలలపాటు 86 టన్నుల బంగారాన్ని తరలించింది. బిలియన్ డాలర్ల విలువైన ఆ పసిడిని అమెరికా, కెనడ దేశాల నుంచి తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో భద్రపరిచింది. ఈ విషయాన్ని డచ్ సెంట్రల్ బ్యాంక్ (డిఎన్‌బి) ధ్రువీకరించింది. అంతర్జాతీయంగా అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లండన్‌లో భద్రపరిస్తే.. సంక్షోభ సమయంలో దానిని సులభంగా ట్రేడ్ చేయడానికి వీలవుతుందని నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు పేర్కొంది.

### సిఎం విజయ్‌ను కలిసిన టిఎంసి రెబల్‌ఎంపి సాయానిఘోష్




**చెన్నై, సెప్టెంబరు 3:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను బెంగాల్ నటి, తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు ఎంపీ సయానీ ఘోష్ కలిశారు. చెన్నై సచివాలయంలో విజయ్‌ను కలిసి రాష్ట్ర సుపరిపాలనను, దార్శనికతను ప్రశంసించారు. అనంతరం విజయ్‌తో సయానీ ముఖ్యమంత్రితో సమావేశమైన అనంతరం సయోని ఘోష్ మాట్లాడుతూ విజయ్ పశ్చిమ బెంగాల్ గురించి ఆప్యాయంగా మాట్లాడారని గొప్ప సంస్కృతి, సంప్రదాయాల పట్ల తన ప్రశంసలను వ్యక్తం చేశారని తెలిపారు.

### జల్‌బోర్డు కేసులో మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు ఊరట

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** ఆప్ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు భారీ ఊరట లభించింది. జల్ బోర్డు కేసులో అరెస్టైన ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచీకత్తు, ఇద్దరు సంతకాల హామీతో సత్యేంద్ర జైన్‌కు బెయిల్ లభించింది. పీసీ యాక్ట్ కింద స్పెషల్ జడ్జి సత్యేంద్ర జైన్‌కు బెయిల్ ఇస్తున్నట్లు ప్రకటించారు. సత్యేంద్ర జైన్ గతంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు.

### టిబెట్ నేపాల్ సరిహద్దుల్లో భూకంపం




**లాసా, సెప్టెంబరు 3:** టిబెట్‌లో గురువారం భూకంపం సంభవించింది. నేపాల్ సరిహద్దులో 5.0 తీవ్రతతో భూకంపం నమోదైంది. ఈ భూకంపం కారణంగా నేపాల్‌లోనే మరోసారి ప్రజల్లో ఆందోళన నెలకొంది. వరదలతో అతలాకుతలం అయిన నేపాల్ సరిహద్దులో మరోసారి అదే నేపాల్ సరిహద్దు ప్రాంతంలో.. టిబెట్ దేశంలో భూకంపం నమోదు కావడం ఆందోళనకు గురిచేసింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.46 గంటల సమయంలో, భూమికంపించి 14 కిలో మీటర్ల లోతున ఈ భూకంపం నమోదైనట్లు ఇండియాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ఎజెండా : ఎమ్మెల్సీఆలపాటి



**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 3(ప్రభాతవార్త):** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా దృష్టిపెట్టినట్టు శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 6,38 వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్సీ ఆలపాటి మాట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల నుండి వినతులను స్వీకరించిన శాసన మండలి సభ్యులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నేతల సహకారంతో రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రజలు కూడా గమనించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,వసంతం అశోక వర్ధన్,6,38 వార్డుల నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు, తాడిబోయిన హరిప్రసాద్,జొన్నాదుల మహేష్,డా.వేమూరి శేషగిరిరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తన ఆత్మవంచన పై జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,సెప్టెంబర్ 3.ప్రభాతవార్త :** తన ఆత్మవంచనపై జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నీళ్ల లేకుండా సాగునీటి ప్రాజెక్టుల్ని జాతికి అంకితం చేయడం.. సెట్టింగులు వేసి రైతుల్ని మోసగించడంలో జగన్ సమర్థుడని ప్రజలకు బాగా తెలుసు. అలాంటి నాయకుడు కూటమిప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని గుర్తించకుండా నిజాల్ని వక్రీకరిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబును నిందించడాన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో సమర్థించరు. రాష్ట్రప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, సమృద్ధిగా సాగునీరు అందించాలన్న చంద్రబాబు సంకల్పబలం ముందు జగన్ విషప్రచారం నిలవదు. చంద్రబాబు దూరదృష్టి, పట్టుదల, నిర్విరామ కృషి వల్లే మొన్న వెలిగొండకు కృష్ణా జలాలు, నిన్న అనకాపల్లికి గోదావరి నీళ్లు వచ్చాయన్నది ప్రజలెరిగిన సత్యం. అవినీతి, దోపిడీలు తప్ప రాష్ట్రానికి, తమకు జగన్ ఎప్పటికీ మంచి చేయడని, అసలు కలలో కూడా జగన్ కు ఆ ఆలోచన రాదని ప్రజల గట్టి నమ్మకం. ఇతరుల విజయాల్ని తనవిగా చెప్పుకున్నంతకాలం ప్రజల దృష్టిలో జగన్ ఎప్పటికీ అసమర్థుడిగానే మిగిపోతాడు. తన హయాంలో తన తండ్రి హయాంలో ముఖ్యమైన పనులు జరిగాయని అవినీతి పత్రికలో దుష్ప్రచారం తప్ప, ఆధారాలతో కూడిన వాస్తవాల్ని జగన్ ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదు? నిధుల కేటాయింపులు లేకుండా.. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి కనిపించకుండా, భూములిచ్చిన నిర్వాసితులకు న్యాయం చేయకుండా అంతా తామే చేశామంటున్న జగన్ అజ్ఞానాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఎవరి కాలంలో పనులు జరిగాయో..ఎవరి పాలనలో నీళ్లవచ్చాయో ప్రజలకు తెలియదా? క్రిమినల్ నాలెడ్జ్ , క్రెడిట్ పిచ్చితో ప్రజల్ని తప్పుదోవ పట్టించి, రాజకీయలబ్ధి పొందాలన్నదే జగన్ ఎత్తుగడ. ఆయన..వైసీపీనేతలు ముమ్ముందు ఇదే పంథాను కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీఖాతాలో సున్నాశాతం ఓట్లే క్రెడిట్ చేస్తారు." అని ప్రత్తిపాటి గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

# రూ కోట్లలో టోకరా పెట్టాడు
# తాను మోసపోయిన బాధితుడినే

## మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు

**మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** రాజధాని అమరావతిలో భూములు ఇప్పిస్తానంటూ తమ నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారి టైటస్ బాబు అతని కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులు కొనుగోలు చేశాడని మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం ఉదయం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు పలువురితో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ, రాజధానిగా అమరావతి అవతరించిన తర్వాత ఈ ప్రాంతంలో పేద రైతుల నుండి కొందరు అసైన్డ్ భూములను కారు చౌకగా కొట్టేసారని పేర్కొన్నారు. అలా మోసగించిన వారిలో మంగళగిరి కి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి టైటస్ బాబు ఒకరని ఆరోపించారు. టైటస్ వలలో చిక్కుకొని మోసపోయిన బాధితుల్లో తాను కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. 2017లో తాను మంత్రిగా ఉన్న సమయంలో అమరావతిలో తనకు భూములు కొని పెడతానంటూ నమ్మించి 2015 లో పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు తెలిపారు. తన భార్య పేరిట హైదరాబాద్ లో ఉన్న సేఫ్ వే ఇన్ఫ్రా అనే కంపెనీ తరపున భూములు కొంటానని చెప్పి నమ్మించినట్టు తెలిపారు. ఇలా తన లాంటి వారి నుండి కోట్లాది రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. ఆ డబ్బుతో టైటస్ బాబు అతని కుటుంబ సభ్యుల పేరిట భూములను కొనుగోలు చేశారని అదేమిటి అని అడిగితే ఎప్పుడు కావాలంటే అప్పుడు మీ పేర్లపై రిజిస్టర్ చేయిస్తామంటూ నమ్మించారని తెలిపారు. అంతటితో ఆగకుండా నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయటం మొదలుపెట్టాడని అలా సృష్టించి, అనేక మందిని మోసగించినట్లు తెలిపారు. ఈ క్రమంలో సిఐడి పోలీసులు 2021లో ఆయన పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో సిఐడి పోలీసులు టైటస్ ను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కుటుంబంతో సహా హైదరాబాద్ వెళ్లిపోయారని ఈ క్రమంలో 2022 లో టైటస్ బాబు చనిపోయినట్లు తెలిపారు. ఆ తర్వాత తనతో సహా మోసపోయిన వారంతా తమకు రావాల్సిన డబ్బులు గురించి అతని సతీమణి, కుటుంబ సభ్యులను అడగ్గా, రౌడీల చేత బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. 2024 లో పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయిందని పేర్కొన్నారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ డబ్బు తిరిగి ఇచ్చేందుకు ముందుకు రాలేదని విమర్శించారు. అనేకమంది బాధితులు తనను సంప్రదిస్తున్నారని, మంత్రిగా పని చేసిన తనకే న్యాయం జరగకపోతే సామాన్యులకు ఏం జరుగుతుందని ప్రశ్నించారు.అధికార టిడిపిలో ఉన్న కొందరు నాయకులు ఇటువంటి వారికి కొమ్ము కాస్తున్నారని తెలిపారు. ఇలా చేయటం ద్వారా సదరు నాయకులు మంత్రి నారా లోకేష్ కు చెడ్డ పేరు తెస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద మొత్తంలో మోసానికి పాల్పడిన టైటస్ బాబు కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని మోసపోయిన వారికి న్యాయం చేయాలని మంత్రి నారా లోకేష్ ను కోరుతున్నట్లు చెప్పారు. ప్రెస్ క్లబ్ నుంచి ప్రదర్శనగా మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు తదితరులు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కట్టె పోగు బసవరావు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రెస్ మీట్ కు తరలి వచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**చిలకలూరిపేట,సెప్టెంబర్ 3.ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈరోజు ఎడ్లపాడు మండలంలోని జగ్గాపురం జడ్పీహెచ్ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సుమారు 225 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట పూర్వ అధ్యక్షులు శ్రీశైలం, కాకతీయ అన్నసత్రం సంఘం కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వర్లు, ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ దేవినేని శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పోపూరి వెంకటేశ్వర్లు, నాగరత్నం, జడ్పీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షులు బొడి రామసుబ్బారావు, కార్యదర్శి లీ శ్రీనివాసరావు, తీవీదీసభ్యులు షేక్ రషీద్, అడుసు మల్లి మోహన్ రావు, బైరా భాస్కర్, షేక్ మహమ్మద్ రఫీ, గట్ట హేమ కుమార్ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్ పై విడుదలైన సింగారెడ్డి కోటిరెడ్డి

## మాజీ మంత్రి విడదల రజినిను మర్యాదపూర్వకంగా కలిసిన కోటిరెడ్డి



**చిలకలూరిపేట,సెప్టెంబర్ 3.ప్రభాతవార్త :** ఇటీవల నమోదైన కేసులో అరెస్టై జ్యుడీషియల్ రిమాండ్‌కు వెళ్లిన సింగారెడ్డి కోటిరెడ్డి ఈరోజు బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం మాజీ మంత్రి విడదల రజిని ని చిలకలూరిపేట లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెట్టినా, రాజకీయ వేధింపులకు గురిచేసినా ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజల కోసం, పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి నాయకుడికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.అక్రమ కేసులు, రాజకీయ వేధింపులతో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం సాధ్యం కాదని విడదల రజిని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీ శ్రేణులకు అండగా నిలవడం తమ బాధ్యతని, చిలకలూరిపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# పేటలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల హోరు

## మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, ఘనంగా అన్నదానం

**చిలకలూరిపేట,సెప్టెంబర్ 3.ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలో అంబరాన్నంటాయి. నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకుడు మండలనేని చరణ్ తేజ, తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు జనసంద్రంగా మారి పట్టణ వీధులను హోరెత్తించాయి. జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పవన్ కళ్యాణ్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

**రహదారులను ముంచెత్తిన బైక్ ర్యాలీ.. నోట్ల కట్టలు విసిరిన అభిమాని**

వేడుకల్లో భాగంగా కళామందిర్ సెంటర్ నుంచి ఎన్నార్టీ సెంటర్ మీదుగా నరసరావుపేట సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 700 బైకులు, 10 ఆటోలతో దాదాపు 1500 మందికి పైగా జనసైనికులు, అభిమానులు ప్లకార్డులు, పార్టీ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ర్యాలీ మార్గమంతా పవన్ నామస్మరణతో మార్మోగింది. ఈ ర్యాలీలో మండలనేని చరణ్ తేజ వాహనం ముందు ఒక వీరాభిమాని ఉత్సాహంతో రూ. 100 నోట్ల కట్టలను గాల్లోకి విసిరి అభిమానాన్ని చాటుకోవడం విశేషంగా నిలిచింది

**గ్రాండ్ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో భారీ కేక్ కటింగ్.. కిక్కిరిసిన జనం**



ర్యాలీ అనంతరం నరసరావుపేట సెంటర్‌లోని గ్రాండ్ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగాన్ని భారీ స్క్రీన్‌పై లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రదర్శించారు. మండపం సామర్థ్యానికి మించి జనం పోటెత్తడంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వేలాది మంది ప్రాంగణం వెలుపల నిలబడి స్క్రీన్‌పై కార్యక్రమాన్ని వీక్షించారు.

**500 మందికి పైగా ఘనంగా అన్నదాన ఏర్పాట్లు**

పవన్ కళ్యాణ్ సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుని, వేడుకలకు విచ్చేసిన జనసైనికులు, అభిమానులు, స్థానికుల కోసం మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి పైగా రుచికరమైన భోజన వసతి (అన్నదానం) కల్పించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

## మలినేని విద్యాసంస్థల చైర్మన్ డా. పెరుమాళ్లు.

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** విద్యార్థులు కేవలం తరగతి గదిలోని విద్యకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, సానుకూల ఆలోచనా విధానం, జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్లు తెలిపారు. వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థినులకు ఇండక్షన్ ప్రోగ్రామ్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డా.మలినేని పెరుమాళ్లు హాజరై మాట్లాడుతూ..విద్యార్థులు సానుకూల ఆలోచనా విధానంతో జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

కళాశాల విద్యార్థి జీవితంలో కీలకమైన దశ అని, ఈ దశలో ఏర్పరుచుకున్న మంచి అలవాట్లు, లక్ష్యాలు భవిష్యత్తులో విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని తన ప్రతిభను మెరుగుపరుచు కుంటూ, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థినులకు కళాశాల జీవితాన్ని విజయవంతంగా ప్రారంభించేందుకు మరియు భవిష్యత్ కెరీర్‌కు సరైన దిశను ఏర్పరచుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది వివరించారు. గౌరవ అతిథిగా సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సిలర్, బిహేవియరల్ స్కిల్స్ ట్రైనర్ మరియు లైఫ్ స్కిల్స్ కోచ్ సాంద్ర సుధీర్ కుమార్ విద్యార్థినులకు కళాశాల జీవితం, కెరీర్ ఎంపికలు, వ్యక్తిత్వ వికాసం మరియు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులతో ఎంతో ఆత్మీయంగా, ఉత్సాహభరితంగా ముచ్చటించారు. తరగతి గది, నైపుణ్యాలు, జీవిత నైపుణ్యాల గురించి మాట్లాడుతూ కళాశాల విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడానికి, జీవిత లక్ష్యాలను, భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను




పెంపొందించుకోవడానికి ఒక గొప్ప అవకాశమని వివరించారు. విద్యార్థులు తమలోని బలాలు, బలహీనతలను గుర్తించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార సామర్థం, భావోద్వేగ నియంత్రణ మరియు నిర్ణయాత్మక శక్తి వంటి సాఫ్ట్ స్కిల్స్ కూడా విద్యార్థుల విజయానికి కీలకమని వివరించారు. విద్యార్థినులు తమ కెరీర్ విషయంలో ముందుగానే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతరం నేర్చుకుంటూ, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. వైఫల్యాలను భయపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించాలని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు, డైరెక్టర్ డా. కె. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది మరియు మొదటి సంవత్సరం బీ.టెక్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కళా యోధుడు కామ్రేడ్ తోట నరసింహారావు

## ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ గని....

**చిలకలూరిపేట,సెప్టెంబర్ 3.ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత నటుడు దర్శకుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకుడు కళాకారులు తోట వెంకట నరసింహారావు సంతాప సభ గురువారం చిలకలూరిపేట పురుషోత్తమ పట్నంలోని నరసింహారావు స్వగృహం వద్ద జరిగినది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా అధ్యక్షుడు మద్దుకూరి రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ గని ప్రసంగిస్తూ వాటనరసింహారావు గారు చిలకలూరిపేట ప్రాంతంలోనే కాకుండాఅనేక ప్రాంతాలలో ఎంతోమంది కళాకారులను తయారుచేసి దర్శకత్వం వహించి అనేక మంది చేత నాటకాలు నాటికలు ఆడించారు నరసింహారావు గారు ఒక కళాకారులుగానే కాకుండా కమ్యూనిస్టు



యోధుడిగా పురుషోత్తమ పట్నం లో ఎర్రజెండా ఎగరేసిన తొలి సైనికుడు తోట నరసింహారావు. కులాలకు మతాలకు వ్యతిరేకంగా అనేక నాటకాలు తయారుచేసి న కళా యోధుడు అని కొనియాడారు నరసింహారావుతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకుని ముస్లింలునమాజు చేసిన హిందువులు పూజలు చేసిన క్రైస్తవులు ప్రార్థనలు చేసిన సర్వ మతాలు ఒకటేనని మతాల మధ్య చిచ్చు పెడితే రక్తపాతమే నని ఆనాడే హెచ్చరించిన వ్యక్తి తోట నరసింహారావుఅని ఆయనకి ఇష్టమైన పాటను... అన్నదమ్ములందరూ అమ్మ కొడుకు లేనని. వారందరి నవ్వులు అమ్మ సొమ్ము లేనని పాటనుపాడి నివాళులు అర్పించాడు. తొలుత సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి నాయుడు శివకుమార్ తోట నరసింహారావుకి నివాళులర్పిస్తూ సభా పరిచయం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప ప్రజానాట్య మండలి గౌరవ అధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు , ప్రముఖ సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ నరసింహారావుతో తమకున్న పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ సంతాప సందేశాలు పంపించారు అనంతరం సిపిఐ నాయకులు పేలూరి రామారావు స్పందన సమర్పణతో సభ ముగిసింది.

# కందుల వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి ఎమ్మెల్సీ మర్రి

**చిలకలూరిపేట,సెప్టెంబర్3.ప్రభాతవార్త :** చిలకలూరి పేట మండలం కావూరు గ్రామ వాస్తవ్యులు కందుల వెంకటేశ్వర్లు గత సోమవారం స్వర్గస్తులైనారు. వారి అంతిమయాత్ర కార్యక్రమం జరుగుచుండగా కార్యక్రమంలో పాల్గొని వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యుల



ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్, నాయుడు రమేష్. కార్యక్రమంలో వారి వెంట పెదవల్లి జగన్నాథం గారు, నాయుడు చిన్న గారు, కక్కెర శ్రీనివాసరావు, పెదవల్లి చినబాబు, దొప్పలపూడి అప్పారావు, మద్దాలి అశోక్, చాపలమడుగు వాసు తదితరులు ఉన్నారు.


# పెదపలకలూరులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, సినీ హీరో కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలు ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, పెదపలకలూరు గ్రామంలో బుధవారం రాత్రి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నాగినేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగినేని సునీల్ కుమార్ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన భారీకేక్ ను కట్ చేసి అందరికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా, యువతకు స్ఫూర్తిగా, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన ప్రజానాయకుడిగా రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన పవన్ కళ్యాణ్ నేడు కూటమి ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టి ప్రజా సంక్షేమం, సుపరిపాలన, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగులో వెన్నంటి ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు వినకోట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు అడపాల శివ నాగేశ్వరరావు, తులసి లక్ష్మయ్య, చిమట నాగేశ్వరరావు, కోటి కోటయ్య, పతకమురి బ్రహ్మం, పిట్టల పరమేశ్వరరావు, గ్రామ పెద్దలు, వీర మహిళలు, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది నక్కా రమేష్ బాబు కన్నుమూత

**చిలకలూరిపేట,సెప్టెంబర్3.ప్రభాతవార్త :** చిలకలూరి పేట న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) సీనియర్ సభ్యులు నక్కా రమేష్ బాబు గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల స్థానిక న్యాయవాద వర్గాలు తీవ్ర



సంతాపం వ్యక్తం చేశాయి.రమేష్ బాబు పార్థివదేహాన్ని శుక్రవారం (04092026) ఉదయం 10:00 గంటలకు చిలకలూరిపేటలోని ఆయన స్వగృహానికి తీసుకురానున్నట్లు బార్ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. సీనియర్ న్యాయవాదిగా ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా సహచరులు గుర్తుచేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు అరాచకాలు భరించలేకపోతున్నాం

## రియల్ ఎస్టేట్ వ్యాపారి టైటస్ బాబు సతీమణి పిడపర్తి సుజయ

**మంగళగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు తనను మానసికంగా వేధిస్తున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారి టైటస్ బాబు సతీమణి పిడపర్తి సుజియ అన్నారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు గురువారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి టైటస్ బాబు కుటుంబ సభ్యులపై చేసిన విమర్శలను ఆమె ఖండించారు. ఈ మేరకు హైకోర్టు అడ్వకేట్ అజయ్ కుమార్ తో కలిసి గురువారం మధ్యాహ్నం మంగళగిరి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సుజియ మాట్లాడుతూ, తన భర్త టైటస్ బాబు నీతి నిజాయితీకి పెట్టింది పేరని అన్నారు. గత 4 సంవత్సరాలుగా మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు అరాచకాలు భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆరోగ్యం సరిగా లేదని బ్లడ్ లెవెల్ 6 శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు. న్యాయం తమను వరిస్తుందన్న దురుద్దేశంతో రావెల కిషోర్ బాబు ప్రెస్ మీట్ పెట్టి తమపై బురద జల్లుతున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష ఓ ఎమ్మెల్యే తన భర్త పేరును సిఐడి వద్ద ఇరికించినట్లు చెప్పారు. హైదరాబాదులో సుజి బేరి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే కంపెనీని స్థాపించినట్లు తెలిపారు. వ్యాపార నిమిత్తం హైదరాబాద్ వెళ్ళామని అంతే కానీ అవమానం తట్టుకోలేక వెళ్ళామంటూ చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని అన్నారు. తన పేరుపై 1,850 గజాల స్థలం ఉందని ఈ స్థలానికి రావెల కిషోర్ బాబు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆయన పేరు పై రిజిస్టర్ చేయాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆరోపించారు. స్థలం రిజిస్టర్ కాకుండా స్టే తెచ్చారని అయినప్పటికీ స్టేను కొట్టి వేశారని తెలిపారు. విలేకరుల సమావేశం పెట్టొద్దని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. తాము ఎవరికైతే బాకీ ఉన్నామని చెబుతున్నారో అవన్నీ అవాస్తవాలని కొట్టి పారేశారు. ఆఖరికి నోటు పత్రం లేని వారికి సైతం బాకీలు తీర్చామని తెలిపారు. తన ప్రాణానికి హాని జరిగితే మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, అతని భార్య శాంతి జ్యోతి, వ్యాపారి కిరణ్ తో




పాటు మరో వ్యక్తి బాధ్యులని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు అడ్వకేట్ అజయ్ కుమార్ మాట్లాడుతూ,టైటస్ కుటుంబ సభ్యులపై మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు చేసిన ఆరోపణల్లో నిజం లేదని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన నేపథ్యంలో న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కట్టెపోగు శ్యాంసంగ్ మాట్లాడుతూ, 2021లో సుజిబెరి కంపెనీని హైదరాబాద్ లో స్థాపించిన క్రమంలో టైటాస్ తో కలిసి తాను కూడా అక్కడికి వెళ్లినట్లు చెప్పారు ఆయన ఇద్దరు కుమార్తెలు సివిల్ సర్వీసులో కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. 2022లో ఆయన గుండె పోటుతో మరణించడం జరిగిందని అన్నారు. వాస్తవాలను వదిలి తప్పుడు ప్రచారం చేయడం సరి కాదన్నారు. పులిపర్తి దాసు మాట్లాడుతూ, తనకు బాల్యం నుంచి టైటస్ తో పరిచయం ఉందని అన్నారు. ఆయన వద్దనే ఉన్నట్లు చెప్పారు. తనకు సంబంధించి బాగోగులు టైటస్ చూసుకునేవారని తెలిపారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు ఏనాడు తమ ఆఫీస్ కు వచ్చింది లేదని అన్నారు. ఈ క్రమంలో ఆరోపణలు చేయటం సరి కాదన్నారు. ఆయన ఎవరికి అన్యాయం చేయలేదని వివరించారు. వారి కుటుంబానికి ఏదైనా జరిగితే రావెల కిషోర్ బాబుదే బాధ్యత అని అన్నారు.

# పురుగుమందుల డీలర్లు క్రయవిక్రయాలు ఆన్లైన్ యాప్ ద్వారానే చేయాలి




**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** పురుగు మందుల డీలర్లు క్రయవిక్రయాలు ఆన్లైన్ యాప్ ద్వారానే జరగాలని గుంటూరు వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్.మోహన్ రావు తెలిపారు. గుంటూరు సబ్ డివిజన్లోని ఏడు మండలాల పురుగు మందుల డీలర్లకు కృషి భవన్ నందు పురుగుమందుల ఆన్లైన్ అమ్మకాలు మరియు కొనుగోలు గురించి శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ మోహన్రావు హాజరై మాట్లాడుతూ..పురుగు మందుల కొనుగోలు అమ్మకాలు ఆన్లైన్ ద్వారా జరగాలని, దీనికి సంబంధించి రాష్ట్రంలో పల్నాడు, గుంటూరు జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని తెలిపారు. ఆన్లైన్ పురుగు మందులు కొనుగోలు, అమ్మకాలు యాప్ ద్వారా ఏ విధముగా లాగిన్ అవ్వాలి, స్టాక్ ఎంట్రీ ఎలా చేయాలి మొదలైన వాటి గురుంచి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా డీలర్స్ కి శిక్షణ ఇచ్చారు. పంట వేసిన రైతులకు ఈ యాప్ ద్వారా ఆధార్ నెంబర్ తో అమ్మకాలు చేయాలని వివరించారు. డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుంటే షాపు లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. కనుక ప్రతి డీలర్ ఆన్లైన్ యాప్ ద్వారానే పురుగు మందులు, ఎరువులు క్రయవిక్రయాలు జరిగే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులను అధికారులకు చూపించాలని, ప్రతి డీలర్ స్టాక్ బోర్డులను మెయింటినెన్స్ చేయాలని సూచించారు. షాప్ వద్ద స్టాక్ బోర్డులు లేనిచో అట్టి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రూరల్, ప్రత్తిపాడు, పెదకాకాని, కాకుమాను, పెదనందిపాడు, ఫిరంగిపురం, మేడికొండూరు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు బి.కిషోర్, షేక్ సుగుణ బేగం, రమణ కుమార్, సుబ్రహ్మణ్యం, జె.వాసంతి, లక్ష్మి, సిహెచ్. సునీత, ఆయా మండలాల్లోని పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్లిన డిప్యూటీ ఇంజినీర్ అశోక్ కుమార్

**చిలకలూరిపేట, సెప్టెంబర్3. ప్రభాతవార్త :** చిలకలూరిపేట విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో గత ఐదు ఏళ్లుగా డిప్యూటీ ఇంజినీర్‌గా అందరితో కలిసిపోయి అందరికీ సుపరిచితులైన ఆర్ అశోక్ కుమార్ పదోన్నతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా మార్కాపురం డివిజన్‌లో జాయిన్ అయినారు.



# ఎస్‌పిడిసిఎల్ పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రాధాన్యం

- 33-11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనుల వేగవంతం



**తిరుపతి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షి ణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడిసిఎల్) పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశించారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం వివిధ అభివృద్ధి పనులపై సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలోని నెల్లూరు సర్కిల్‌లో 2.42 లక్షల స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా 1.49 లక్షల మీటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా 93వేల మీటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తిరుపతి సర్కిల్‌లో 2.36 లక్షల మీటర్లకు గానూ 2.05 లక్షల మీటర్లను ఏర్పాటు చేశారని, 30 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, చిత్తూరు సర్కిల్‌లో 94 వేల మీటర్ల లక్ష్యానికి గానూ 81 వేల మీటర్లను ఏర్పాటు చేశారని, 13 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని. అన్నమయ్య సర్కిల్‌లో 1.01 లక్షల మీటర్ల లక్ష్యానికి గానూ 85 వేల మీటర్లను ఏర్పాటు చేశారని, 16 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, కడప సర్కిల్‌లో 1.72 లక్షల మీటర్ల ఏర్పాటు లక్ష్యానికి గానూ 1.24 లక్షల మీటర్లను ఏర్పాటు చేశారని, ఇంకా 48 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, శ్రీ సత్యసాయి సర్కిల్‌లో 86 వేల మీటర్ల ఏర్పాటు లక్ష్యం కన్నా ఎక్కువగా 89 వేల మీటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అనంతపురం సర్కిల్‌లో 1.43 లక్షల మీటర్ల లక్ష్యానికి గానూ 1.27 లక్షల మీటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా 15 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, నంద్యాల సర్కిల్‌లో 1,01 లక్షల మీటర్ల ఏర్పాటు లక్ష్యానికి గానూ 99 వేల మీటర్లను ఏర్పాటు చేశారని, ఇంకా 2 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, కర్నూలు సర్కిల్‌లో 1.41 లక్షల మీటర్ల ఏర్పాటు లక్ష్యానికి గానూ 1.27 లక్షల మీటర్లను ఏర్పాటు చేశారని, ఇంకా 14 వేల మీటర్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. సంస్థ పరిధిలో మొత్తంగా 13.20 లక్షల స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 10.89 లక్షల మీటర్లను ఏర్పాటు చేశారని, ఇంకా 2.31 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించారు. ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ మీటర్ల కమ్యూనికేషన్ స్థితి, మీటర్ల ద్వారా అందుతున్న డేటా విశ్లేషణ, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల అమలు తదితర అంశాలపై సిఎండి సమగ్రంగా సమీక్షి ంచారు.

**డేటా విశ్లేషణకు ప్రాధాన్యం:** స్మార్ట్ మీటర్ల నుండి అందుతున్న డేటాను సమర్థవంతంగా విశ్లేషించి, విద్యుత్ వినియోగ విధానం, బిల్లింగ్ తదితర అంశాల్లో అవసరమైన నిర్ణయాలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిఎండి సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని విద్యుత్ పంపిణీ సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ఎస్‌పిడిసిఎల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న 33/11 కెవి సబ్‌స్టేషన్ల పనుల పురోగతిని ఆయన సమీక్షి ంచారు. నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి, సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసుకు రైతులు దరఖాస్తు చేసుకునే విధానాన్ని మరింత సులభతరం చేస్తున్నామని సిఎండి తెలిపారు. ఈ చర్యలో భాగంగానే వినియోగదారులు 1912 కు కాల్ చేయడం ద్వారా పేరు, తండ్రి పేరు, ఆధార్ నంబరు, మొబైల్ నంబరు తదితర వివరాలను తెలియజేసి, వ్యవసాయ విద్యుత్ సర్వీసుకు దరఖాస్తును నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆ తర్వాత ఈ వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను విద్యుత్ శాఖ సిబ్బంది అందుకుని, వివరాలను ధ్రువీకరించిన అనంతరం నూతన సర్వీస్ కోసం చెల్లింపు ప్రక్రియ మొదలవుతుందని వివరించారు.

**యాప్‌ల వినియోగం సరళీకృతం:** సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఆధునిక సాంకేతికత ద్వారా మెరుగైన, సత్వర సేవలందించేందుకు కృషి చేస్తున్నామని సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ పరిధిలో అందుబాటులో ఉన్న వివిధ యాప్ ల పనితీరుపై క్షుణ్ణంగా సమీక్షి ంచారు. వివిధ యాప్‌ల వినియోగాన్ని సరళీకృతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవడం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాతో పాటు మెరుగైన సేవలు అందించడమే ఎస్‌పిడిసిఎల్ ప్రధాన లక్ష్యమని సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఆర్.పద్మ, ఎన్. శోభా వాలెంటీనా, యం.మురళీ కుమార్, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్ కుమార్, ఎస్.రమణ, జనరల్ మేనేజర్లు

## కర్నూలులో మాజీ సిఎం జగన్



వధువరులు ఆశీర్వదిస్తున్న వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలులో పర్యటించారు. కర్నూలులోని సెయింట్ జోషఫ్ కళాశాల మైదానంలో జరిగిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కుమారుడు జనక్ వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయా ్యరు. ఈసందర్భంగా నూతన వధువరులు శ్రియ – జనక్‌లను వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖ సంతోషాలతో ఆనందంగా దాంపత్య జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. వధువు శ్రియ రాజమండ్రి కూడ మాజీ చైర్మన్ షర్మిల, మెడపాటి అనిల్‌రెడ్డి దంపతుల కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతనిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

## రమ్య ఫుడ్స్ ఎల్ఎల్ పి కంపెనీలో కార్మికుడు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు3,ప్రభాతవార్త:** ఈతకోట రమ్య ఫుడ్స్ ఎల్ఎల్ పి కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు మృతి చెందిన ఘటన డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా లో చోటుచేసుకుంది. ఈ సంఘటన పై కేసు నమోదు చేసినట్లు రావులపాలెం అర్బన్ సిఐ జి రమేష్ బాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపేట మండలం గంటి శెట్టిబలిజ పేటకు చెందిన గుత్తుల రాజు (23) రమ్య ఎల్ఎల్పీ కంపెనీలో జనరల్ ఆపరేటర్ కు హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి కంపెనీలో ఫాడర్ ట్యాంకర్ పైన పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంకర్లో పడటంతో మిషన్ ఆపుచేసి యాజమాన్యం స్థానిక ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తల్లి గుత్తుల భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై రమణారెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు. దీంతో ప్యాక్టరీలో సరైన జాగ్రుత్తలు ,నిబంధనలు పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఆటో-బైక్ ఢీ.. ముగ్గురు కార్మికులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,సెప్టెంబరు3 (ప్రభాతవార్త):** వారంతా రెక్కాడితే గాని డొక్కాడని కూలి పని చేసుకునే వ్యక్తులు. పని నుంచి ఇంటికి తిరిగి వస్తూ కొద్ది నిమిషాల్లో ఇంటికి చేరుకునే లోపే ఆ వ్యక్తులను మృత్యువు కబళించింది. ఎదురుగా వస్తున్న ఆటో రూపంలో ఆ వ్యక్తుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆయా కుటుంబాలకు ఆధారంగా వుండే వారిని కోల్పోవడంతో కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఒకే గ్రామ పంచాయతీకి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణంతో ఆయా కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయా గ్రామాల్లో కుటుంబ సభ్యుల రోదనలు ఆకాశాన్నంటాయి. కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పటవల పంచాయతీ మట్లపాలెం కొత్తూరు వద్ద జాతీయ రహదారి 216 పై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. కాకినాడ నుంచి తాళ్ళరేవు వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తులు, కాకినాడ వైపు వెళ్తున్న ఆటో ఎదురు ఎదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలంలో ద్విచక్ర వాహనంపై ఉన్న మట్లపాలెం గ్రామానికి చెందిన ఇంటి కృష్ణ(29) అక్కడికక్కడే మృతి చెందాడు. కొన ఊపిరిలో ఉన్న కొత్తూరు గ్రామానికి చెందిన కొమ్మనపూడి మణికంఠ(33), రాఘవేంద్రపురం గ్రామానికి చెందిన కొండ్రు తంబి(40) తీవ్ర గాయాలతో కాకినాడలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ప్రమాదం మృతుడు మణికంఠ ఇంటి ఎదురుగా జరగడం ఆ కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఘటనా స్థలానికి కోరంగి ఎస్.ఐ. సత్యనారాయణ చేరుకుని ట్రాఫిక్ నిరోధించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐసిడిఎస్ పిడి, కోవూరు సిడిపిఒ సస్పెన్షన్

**నెల్లూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త - కలెక్టరేట్:** పలు ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో నెల్లూరు ఐసీడీఎస్ పీడీ హేనాసుజన, కోవూరు ఇన్చార్జి సీడీపీఓ శారదను సస్పెండ్ చేస్తు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కోవూరు ఇన్చార్జి సీడీపీఓకు, కోవూరు అంగన్వాడీ కార్యకర్తలకు మధ్య చాలా కాలంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతున్నాయి. అంగన్వాడీ వర్క్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సీఐటీయూ ఆధ్వర్యంలో కోవూరు సీడీపీఓ అంగన్వాడీలను వేధింపులకు గురిచేస్తోందని ఆరోపిస్తూ, కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఈ విషయమై విచారణాధికారిగా ఐసీడీఎస్ పీడీని నియమించారు. దీంతో విచారణకు కోవూరు ఇన్చార్జి సీడీపీఓ, అంగన్వాడీ వర్కర్లు సహకరించటం లేదని, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్ కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు సమాచారం. వారి సమస్యల పరిష్కారం కాలేదు. అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పీడీ హేనా సుజన్, కోవూరు ఇన్చార్జి సీడీపీఓకు సహకరిస్తూ తమకు న్యాయం చేయటం లేదని ఆరోపిస్తూ ఆందోళన బాట పట్టారు. చివరగా బుధవారం ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడికి కూడా వారు పిలుపు నిచ్చారు. ఇలా ఆరోపణలు, ఫిర్యాదులు, ముట్టడి కార్యక్రమ పిలుపుకు స్పందించిన ఉన్నతాధికారులు, ఐసీడీఎస్ పీడీని, కోవూరు ఇన్చార్జి సీడీపీఓను సస్పెండ్ చేశారు.

## కారుమూరి కస్టడీ కోసం పోలీసుల పీటీ వారెంట్

**విజయవాడ,.సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం రవాణా టెండర్ల కేసులో నిందితుడిగా ఉన్న కారుమూరి నాగేశ్వరరావును కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులు పీటీ వారెంట్ పిటిషన్ వేశారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని న్యాయవాదులను ఆదేశించిన న్యాయస్థానం, తదుపరి విచారణను సెప్టెంబర్ 11వ తేదీకి వాయిదా వేసింది.

# ఎకరం కూడా ఎండిపోకూడదు

- ఎల్ నినో ప్రభావంతో వర్షాలు అంతంత మాత్రమే
- రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి
- విబి జి రామ్ జి నిధుల అనుసంధానంతో కరువు పరిస్థితుల నుంచి గట్టేక్కాలే ప్రణాళికలు సిద్ధం
- కేబినెట్ భేటీలో విస్తృత చర్చ: మంత్రి కొలుసు పార్థసారథి




మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. అనంతరం మంత్రి పార్థసారథి ఎల్ నినో అంశంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించి ప్రజలకు తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆరుతడి పంటల సాగు వైపు అన్నదాతలు దృష్టిసారించే విధంగా చైతన్యవంతులను చేయాలని ఆదేశించారని వివరించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా పంట నష్టపోకూడదని, ఏ ఒక్క ఎకరంలో పంట కూడా ఎండిపోకూడదని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని, ఇప్పటి వరకు 52శాతం తక్కువ వర్షపాతం నమోదైందని మంత్రి పార్థసారథి వివరించారు. దేశంలోనే తక్కువ వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి రెండు స్థానాల్లో ఉందన్నారు. సాధారణ వర్షపాతం నమోదైతే ఈ పాటికి దాదాపు 90 శాతం భూమి సాగులోకి వచ్చేదని, కాని ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 60- 65 శాతం మాత్రమే సాగులోకి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎల్ నినో ప్రభావాలను రైతులకు వివరిస్తూ, వారికి పంట మార్పిడిపై తగు సూచనలు, సలహాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆరుతడి పంటల వైపు రైతన్నలు మొగ్గుచూపేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 90వేల కిలోల ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ కోసం సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారన్నారు. విత్తనాల సబ్సిడి కోసం రూ.90 కోట్ల ఆర్థిక సాయానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. పశు రక్షణలో భాగంగా పశుగ్రాస కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. విబి జి రామ్ జి భాగస్వామ్యంతో పశుగ్రాస పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. అదేవిధంగా ఉద్యానపంటలను సైతం కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైన ఉందన్నారు. ఉద్యాన పంటల సాగుకు నీటి సరఫరా ఎంతో అవసరమని, వాటిని కాపాడుకోవడానికి అవసరమైతే విబి జి రామ్ జి పనుల ద్వారా సమీప చెరువుల నుండి కాలువలు ద్వారా నీటిని తరలించడం లేదా బిందు సేద్యంపై అవగాహన పెంచి అందుకు అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. జిల్లాల్లో ఉన్న అగ్రికల్చర్ యూనిర్సిటీలు, కాలేజీల అధ్యాపకులతో రైతులకు తక్కువ నీటి వనరుతో లాభదాయక పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వరి సాగుకు ఎక్కువ పరిమాణంలో సాగునీరు అవసరం ఉంటుందని, కాని ఎల్ నినో ప్రభావంతో సాగు నీరు అందని స్థితి నెలకొందన్న విషయం వరి సాగు రైతులకు స్పష్టంగా వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఫలితం ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో త్రాగునీటి కష్టాలు తప్పేలా లేవని, రాష్ట్రవ్యాప్తంగా 14,829 హ్యాబిటేషన్లు ఉన్నాయి. నివాస ప్రాంతాల వారీగా ప్రపోజల్స్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి పార్థసారథి తెలిపారు. ప్రజలందరికీ త్రాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని వివరించారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో బోర్లు వేయడం లేదా ట్యాంకర్లు ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం వంటి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుండి ట్యాంకర్లు అద్దె ప్రాతిపదికన తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని వివరిస్తూ కేంద్రానికి లేఖలు రాయాలని, కేంద్రానికి ఎప్పటికప్పుడు పరిస్థితిని వివరిస్తూ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వాతావరణ ఆధారిత బీమాను చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 6వ స్థానంలో ఉందని, కరువు నిధులు ఎక్కువగా రాష్ట్రానికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. కేంద్రం, రాష్ట్ర, విబి జి రామ్ జి నిధుల అనుసంధానంతో కరువు పరిస్థితులను గట్టేక్కాలే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. తిరుపతి నుండి ఎన్ఐఇఎల్ఐటి (నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సంస్థ తరలించడం లేదని, కొందరు చేస్తున్న దుష్ప్రచారంలో వాస్తవం ఎంతమాత్రం లేదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగాల్లో మన రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అమరావతిలో క్వాంటం ఎఐ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, మన రాష్ట్రంలో మూడు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతి లభించిందని మంత్రి వివరించారు.

# క్యాబినెట్ ఆమోదంతో ఆరు దశాబ్దాల ఎదురుచూపులకు తెర

- 1,215 పేద కుటుంబాలకు ఊరట
- నెల రోజుల్లోనే మాట నిలబెట్టుకున్న మంత్రినారాయణ
- త్వరలో పట్టాల పంపిణీ పండుగ





కల సాకారం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం

**నెల్లూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వైద్యం ఆరు దశాబ్దాలుగా వెంటాడుతున్న భయం, అనిశ్చితి, కన్నీళ్లకు ఇక తెరపడనుంది. సర్వేపల్లి కాలువకట్టపై నివసిస్తున్న నిర్వాసితుల 60 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. 1,215 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కాలువకట్టపై సంబరాలు అంబరాన్నంటాయి. ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని నెల రోజుల క్రితం హామీ ఇచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సంకల్పం గట్టిదైతే సాధించలేనిది ఏదీ లేదని మరోసారి నిరూపించారు. మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను సమన్వయ పరిచి అధికారిక ప్రక్రియను వేగవంతం చేసి క్యాబినెట్ ఆమోదం సాధించారు. త్వరలోనే నిర్వాసితులకు శాశ్వత పట్టాలు పంపిణీ చేయనున్నారు. కాలువకట్టపై నివాసాలు తొలగిస్తారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ నిర్వాసితులు వణికిపోయేవారు. ఎప్పుడు తమ ఇళ్లు ఖాళీ చేయాల్సి వస్తుందోనన్న భయంతో నిద్రలేని రాత్రులు గడిపారు. సొంత ఇంట్లోనే హక్కు లేని పరిస్థితి.. భవిష్యత్తుపై భరోసా లేని జీవితం.. ఇలా ఐదు దశాబ్దాలు గడిచిపోయాయి. తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించడంతో పరిస్థితి మారింది. గత నెల 8 వ తేదీన కాలువకట్టపై పర్యటించిన మంత్రి సమస్యను స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పేదల ఇళ్లకు శాశ్వత భద్రత కల్పించడంలో మరో మైలురాయిని అధిగమించారు. తొలుత భగత్‌సింగ్ కాలనీలో 1,400 కుటుంబాలకు శాశ్వత పట్టాల సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి, ఇప్పుడు సర్వేపల్లి కాలువకట్టపై మరో 1,215 కుటుంబాలకు పట్టాల మార్గం సుగమం చేశారు. రెండు ప్రాంతాల్లో కలిపి వేలాది కుటుంబాలకు శాశ్వత భరోసా కల్పించడం ద్వారా పేదల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని స్థానికులు చెబుతున్నారు. దీంతో నాలుగు ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. క్యాబినెట్ ఆమోదం వార్త తెలియగానే లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, స్టోన్ హౌస్ పేట ఉడ్‌హౌస్ సంగం, బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్మెంట్ ఎస్ఎస్ చికెన్ సెంటర్, శెట్టిగుంటరోడ్ ప్రాంతాల్లో సంబరాలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ, డీసీఎం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేసి పూలవర్షం కురిపించారు. స్వీట్లు పంచిపెట్టారు. రంగులు చల్లుకుని, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. దాంతో కాలువకట్ట ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. 60 ఏళ్లుగా మమ్మల్ని పట్టించుకునేవారు లేరు. ఇళ్లు తొలగిస్తారన్న వార్త వచ్చిన ప్రతిసారీ భయంతో బతికాం. ఇప్పుడు మా పిల్లల భవిష్యత్తుకు భరోసా వచ్చింది. శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని చెప్పి నెల రోజుల్లోనే హామీ నిలబెట్టుకున్న మంత్రి నారాయణకు ఆజన్మాంతం రుణపడి ఉంటాం అంటూ నిర్వాసితులు భావోద్వేగానికి గురయ్యారు. పేదల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తోందని ఈ పరిణామం మరోసారి నిరూపించింది. సమస్యను గుర్తించడం నుంచి శాఖల సమన్వయం, క్యాబినెట్ ఆమోదం వరకు మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపారు. టీడీపీ అంటే మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం మని మరోసారి రుజువైందని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రెండు తరాల నిరీక్షణ తర్వాత సర్వేపల్లి కాలువకట్ట కథలో కొత్త అధ్యాయం మొదలైందంటున్నారు. ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెరదించి, 1,215 కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ పాలాభిషేక కార్యక్రమంలో కాలువకట్ట నిర్వాసితులతో పాటు నగర మేయర్ దేవరకొండ సుజాత, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, కిన్నెర మాల్యాద్రి, వెంకటేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు సాయిరాం, పెంచల చౌదరి, ఆంచూరు శ్రీనివాసులు, బీసీ బాబు, తిరుమల నాయుడు, కొండా ప్రవీణ్, అన్నపూర్ణ, ఇంతియాజ్, జహీర్, మొయినుద్దీన్, జనసేన నేత గుణుకుల కిషోర్, మార్కెటింగ్ కమిటీ మెంబెర్ గుణుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నల్లకోటులో వచ్చి గురజాల కోర్టులో లొంగిపోయిన హత్యకేసు నిందితుడు

### పోలీసుల అదుపులో మరో నిందితుడు లచ్చిరెడ్డి..?

**రెంటచింతల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పోలీసులకు చిక్కకుండా నేరుగా న్యాయమూర్తి ఎదుట లొంగిపోవాలని భావించాడు. ఆ మేరకు లాయర్ దుస్తుల్లో ఉండి పోలీసులు కళ్లుగప్పి ఆర్డీవో కార్యాలయం నుంచి న్యాయస్థాన భవనాల ప్రాంగణంలోకి వెళ్లాడు. ద్విచక్రవాహనంపై వెనుకూర్చుని నల్ల గౌను వేసుకుని చేతిలో వివిధ రకాల కాగితాలు పట్టుకుని నల్ల అద్దాలు పెట్టుకుని నేరుగా ఏజేసీజె పి.అలేఖ్య ఎదుట హత్యకేసు నిందితుడు మోర్తాల ఉమ లొంగిపోయిన ఉదంతమిది.. వివరాల్లోకెళ్తే రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నవులూరి చెన్నారెడ్డి ఆగస్టు 6 రాత్రి స్కూటీపై స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో దారి కాచి కారుతో ఢీకొట్టించి కళ్ళల్లో కారం చల్లి గొంతు కోశారు. ఈ హత్య పల్నాట సంచలనం కలిగించింది. చెన్నారెడ్డి హత్యకు సంబంధించి ఇప్పటి వరకు 8 మందిని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరునిందితులు మామ,అల్లుడైన జక్కిరెడ్డి లచ్చిరెడ్డి, మోర్తాల ఉమమహేశ్వరరెడ్డిల కోసం గాలింపు జరుపుతున్న నేపథ్యంలో గురువారం గురజాకోర్టులో ఉమ లొంగిపోగా లచ్చిరెడ్డిని అక్కడే పోలీసులు అదుపులోకి తీసుకుని గురజాల స్టేషన్కు తరలించారు. దీంతో చెన్నారెడ్డి హత్యకేసులోని నిందితులంతా 9 మంది కటకటాలపాలు కాగా లచ్చిరెడ్డి ఒక్కరే అధికారికంగా మిగిలాడు..1988 మార్చిలో విజయవాడకు చెందిన దేవినేని మురళీ హత్యకేసులోని ప్రధాన నిందితుడు అప్పటి తూర్పు ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా ఇదే తరహాలో కోర్టుకు నల్లకోటుతో వచ్చి లొంగిపోయిన విషయం పాఠకులకు విదితమే. మేజిస్ట్రేట్ అలేఖ్య నిందితుడైన ఉమమహేశ్వరరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో సబ్ జైలుకు తరలించారు.

## కల్వర్ట్‌ను ఢీకొన్న కారు.. డ్రైవర్ మృతి



**మర్రిపాడు (నెల్లూరు), సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై పొంగూరు కండ్రిక-నందవరం మార్గమధ్యంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి బ్రిడ్జ్ కల్వర్టును ఢీకొట్టింది. ఈసంఘటనలో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న ఎస్ఐ బలరామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని స్వగ్రామం మర్రిపాడు మండలం తిమ్మాయపాళెం కాగా మృతుడు నెల్లూరులో నివాసం ఉంటూ ఓ ఆటో ఫైనాన్స్ నడుపుతున్నాడు. మృతుని కుటుంబ సభ్యులకు ఎస్ఐ సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్ట్

- మూడు రోజుల్లోనే పురోగతి సాధించిన తిరుపతి రూరల్ పోలీసులు
- మరో ముగ్గురిని తీవ్రంగా గాలిస్తున్న పోలీసులు

**తిరుపతి క్రైమ్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జులై నెల 28న కిడ్నాప్ కేసు నమోదు అయిన విషయం విధితమే. ఈ సందర్భంగా రూరల్ సిఐ మద్దయ్య ఆచారి సమాచారం మేరకు తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, నాగపట్నం గ్రామానికి చెందిన బాధితుడు సుమంత్ నాని క్రికెట్ ప్రీడిక్షన్ అప్ ధ్వారా అధిక ఫాలోవర్స్‌తో విజయవంతం కావడంతో ఆ యాపుని ఉత్తర భారతదేశానికి చెందిన వర్తకులకు 6 కోట్లకు అమ్మకానికి పెట్టాడు. ఇందులో భాగంగా 30 లక్షలు అడ్వాన్స్‌ని పొందాడు. అనంతరం వివిధ రకాల హవాల ద్వారా ఆరు కోట్లు మొత్తాన్ని తీసుకున్నాడు. అనంతరం ఇండోనేషియాకి తరలి వెళ్లాడు. తర్వాత జులై 29వ తారీకు భారతదేశానికి చేరుకున్న సుమంత్‌ని అత్యాశతో మిత్రులు అయిన యస్వంత్, మనోజ్, గౌతమ్ వీళ్ళకు సహకరించిన బాలాజీ, చరణ్, వాజిద్ భాషలు కలసి చంద్రగిరి తొండవాడలో కిడ్నాప్ చేసి చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం సమీపన ఒక హోమ్ స్టేలో దాచి ఉంచారు. అనంతరం హైదరాబాద్‌లోని కేపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న మనోజుకు చెందిన అపార్ట్ మెంట్ కు సుమంతుని కిడ్నాపర్లు తరలించారు. అనంతరం మనోజ్, చరణ్ మద్యం మత్తులో ఉండగా సుమంత్వా వాట్సాప్‌లో యూరపులో ఉన్న తన గర్ల్ ఫ్రెండ్‌కు మెసేజ్ చేసాడు. సుమంత్ గర్ల్ ఫ్రెండ్ కె. పి.హెచ్.బి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం కే.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించినవిగా అనుమానించి 30 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. తరువాత సుమంత్ ఆగస్టు 28న తిరుపతి రూరల్ పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసాడు. బాధితుడి పిర్యాదు మేరకు రూరల్ పోలీసు కేసునమోదు చేసి నేరస్థులను గాలించారు. ఇందులో భాగంగా చంద్రగిరికు చెందిన బాలాజీ, చరణ్, వాజిద్ భాషలను కాలూరు క్రాస్ వద్ద పిర్యాదు అందిన మూడు రోజుల్లోనే సెప్టెంబర్ 1, మంగళవారం తిరుపతి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్బంగా తిరుపతి రూరల్ సి.ఐ మద్దయ్యచారి మాట్లాడుతూ కిడ్నాప్‌లో ప్రధాన సూత్రధారులు యశ్వంత్, మనోజ్, గౌతంల కోసం గాలిస్తున్నామని అరెస్టు చేసిన నిందితులను కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. మిగిలిన మరో ముగ్గురు కిడ్నాపర్లను తీవ్రంగా గాలిస్తున్నామని త్వరలోనే వారిని కూడా అరెస్టు చేస్తామని వివరించారు. కిడ్నాప్ కేసులో వేగంగా పురోగతి సాగిస్తున్న రూరల్ పోలీసులను తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు అభినందించారు.

## మక్తాపురంలో పల్లె వీక్షణలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా

**సంగం (నెల్లూరు), సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** సంగం మండలం మక్తాపురం గ్రామంలో పల్లెవీక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా పాల్గొన్నారు. మక్తాపురం రైతుల విజ్ఞప్తి మేరకు తక్షణమే వ్యవసాయ గొడౌను భూమిని కేటాయించారు. శ్మశాన వాటికకు భూమి మంజూరు. మక్తాపురం గ్రామానికి బస్సు నడపాలని ప్రజలు కోరగా వెంటనే ఆర్టీసి అధికాలను ఆదేశించారు. కలెక్టర్ గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి సాధ్యమైన సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారం చూపడమే పల్లె వీక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. వి.బి.జి రాంజీ ఉపాధీ హామి పనులను కలెక్టర్ పరిశీలించారు. కూలీలతో నేరుగా మాట్లాడారు. కూలీలకు మజ్జిగ పంపిణి చేశారు. గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని చిక్కుడు తోటలను కలెక్టర్ సందర్శించారు. రైతులతో మాట్లాడి పంటసాగు ,దిగుబడి సాగులో ఎదురౌతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారులకు అందుతున్న సేవలు, విద్యా కార్యక్రమాలపై అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు పల్లెవీక్షణ కార్యక్రమం ద్వారా గ్రామంలోని వాస్తవ పరిస్థితులను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడవచ్చునని వారి సమస్యలను పరిష్కరించ వచ్చునని చెప్పారు.

## గణేశ్ పందిళ్ల ఏర్పాటుకు అనుమతులు ఇక మరింత సులభం!

**విజయివాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వినాయక మండపాలు/పందిళ్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత ఆన్‌లైన్ అనుమతి వ్యవస్థ అందుబాటులోకి తీసుకురాబడింది. గణేష్ ఉత్సవ్.నెట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, విద్యుత్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో అనుమతుల ప్రక్రియ మంజూరైన అనంతరం క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ అనుమతి పత్రం పొందవచ్చుఈ సేవ పూర్తిగా ఉచితంసురక్షి తమైన, ప్రశాంతమైన మరియు క్రమబద్ధమైన వినాయక చవితి వేడుకల నిర్వహణ కోసం నిర్వాహకులు ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని వినియోగించుకుని ముందస్తుగా దరఖాస్తు

### చైనా మాస్టర్స్‌లో క్వార్టర్స్‌కు

# శ్రీకాంత్, డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్



**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ విక్టర్ లాయ్‌ను ఓడించి భారత్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. అలాగే డబుల్స్ విభాగంలో సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. చైనాలోని షెన్‌జెన్‌లో గురువారం జరిగిన చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో, కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ నంబర్ 9 విక్టర్ లాయ్‌ను వరుస గేమ్‌లలో ఓడించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లాడు. బిడబ్ల్యూఎఫ్ సూపర్ 750 టోర్నమెంట్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1 ఆటగాడు, గంటలోపే లైని 21-18, 21-19 తేడాతో ఓడించాడు. 3-3తో స్కోరును సమం చేసిన తర్వాత, లై వరుసగా తప్పులు చేయడంతో శ్రీకాంత్ 3-7తో వెనుకబడ్డాడు. ఆ తర్వాత కోలుకుని 8-8తో స్కోరును సమం చేశాడు. కెనడియన్ ఆటగాడు తిరిగి పట్టు సాధించి 15-11 ఆధిక్యంలోకి వెళ్ళాడు. కానీ శ్రీకాంత్ ఒక శక్తివంతమైన జంప్ స్మాష్‌తో స్కోరును సమం చేసిన తదుపరి 18-16 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆ తర్వాత అతను మ్యాచ్ పాయింట్ సాధించగా, లై కొట్టిన షాట్ బయటకు వెళ్లడంతో శ్రీకాంత్‌కు విజయం చేకూరింది. పురుషుల డబుల్స్ ఈవెంట్‌లో, సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్-తోమా పోపోవ్‌లను 21-17, 22-24, 21-9 తేడాతో ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. చిరాగ్‌సాత్విక్ జోడీ 8-3 ఆధిక్యంతో బలమైన ఆరంభాన్ని సాధించింది. మొదటి విరామ సమయానికి 11-6 ఆధిక్యంలో నిలిచిన ఈ భారత జోడి, విరామం తర్వాత తమ ఆధిక్యాన్ని 16-9కి పెంచుకుంది. ఫ్రెంచ్ జోడీ చివరిలో గట్టిగా ప్రయత్నించినప్పటికీ, చిరాగ్‌సాత్విక్ పట్టుదలతో నిలబడి, 17 నిమిషాల్లో జరిగిన తొలి గేమ్‌ను 21-17 తేడాతో గెలుచుకుంది.

### ఇండోనేసియా మాస్టర్స్

# అష్మిత ముందంజ

## ప్రణయ్ నిష్క్రమణ





**ఇస్తోరా సెనాయన్:** ఇండోనేషియా మాస్టర్స్‌లో జువాన్ చెన్ ఝూ చేతిలో ఓటమితో హెచ్‌ఎస్ ప్రణయ్ ఓటమి పాలవ్వగా, అష్మిత చలిహా ముందంజ వేసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ డ్రాలో, టాప్ సీడ్ అష్మిత చలిహా మలేషియాకు చెందిన గో జిన్ వెయ్‌పై 10-21, 21-10, 21-17 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లింది. అలాగే స్వదేశీ క్రీడాకారిణి ఇలీషా పాల్‌పై 21-15, 21-11 తేడాతో విజయం సాధించిన మూడో సీడ్ అన్మోల్ ఖర్బ్ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16లో చైనాకు చెందిన జువాన్ చెన్ ఝు చేతిలో ఓడిపోవడంతో హెచ్‌ఎస్ ప్రణయ్ ఇండోనేషియా మాస్టర్స్ నుండి నిష్క్రమించాడు. ఆరంభపు గేమ్ హోరాహోరీగా సాగింది, ఏ ఆటగాడూ స్పష్టమైన ఆధిక్యాన్ని నెలకొల్పలేకపోయాడు. చైనా ఆటగాడు రెండు లేదా మూడు పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించిన ప్రతిసారీ ప్రతిస్పందిస్తూ, ఝూ ఆధిక్యం మరీ అధికం కాకుండా ప్రణయ్ చూసుకున్నాడు. 16-18తో వెనుకబడిన ప్రణయ్, పోరాడి 19-18తో ఆధిక్యంలోకి వచ్చాడు. అయితే, ఝూ స్కోరును 19-19తో సమం చేశాడు. ఇద్దరూ 20-20తో సమంగా నిలవగా, చివరకు ఝూ స్వల్ప ఆధిక్యంతో 22-20 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. అక్కడి నుండి ఆట చాలా వరకు ఏకపక్షంగా సాగింది, ఝూ రెండవ గేమ్‌పై పట్టు సాధించి, దానిని 21-15 తేడాతో కైవసం చేసుకుని, 45 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించాడు.

### ఐపిఎల్ 2027:

# ఇంపాక్ట్ ప్లేయర్‌పై రచ్చ

## ఫ్రాంచైజీలకు బిసిసిఐ అల్టిమేటం!

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2027)లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన మరోసారి పరిశీలనలోకి వచ్చింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ముందు మొత్తం 10 ఫ్రాంచైజీల నుంచి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సరికొత్త అభిప్రాయాలను కోరింది. ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత ఈ నిబంధనను సమీక్షి స్తామని గతంలో



బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్న నేపథ్యంలో బోర్డు ఈ ముందడుగు వేసింది. క్రికెట్ కార్యకలాపాల విస్తృత ఫీడ్‌బ్యాక్ ప్రక్రియలో భాగంగా తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలను కోరింది.

పీఎంఓఏ, అంపైరింగ్, ప్రాక్టీస్ సెషన్లు, మ్యాచ్ నిబంధనలపై కూడా బోర్డు సలహాలను కోరినప్పటికీ, వాటన్నింటిలో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనే అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత కొన్ని ఐపీఎల్ సీజన్లుగా ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఐపీఎల్ 2026 ఎడిషన్‌లో 200కు పైగా భారీ స్కోర్లు భారీగా నమోదు కావడం, బ్యాట్‌బంతి మధ్య సమతుల్యత దెబ్బతింటోందనే ఆందోళనలు తీవ్రం కావడంతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి భారత క్రికెటర్లు కూడా ఈ నిబంధనపై గతంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఆల్‌రౌండర్ల అభివృద్ధిని దెబ్బతీయడంతో పాటు బౌలర్ల ప్రాధాన్యతను తగ్గిస్తోందని విమర్శలు ఉన్నాయి. గతంలో నిర్వహించిన కెప్టెన్ల సమావేశంలో పలువురు వ్యతిరేకించినప్పటికీ, బోర్డు ప్రాథమికంగా ఈ నిబంధనను కొనసాగించేందుకే మొగ్గు చూపింది. దేవజిత్ సైకియా మాట్లాడుతూ టోర్నీలో కొన్ని లో స్కోరింగ్ మ్యాచ్‌లు కూడా జరిగాయి, ప్రేక్షకులు మ్యాచ్‌లను బాగా ఆస్వాదిస్తున్నారు, బౌలర్లకు కూడా మంచి వికెట్లు దక్కుతున్నాయి, ఇది అన్ని అంశాలు కలగలిసిన ప్యాకేజీ అంటూ నిబంధనను సమర్థించారు. అయితే, ఫ్రాంచైజీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తే ఈ నిబంధనను పునఃపరిశీలించేందుకు బోర్డు సిద్ధంగా ఉంటుందని సైకియా గతంలోనే హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఫ్రాంచైజీల క్రికెట్ ఆపరేషన్స్ విభాగాల నుంచి వచ్చే నివేదికలను క్రోడీకరించిన తర్వాత, ఐపీఎల్ 2027 సీజన్ కోసం ఈ నిబంధనలో ఏవైనా మార్పులు చేయాలా లేక పూర్తిగా తొలగించాలా అనే దానిపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకోనుంది.




# యూఎస్ ఓపెన్.. దూసుకెళ్లిన సబలెంకా

**న్యూయార్క్:** అరీనా సబలెంకా యూఎస్ ఓపెన్‌లో తన సత్తా చాటింది. కేవలం 53 నిముషాల్లోనే పోలినా ఇయాట్చెంకో పై 6-1, 6-12 తేడాతో ఆధిపత్య విజయం సాధించి తదుపరి రౌండ్‌లోకి దూసుకెళ్లింది. న్యూయార్క్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా తన మొదటి సర్వ్‌లో దాదాపుగా దోషరహితంగా ఆడింది. తొలి సెట్‌లో 16 పాయింట్లకు 15 పాయింట్లు, మొత్తంగా 28 పాయింట్లకు 21 గెలుచుకుంది. మూడో సీడ్ జెస్సికా పెగులా కూడా సోఫియా కెనిన్‌ను 56 నిముషాల్లోనే 6-3, 6-1 తేడాతో ఓడించి త్వరితగతిన మూడో రౌండ్‌కు చేరుకుంది. అలాగే జైమ్ ఫారియాపై 4-6, 6-0, 6-3, 6-2 తేడాతో విజయం సాధించిన కార్లోస్ అల్కరాజ్, సబలెంకా తర్వాతి స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఫైనల్ వరకు ఒక సెట్ కోల్పోని ఈ డిఫెండింగ్ ఛాంపియన్, ఆ తర్వాత వరుసగా ఎనిమిది గేమ్‌లు గెలిచి ఆధిక్యం సాధించాడు. జెస్సికా పెగులా సోఫియా కెనిన్‌ను 6-3, 6-1 తేడాతో ఓడించడానికి కేవలం 56 నిమిషాలు మాత్రమే తీసుకుంది. 2020 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ అయిన కెనిన్, తన మొదటి మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్‌ను ఓడించింది. 8వ సీడ్ బెన్ షెల్టన్, ఆషే కోర్టులో పెగులా తర్వాత హుబెర్ట్ హుర్కాజ్‌ను 6-3, 5-7, 7-6 (3), 7-5 తేడాతో ఓడించగా, 7వ సీడ్ డానిల్ మెద్వెదేవ్, సెబాస్టియన్ గోర్జ్నిని 6-13, 6-3, 7-5 తేడాతో సునాయాసంగా ఓడించాడు.

# లండన్ స్క్వాష్ క్లాసిక్.. క్వార్టర్ ఫైనల్స్‌కు అనాహత్



**ఇంగ్లాండ్:** పిఎస్ఎ గోల్డ్-టైర్ లండన్ స్క్వాష్ క్లాసిక్ 2026 టోర్నమెంట్‌లో 18 ఏళ్ల భారత్ టీనేజ్ ప్లేయర్ అనాహత్ సింగ్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. గురువారం ఇంగ్లాండ్‌లో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్, బెల్జియంకు చెందిన ప్రపంచ నంబర్ 11 నీలే గిలిస్‌ను 39 నిమిషాల్లో 2-1 (13-11, 4-11, 11-8) తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. అనాహత్, గిలిస్ మొదటిసారి ఒకరినొకరు ఎదుర్కొన్నారు. మరోవైపు, రామిత్ టాండన్ రెండో రౌండ్‌ను దాటడంలో విఫలమయ్యాడు. అతను ఇంగ్లాండ్‌కు చెందిన ప్రపంచ నంబర్ 15 మొహమ్మద్ ఎల్షోర్బగీ చేతిలో 29 నిమిషాల్లో 2-0 (10-12, 9-11) తేడాతో ఓడిపోయాడు. ప్రపంచ 42వ ర్యామిత్, భారత ఆటగాడైన రామిత్‌పై 40 హెడ్‌టుహెడ్ రికార్డును కలిగి ఉన్న ఎల్ షోర్బగీపై ఇంకా ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేదు. అంతకుముందు, వీర్ చోత్రాని యానిక్ విల్హెల్మి చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. ఈ పిఎస్ఎ గోల్డ్-టైర్ టోర్నమెంట్‌లో ఇంకా బరిలో ఉన్న ఏకైక భారత ప్లేయర్ అనాహత్ మాత్రమే కావడం విశేషం.

# పుంజుకున్న సేవలరంగం

## ఆగస్టులో 54.1కి పెరిగిన పిఎంఐ సూచీ





**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** తయారీ రంగానికి భిన్నంగా భారత్ సేవల రంగ కార్యకలాపాలు ఆగస్టులో కొంత మెరుగుపడ్డాయి. అయితే మొత్తం కార్యకలాపాల వృద్ధి నాలుగేళ్లకు పైగా కాలంలో అత్యంత బలహీన స్థాయిల్లోనే కొనసాగింది. సేవల రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ జూలైలో 53.3గా ఉండగా, ఆగస్టులో 54.1కి పెరిగింది. అయినప్పటికీ ఆగస్టు పీఎంఐ 2022 మార్చి తర్వాత రెండో అత్యల్ప స్థాయిగా నమోదైంది. దీర్ఘకాలిక సగటు 54.5తో పోలిస్తే స్వల్పంగా తక్కువగా ఉంది. ఉద్యోగ నియామకాలు 15 నెలల్లోనే అత్యంత వేగంగా పెరగడం సానుకూల పరిణామంగా నిలిచింది. సేవల రంగంలోని 400 సంస్థల కొనుగోలు విభాగాల అధికారుల నుంచి సేకరించిన సమాధానాల ఆధారంగా ఈ సర్వే నిర్వహించారు. పిఎంఐ 50కి పైన ఉంటే వృద్ధిని, 50కి దిగువన ఉంటే క్షీణతను సూచిస్తుంది. ఆగస్టులో భారత్ సేవల కార్యకలాపాల వృద్ధి వేగం పెరిగింది. ఉత్పత్తి, కొత్త వ్యాపారం పెరగడం వృద్ధికి మద్దతిచ్చాయి. అయితే మొత్తం వృద్ధి వేగం నాలుగేళ్లకు పైగా కాలంలో నమోదైన అత్యంత బలహీన స్థాయిల్లోనే ఉంద్ధి అని హెచ్‌ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ప్రాంజుల్ భండారీ పేర్కొన్నారు. అంతర్జాతీయ డిమాండ్ నుంచి పెద్దగా మద్దతు లభించలేదని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ తెలిపింది. కొత్త ఎగుమతి ఆర్డర్లు జూలైతో పోలిస్తే దాదాపు అదే స్థాయిలో పెరిగాయి. గత ఏడాది సగటుతో పోలిస్తే ఎగుమతి అమ్మకాల వృద్ధి తక్కువగానే ఉంది.మరోవైపు, సేవల సంస్థలు 15 నెలల్లోనే అత్యంత వేగంగా ఉద్యోగులను నియమించుకున్నాయి. దీంతో వ్యాపార రంగంలో కొంత విశ్వాసం ఇంకా కొనసాగుతోందని సర్వే సూచించింది.

# ఎన్‌ఎస్‌ఇపై సెబి పిటిషన్లు కొట్టివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసులకు సంబంధించి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఇ)తో సుమారు రూ.1,500 కోట్ల సెటిల్‌మెంట్‌కు సెబీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎన్‌ఎస్‌ఇపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు గురువారం పరిష్కరించింది. కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసుల్లో కొంతమంది స్టాక్ బ్రోకర్లు ఇతర పెట్టుబడిదారుల కంటే ముందుగా మార్కెట్ డేటాను పొందేందుకు, ట్రేడింగ్ చేసేందుకు అక్రమ మార్గాల్లో లబ్ది పొందారనే ఆరోపణలు ఉన్నాయి.జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం సెటిల్‌మెంట్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని, సెబీ దాఖలు చేసిన పిటిషన్లను పరిష్కరించింది. జూలైలో సెబీ నుంచి సూత్రప్రాయ ఆమోదం పొందిన అనంతరం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసులను రూ.1,491.21 కోట్లకు సెటిల్ చేసేందుకు ఎన్‌ఎస్‌ఇ రూ.714.74 కోట్లను సెబీకి చెల్లించింది. ఇప్పటికే ఎన్‌ఎస్‌ఇ డిపాజిట్ చేసిన రూ.776.47 కోట్లతో కలిపి మొత్తం సెటిల్‌మెంట్ మొత్తం రూ.1,491.21 కోట్లు పూర్తయింది.ఎన్‌ఎస్‌ఇ తొలుత 2025 జూన్ 20న సెబీకి రెండు సెటిల్‌మెంట్ దరఖాస్తులు సమర్పించింది. కోలోకేషన్, డార్క్ ఫైబర్ అంశాలకు కలిపి రూ.1,387.39 కోట్ల సెటిల్‌మెంట్‌కు ప్రతిపాదించింది. అనంతరం 2026 మార్చి 13న సెటిల్‌మెంట్ నిబంధనలను సవరించి, మొత్తం మొత్తాన్ని రూ.1,491.21 కోట్లకు పెంచింది. దేశంలోనే అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్‌ఎస్‌ఇ త్వరలో ఐపిఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సెటిల్‌మెంట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇక వాట్సాప్‌లోనూ బిల్లు చెల్లింపుల సేవలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భారత్‌లో వాట్సాప్ ద్వారా బిల్లుల చెల్లింపు సేవలను మెటా ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద మార్కెట్లలో ఒకటైన భారత్‌లో వాట్సాప్ ఆర్థిక సేవల విస్తరణలో భాగంగా ఈ కొత్త సదుపాయాన్ని ప్రవేశపెడుతోంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ రెండుప్లాట్‌ఫామ్‌లలోనూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇకపై వినియోగదారులు మరోయాప్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌నుంచే వివిధ రకాల బిల్లులు చెల్లించవచ్చు.ఈ సేవలో విద్యుత్, గ్యాస్, నీటి బిల్లులు, ఫాస్ట్‌ట్యాగ్, బీమా, క్రెడిట్ కార్డు, రుణ చెల్లింపులు తదితరాలు ఉంటాయి. భారత్ కనెక్ట్ నెట్‌వర్క్ ఆధారంగా ఈ సేవను అందిస్తున్నారు. వాట్సాప్ బిల్ పేమెంట్ సేవ ద్వారా దేశవ్యాప్తంగా 30 కేటగిరీల్లో 22,722 బిల్లర్లకు చెల్లింపులు చేసే అవకాశం వినియోగదారులకు లభిస్తుంది. అయితే ఈ సదుపాయం దేశవ్యాప్తంగా ఒకేసారి అందరికీ కాకుండా దశలవారీగా అందుబాటులోకిరానుంది. వాట్సాప్ హోమ్ స్క్రీన్ పైభాగంలో కనిపించే ఐఎన్‌ఆర్ గుర్తుద్వారా బిల్ పేమెంట్ విభాగాన్ని యాక్సెస్ చేయవచ్చు. అక్కడినుంచి బిల్లుల చెల్లింపులతోపాటు సంబంధిత ఖాతాలను నిర్వహించుకో వచ్చు. ఒకే బిల్లర్ వద్ద ఒకటికంటే ఎక్కువ ఖాతాలు ఉన్న వినియోగదారులు వాటిని ఒకేప్రొఫైల్ కింద నిర్వహించుకునే సదుపాయం కూడా ఉంటుంది.

# వరుసగా నాలుగో రోజు నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




**ముంబయి, సెప్టెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో కొనుగోళ్లు జరిగినప్పటికీ ఐటీ, ఆటో తదితర రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను దిగజార్చింది. ముడిచమురు ధరలు అధిక స్థాయిలో ఉండటం, మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లలో అప్రమత్తత నెలకొంది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 417.49 పాయింట్లు తగ్గి 76,152.86 వద్ద స్థిరపడితే నిఫ్టీ 41 పాయింట్లు క్షీణించి 23,873.45 వద్ద ట్రేడింగ్‌ముగించింది. వరుసగా నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.44 శాతం, నిఫ్టీ 1.25 శాతం చొప్పున నష్టపోయాయి.ముడిచమురు భయాలుబ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు 96 డాలర్లకు చేరడం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. ఇంధన సరఫరాల్లో అంతరాయాలపై ఆందోళనలు కొనసాగడంతో ద్రవ్యోల్బణం, బాండ్ ఈల్డ్స్, భారత్ బాహ్య రంగ సమతుల్యతపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఆర్‌బిఐ ప్రత్యేక ఫారెక్స్ స్వాప్ పథకం చివరి పది రోజుల్లో భారత బ్యాంకులు 60 బిలియన్ డాలర్లకు పైగా సమీకరించడంతో బ్యాంకింగ్ షేర్లు మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా రాణించాయి. నిఫ్టీలో మహీంద్రా అండ్ మహీంద్రా 1.25 శాతం, ఇన్ఫోసిస్ 0.85 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.81 శాతం చొప్పున నష్టపోయి సూచీపై ఒత్తిడి పెంచాయి. బిఎస్‌ఇ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.15 శాతం, బిఎస్‌ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.01 శాతం లాభపడ్డాయి. బిఎస్‌ఇలో 2,545 షేర్లు లాభపడగా, 1,778 షేర్లు నష్టపోయాయి. 228 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. నవంబర్ సెటిల్‌మెంట్ బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ధర 1.21 డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 96.84 డాలర్లకు చేరింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడింది. రూపాయి 94.5900 వద్ద ట్రేడవగా గత సెషన్‌లో 94.7300 వద్ద ముగిసింది.అక్టోబర్ 5, 2026 సెటిల్‌మెంట్ ఎంసీఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.74 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,53,533కు చేరాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ 4.80 శాతం దూసుకెళ్లింది. యూరో టైటన్ బయోటెక్ 4.91 శాతం వెల్‌స్పన్ కార్ప్ 4.26 శాతం పెరిగింది. ఓ విదేశీ బ్రోకరేజ్ సంస్థ రేటింగ్‌తో కవరేజీ ప్రారంభించి రూ.3,250 టార్గెట్ ధరను ప్రకటించింది.ఎక్స్‌టీజీ గ్లోబల్ ఇన్ఫోటెక్ 5.11 శాతం లాభపడింది. ఐపిఒల పరంగాచూస్తే రేస్ ఆఫ్ బిలీఫ్ సంస్థకు సాయంత్రం 5 గంటల వరకు 31,37,810 షేర్లకు గాను 33,77,36,692 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 107.63 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూ ధరల శ్రేణి రూ.227-239గా ఉంది. కనీసం 62 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ వేయాల్సి ఉంటుంది. దీపా జ్యువెలర్స్ 1,85,20,085 షేర్లకు గాను 78,85,39,164 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 42.58 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.168-177గాప్రకటించింది. కనీసం 84 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయవచ్చు. రెండు ఐపీఓలు సెప్టెంబర్ 1న ప్రారంభమై గురువారం ముగిసాయి.

# ఎన్‌ఆర్‌ఐల నుంచి రూ.33,975 కోట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సేకరణ




**ముంబయి, సెప్టెంబర్ 3:** రిజర్వుబ్యాంకు ప్రవేశపెట్టిన ఎఫ్‌సిఎన్నార్బీ స్వాప్ విండో కింద ఎన్‌ఆర్‌ఐ ఖాతాదారుల నుంచి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సుమారు 3.57 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.33, 975 కోట్లు సమీకరించింది. ఈ వివరాలను సెప్టెంబర్ 3న బిఎస్‌ఇకి ఇచ్చిన నియంత్రణ సంస్థల దాఖలులో బ్యాంక్ వెల్లడించింది. జూన్ 30, 2026 నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్ బేస్‌లో ఈ సమీకరణ దాదాపు 11 శాతానికి సమానం. ఇదే సమయంలో బ్యాంక్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ బ్యాంకింగ్ యూనిట్ (ఐబియూ) సుమారు 2.60 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.24,720 కోట్లు విలువైన రుణకల్పనకు ముందుకువచ్చింది. ఆర్‌బిఐకి చెందిన ఫారిన్ కరెన్సీ నాన్‌రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ ఆర్బీఐకి చెందిన ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ స్వాప్ విండో కింద ఈ నిధులను సమీకరించారు. నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ఎన్‌ఆర్‌ఐ ఖాతాదారుల నుంచి బ్యాంకులు విదేశీ కరెన్సీ డిపాజిట్లను సమీకరించేందుకు ఈ సదుపాయం వీలు కల్పిస్తుంది. ఈ నిధుల సమీకరణతో ఐడిఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ డిపాజిట్ బేస్‌కు ఊతం లభించింది. బ్యాంక్ వెల్లడించిన రూపాయి విలువలను ఆగస్టు 31, 2026న అమల్లో ఉన్న మారకపు రేటు ఆధారంగా లెక్కించినట్లు తెలిపింది. ఎఫ్సీఎన్నార్బీకింద సమీకరించిన నిధుల వివరాలు తాత్కాలికమైనవని, ఆడిట్ చేయనివని బ్యాంక్ స్పష్టం చేసింది. ఎన్‌ఆర్‌ఐల నుంచి 3.57 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ, ఐబియు ద్వారా 2.60 బిలియన్ డాలర్ల రుణకల్పనతో విదేశీ కరెన్సీ డిపాజిట్లు, అంతర్జాతీయ బ్యాంకింగ్ కార్యకలాపాల్లో బ్యాంక్ విస్తరిస్తున్న కార్యకలాపాలను సూచిస్తోంది.

# వేతన ఖాతాదారులకు ఎస్‌బిఐ షాక్




**ముంబయి, సెప్టెంబరు 3:** భారతదేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు సడెన్ షాక్ ఇచ్చింది. ఈ కేటగిరీ ఖాతాదారులు ఎస్‌బిఐ డెబిట్ కార్డును ఉపయోగించి ఇతర బ్యాంకు ఎటిఎంలు, డిపాజిట్‌కమ్ విత్‌డ్రాయల్ మెషిన్లనుంచి నుంచి చేసుకునే ఉచిత ఎటిఎం ట్రాన్సాక్షన్లపై పరిమితులు విధించింది. ఇప్పటివరకు ఎస్‌బిఐ శాలరీ ప్యాకేజ్ అకౌంట్స్ కింద ఈ డెబిట్ కార్డులతో ఇతర బ్యాంకు ఎటిఎంలలో నెలవారీగా ఉచితంగా 10 సార్లు నగదు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని 5కు తగ్గించింది. ఈ పరిమితి ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లు రెండింటికీ వర్తిస్తుంది. కొత్త రూల్స్ 2026, అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇక ఈ ఉచిత లావాదేవీల పరిమితి దాటితే బ్యాంక్ తమ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ హోల్డర్లకు ఛార్జీలు విధించనుంది. ఇక్కడ నెలవారీగా 5 ట్రాన్సాక్షన్ల లిమిట్ దాటితే అదనంగా చేసే ఒక్కో ట్రాన్సాక్షన్‌పై రూ. 23 ప్లస్ జిఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లకు అయితే రూ. 11 ప్లస్ జిఎస్టీ ఛార్జీ పడుతుంది. ఈ కొత్త రూల్స్ కేవలం శాలరీ అకౌంట్ హోల్డర్లకే ఉండగా, ఇతర సాధారణసేవింగ్స్ అకౌంట్లకు సంబంధించి రూల్స్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇక్కడ నెలవారీ ఉచిత లావాదేవీలు, సర్వీస్ ఛార్జీలు వంటివి గతంలో ఉన్నవే వర్తించనున్నాయి. మరోవైపు ఎస్‌బిఐ ఎటిఎంలలో కస్టమర్లు ప్రతి నెలా 10 ఉచిత ట్రాన్సాక్షన్లు చేసుకోవచ్చు. ఇతర బ్యాంకు ఎటిఎంలలో 5 వరకు ఫ్రీ క్యాష్ విత్‌డ్రా ట్రాన్సాక్షన్లకు అనుమతి ఉంటుంది. ఇది సాధారణ కస్టమర్లకు వర్తిస్తుంది. మరోవైపు ఎస్‌బిఐ అన్ని రకాల శాలరీ ప్యాకేజీ అకౌంట్ హోల్డర్లు.. ఎస్బీఐ ఎటిఎంలలో అపరిమిత ట్రాన్సాక్షన్లు చేసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14